అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

సోమవారం 15-4-2024
సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 105 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50


డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



జాడలేని రైతు మద్దతు

ఊసేలేని నిరుద్యోగ యువత ఆకాంక్షలు

13లో

- జమిలి ఎన్నికలు అమలు చేస్తా
- సంకల్ప్ పత్ర్ పేర 14 అంశాలతో బీజేపీ మ్యానిఫెస్టో
- విడుదల చేసిన ప్రధాని మోడీ, అమిత్ షా, నడ్డా, రాజ్ నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్

ప్రజా సమస్యలు పట్టని ప్రధాని

కేవలం అధికారాన్ని అనుభవిస్తున్నారు

మోడీ చుట్టూ భజనపరులు..

- విపక్షాలను బద్నాం చేయటమే బీజేపీ పని : ప్రియాంక గాంధీ



జలోర్ : ప్రజలు, వారి సమస్యల నుంచి ప్రధాని మోడీ దూరమయ్యారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. మోడీ విస్తృత అధికా రాలను అనుభవిస్తున్నారని, ఆయన చుట్టూ ...13లో

బీజేపీ ఓటమి ఖాయం

2004 చరిత్ర పునరావృతం

అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. దేశంలో ఇరవై ఏండ్ల కిందటి చరిత్ర పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి బీజేపీ ఓడిపోతుందనీ, ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 2004లో షైనింగ్ ఇండియా మ్యానిఫెస్టోతో పోటీకి దిగిన బీజేపీ...ఇప్పుడు (2024) వికసిత్ భారత్ పేరుతో అదే పాత ప్రయోగం చేస్తోందన్నారు. అప్పుడు వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న బీజేపీ పాలనను సోనియాగాంధీ నేతృత్వంలో దేశ ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే పునరావృతమవు తుందన్నారు. అప్పటిలాగే వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న బీజేపీని తిరస్కరించి, రాహుల్‌గాంధీ నేతృత్వంలో దేశ ప్రజలు ...13లో



తగ్గిన అప్పులు



పెరిగిన రీపేమెంట్లు

వెంటాడుతున్న పాత అప్పుల భారం

కొత్తగా తెచ్చిన రుణాలు రూ.17,618 కోట్లు

- వడ్డీలు సహా కిస్తీల చెల్లింపులకు రూ.25,911 కోట్లు
- రాష్ట్ర ఖజానా పరిస్థితి ఇదీ...
- గట్టెక్కేందుకు మార్గాలు అన్వేషిస్తున్న సర్కారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఒకవైపు పదేండ్ల అప్పులు.. వాటికి నెలానెలా కట్టాల్సిన వడ్డీలు.. మరోవైపు ప్రస్తుత అవసరాల కోసం తీసుకొస్తున్న రుణాలు... వెరసి రాష్ట్ర ఖజానా కిందా మీదా అవుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసిన సంగతి విదితమే. వాటికి చెల్లించాల్సిన వడ్డీలు, కిస్తీలే ఇప్పుడు తడిసిమోపెడవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకూ అంటే 2023 డిసెంబర్ నుంచి ఏప్రిల్ 13 వరకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్, బడ్జెటేతర రుణాలన్నీ కలిపి రూ.17,618 కోట్ల మేర అప్పులు చేసింది. ఇదే సమయంలో రేవంత్ ప్రభుత్వం గత అప్పులకు సంబంధించిన రీపేమెంట్ల కింద (అసలు, వడ్డీలు కలిపి కిస్తీలు తిరిగి చెల్లింపులు) రూ.25,911 కోట్లను చెల్లించింది. ఆ మేరకు తెలంగాణ ప్రజలపై మోపిన రుణభారాన్ని తగ్గించామని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగు నెలల్లో తెచ్చిన కొత్త ...13లో

టెన్షన్...టెన్షన్

కాన్సులేట్‌పై దాడికి ఇరాన్ ప్రతీకారం


ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణుల దాడి

5లో

- ఇజ్రాయిల్‌పై డ్రోన్లు, క్షిపణులతో దాడి
- వన్ టైమ్ పనిష్మెంట్ పూర్తయింది : ఖొమేనీ
- సమర్థవంతంగా తిప్పికొట్టాం : నెతన్యాహు
- దెబ్బకు దెబ్బ పద్ధతి వద్దు : నెతన్యాహుకు బైడెన్ ఫోన్
- ఇరాన్ దాడికి పశ్చిమ దేశాల ఖండన



2లో

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న మోడీ : సీతారాం ఏచూరి

లౌకిక శక్తుల గెలుపే దేశానికి రక్ష

బీజేపీది మతాల మధ్య చిచ్చురేపే కుట్ర

గత ఎన్నికల వాగ్దానాలు మాటేమిటి?: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య


మాట్లాడుతున్న ఎస్.వీరయ్య

నవతెలంగాణ -నర్సంపేట

గత పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా.. ప్రజల్లో మతాల పేర చిచ్చురేపుతున్న మతోన్మాద బీజేపీని ఓడించి వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) హన్మకొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికితీసి పేద ప్రజల అకౌంట్లో జమ చేస్తామన్న బీజేపీ వాగ్దానం అమలుచేయలేదని విమర్శించారు. అలాగే, రూ.20 కోట్ల ఉద్యోగాలు, రైతుల పంటకు మద్దతు ధర తదితర హామీలను అమలుపరచకపోగా.. ప్రజలపై భారాలు మోపారని విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడం కోసం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చారని, వాటికి వ్యతిరేకంగా ఏడాది పాటు రైతులు చేసిన పోరాటంలో సుమారు 750 మంది రైతులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి బీజేపీ యాజమాన్యాలకు కొమ్ముకాసిందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య బద్ధంగా వివిధ రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రాంతీయ పార్టీ ప్రభుత్వాలను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నాలు చేసి ఆ రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడానికి కుట్రలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పరిపాలనను ప్రశ్నించే...13లో

కేరళలో అత్యధికం..గుజరాత్‌లో అత్యల్పం

కార్మికులు, వ్యవసాయ కూలీల ఆదాయంపై లేబర్ బ్యూరో

డేటాను విడుదల చేసిన ఏఐకేఎస్



న్యూఢిల్లీ : కార్మికులు, వ్యవసాయ కూలీల ఆదాయంలో కేరళ ముందుండగా, గుజరాత్ వెనుకబడి ఉంది. కార్మిక మంత్రిత్వ శాఖకు చెందిన లేబర్ బ్యూరో డేటాను ఏఐకేఎస్ నాయకుడొకరు బయట పెట్టారు.. కార్మికులు, వ్యవసాయ కూలీల ఆదాయాలు దేశంలోనే అతి తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో గుజరాత్ ఒకటి. గుజరాత్‌ను దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రమని, స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో అధిక వాటా కలిగివున్న రెండవ అతి పెద్ద రాష్ట్రమని (మొదటిది మహారాష్ట్ర) ఊదరగొడుతున్న బీజేపీ నాయకులు దీనికి ఏం సమాధానం చెబుతారని కిసాన్‌సభ నాయకుడు ప్రశ్నించారు. గుజరాత్ అనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాలన్నిటా ఇదే పరిస్థితి.. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే పారిశ్రామికీకరణ బాట పట్టడం, వ్యవసాయ ఉత్పత్తి తగినంతగా ఉండడం, భౌగోళిక, నైసర్గిక పరిస్థితులు అనుకూలించడం ఇవన్నీ గుజరాత్ అభివృద్ధిలో ప్రధాన భూమిక వహించాయి. 1990ల నాటికి అంటే బీజేపీ అధికారంలోకి రాక ముందే ఆ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ఉంది. గత ఇరవై ఏండ్లకు పైగా బీజేపీ పాలన కింద ఉన్న ఈ రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులు, వ్యవసాయ కూలీలకు అత్యల్ప వేతనాలు లభిస్తున్నాయి. కేరళలో ఇందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి మనకు కనిపిస్తుంది. వామపక్ష ప్రభుత్వాలు అధికారంలో ఉండడం వల్ల ఈ రాష్ట్రంలో కార్మికుల, వ్యవసాయ కూలీల వేతనాలు దేశంలోనే అత్యధికం. చాలా రాష్ట్రాల నుంచి కూలీలు పని కోసం కేరళకు వెళుతుంటారు.

వలసకార్మికులను అక్కడి ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం అతిథి కార్మికులుగా గౌరవిస్తూ, వారికి కొన్ని ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టింది. కేరళలో వ్యవసాయ కూలీల రోజువారీ వేతనం రూ.764.30 కాగా, మధ్యప్రదేశ్‌లో రూ. 229.20 రూపాయలు, గుజరాత్‌లో రూ. 241.90 మాత్రమే. ఇది జాతీయ సగటు కన్నా తక్కువ. ఈ కష్టజీవులు సృష్టించే సంపదకు, వారికి లభించే వేతనానికి మధ్య చాలా వ్యత్యాసముంది గుజరాత్‌లో. పారిశ్రామిక రంగంలో కార్మిల పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. వీరికి కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదు. ఈజ్ డూయింగ్ ఆఫ్ బిజినెస్ పేరుతో పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు అధిక రాయితీలు ఇస్తున్న బీజేపీ ప్రభుత్వం, కార్మికుల హక్కులను...13లో


కవితను కలవటానికి వెళ్తున్న కేటీఆర్, బావ అనిల్

ఎలా ఉన్నావమ్మా..

కవితను కలిసిన కేటీఆర్

నేడు కోర్టులో హాజరుపర్చనున్న సీబీఐ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారంపై సీబీఐ కస్టడీలో ఉన్న కవితను సోదరుడు కె.తారకరామారావు కలిశారు. ఢిల్లీ లోధి రోడ్ - జవహర్ లాల్ నెహ్రూ మార్గ్ లోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో కవిత భర్త అనిల్, ...13లో



హామీలు ఘనం..ఆచరణ శూన్యం

అన్నదాతల గోస || నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వం

నీటి మూటలైన ఎంఎస్‌పీ, ఆదాయం రెట్టింపు వాగ్దానాలు

- పథకాలు, బడ్జెట్లలో భారీ కోతలు
- ప్రాణాలు తీసుకుంటున్న రైతన్నలు

న్యూఢిల్లీ : రైతుల్లో ఇంత ఆగ్రహం ఎందుకు కలుగుతోంది? వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా తాము శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే అణచివేసినందుకు మాత్రమే వారు కోపగించుకోవడం లేదు. లేదా కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేసినప్పుడు తమపై దాష్టీకాన్ని ప్రదర్శించినందుకు కూడా వారు మండిపడడం లేదు. మరి వాటికి మించిన కారణాలేమున్నాయి?

దేశంలో అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీఇన్నీ కావు. అన్నదాతలకు ఇచ్చిన హామీలను పదేండ్ల పాలనలో మోడీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. వీటన్నింటినీ ఫైనాన్షియల్ అకౌంటబులిటీ ఇండియా (ఫ్యాన్ ఇండియా) సంస్థ రూపొందించిన 'రైతుల రిపోర్ట్ కార్డు' ఎత్తిచూపింది. ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదన మేరకు రైతుల ఉత్పత్తులకు కనీసం ఒకటిన్నర రెట్లు అదనంగా కనీస మద్దతు ధర చెల్లించి వాటిని సేకరిస్తామని 2014లో నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. 2016లో ఆయన మరో హామీ కూడా ఇచ్చారు. 2022 నాటికి రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నమ్మబలికారు. అయితే మోడీ హామీ మేరకు రైతుల ఆదాయం 2022 నాటికి నిజంగా రెట్టింపు అయిందా లేదా అనేది పరిశీలిద్దాం.

పథకాల్లో కోతలు

'2021లో వ్యవసాయ కుటుంబాల పరిస్థితిని అంచనా వేస్తూ ఓ నివేదిక విడుదలైంది. 2018-19లో రైతు కుటుంబాల నెలసరి ఆదాయాన్ని ఈ నివేదిక రూ.10,218గా అంచనా వేసింది. లక్ష్యంగా నిర్దేశించుకున్న నెలసరి ఆదాయం రూ.22,610కి ఇది కనీసం దగ్గరగా కూడా లేదు' అని ఫ్యాన్ ఇండియా రిపోర్ట్ కార్డు తెలిపింది. ప్రభుత్వ పత్రాలు, అందుబాటులో ఉన్న గణాంకాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం-ధర మద్దతు (ఎంఐఎస్-పీఎస్-ఎస్)పై కేంద్రం మౌనం వహిస్తోందని నివేదిక చెప్పింది. ఎంఎస్‌పీ ఆధారిత సేకరణకు ఈ పథకమే కీలకం అవుతుంది. అయితే గత రెండు ...5లో







కులగణన అంశం కీలకమే

- మెరుగైన విద్య,ఆరోగ్య సంరక్షణ, లింగ సమానత్వంలో వెనుకబాటు : అమర్త్య సేన్

కోల్‌కతా : కులగణన పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశమే అని అమర్త్య సేన్ అన్నారు. అయితే అంతకంటే ముందు మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ, లింగ సమానత్వం వంటి అంశాల్లో వెనుకబడిన వారికి మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ వంటి ప్రజాస్వామ్య దేశ పౌరుడినైనందుకు చాలా గర్విస్తున్నానని తెలిపారు. కానీ, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ...13లో

గొంతులో గరగర

స్వర తంత్రులు దెబ్బతింటున్నాయి

నిరంతర ప్రచారంతో ఇబ్బంది పడుతున్న నేతలు

న్యూఢిల్లీ : దేశంలో ఎక్కడ చూసినా ఎన్నికల వేడే కన్పిస్తోంది. రాజకీయ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. విశ్రాంతి అనేదే లేకుండా ఊరూ వాడా చుట్టేస్తున్నారు. ర్యాలీలు, సభలు, ఆత్మీయ సమావేశాలు...ఒకటేమిటి అవకాశం దొరికితే చాలు. మైకు పట్టుకొని ప్రసంగాలు దంచేస్తున్నారు. అయితే అలుపెరుగని ప్రచారంతో నేతలు, అభ్యర్థుల గొంతుకలు గరగరమంటున్నాయి. స్వర తంతువులు (ఓకల్ కార్డ్స్) దెబ్బతింటున్నాయి. ఈ నేపథ్యంలో మన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితంలో స్వర తంతువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వాయిస్ సర్జన్లు అభిప్రాయపడుతున్నారు.

రేపు (మంగళవారం) వరల్డ్ వాయిస్ డే. వోకల్ కార్డ్స్ పాత్రను చాటిచెప్పడం, ప్రజలను జాగృతం చేయడం దీని ఉద్దేశం. రాజకీయ నాయకులు తమ గళాన్ని ఎంతో పొదుపుగా వాడుకోవాలని వాయిస్ సర్జన్లు సూచించారు. ఓకల్ కార్డ్స్ సమస్యలతో పలువురు నేతలు తనను కలుస్తుంటారని వాయిస్ సర్జన్ డాక్టర్ నుపుర్...13లో

ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగానే అంబేద్కర్ జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించలేదని ఆయన విమర్శించారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ఎందుకు అలంకరణ చేయలేదని ప్రశ్నించారు. గతంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్ని మండల, జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగేవని తెలిపారు.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ సారి ఎలాంటి కమిటీ వేయకుండా ఉత్సవాలు నిర్వహించలేదని తెలిపారు.

కేసీఆర్ తో రాజయ్య భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజయ్యకు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. నియోజకవర్గ బాధ్యతలు మొత్తం పార్టీ నేతలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలిపించుకోవాలని సూచించారు.

అంబేద్కర్ కు గవర్నర్ నివాళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్ ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ దేశ చరిత్రను అంబేద్కర్ ప్రభావితం చేశారని గుర్తుచేశారు. రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వ భావనలను మౌలిక సూత్రాలుగా పేర్కొన్న మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సామాజిక న్యాయం, సమాఖ్య భావన వంటి వాటితో పాటు తెలంగాణ వంటి రాష్ట్రాల ఏర్పాటుకు కూడా రాజ్యాంగం దోహదం చేసిందని తెలిపారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమేనా

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో పదేండ్లలో జరిగిన అభివృద్ధిపైనా, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిపైనా చర్చించేందుకు సిద్ధమేనా? అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే వచ్చినా, రాహుల్‌గాంధీ వచ్చినా చర్చించేందుకు కేంద్రమంత్రిగా తాను రెడీగా ఉన్నానని చెప్పారు. వికసిత్ భారత్ పేరుతో ప్రధాని మోడీ విడుదల చేసిన సంకల్ప పత్రం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే ఐదేండ్లలో పేదలు, మహిళలు, యువకులు, రైతులపై వచ్చే ఐదేండ్లలో దృష్టి పెట్టి పనిచేస్తామన్నారు. మరో ఐదేండ్ల పాటు ప్రజలకు ఉచిత రేషన్ బియ్యాన్ని అందిస్తామని తెలిపారు. తెల్లరేషన్‌కార్డు లేని మధ్యతరగతి వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ కింద వైద్యం అందిస్తామని చెప్పారు. రాబోయే ఐదేండ్లలో 3 కోట్ల ఇండ్లను పేదలకు నిర్మించి ఇస్తామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా జనగణన పూర్తయిన తర్వాత మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. పోస్టాఫీసులను సోషల్ సెక్యూరిటీ కేంద్రాలుగా ఉపయోగించాలనీ, వాటిని గ్రామీణ బ్యాంకులుగా అభివృద్ధిచేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. విదేశాల్లో మాదిరిగానే మనదేశంలోనూ వన్ నేషన్..వన్ ఎలక్షన్ అవసరముందన్నారు. అధికారంలోకి వస్తే 370 ఆర్టికల్ రద్దును ఎత్తేస్తామనీ, ట్రిపుల్ తలాఖ్‌ను అమలు చేస్తామని చెప్పడానికి సిగ్గుండాలని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, ఉచిత ఎరువులు, నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడం, దళిత సీఎం, కేజీటూ పీజీ విద్య, తదితర హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు చెక్ బౌన్సులు, ఐటీ ఎగ్గొట్టడం, బ్యాంకులను మోసం చేసే అలవాటు ఉందని చెప్పారు.

సామాజిక ఆర్థిక స్వాతంత్ర్యం ఎక్కడ..?

- మతతత్వ బీజేపీని ఓడించండి..

ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ - సిటీబ్యూరో

మన దేశానికి రాజకీయ స్వాతంత్రం వచ్చిందే కాని, సామాజిక, ఆర్థిక స్వాతంత్ర్యం రాలేదని బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య గుర్తు చేశారు. పాలకవర్గాలు ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ రాజ్యాంగాన్ని కూడా మార్చాలని చూస్తున్నారని, దీన్ని వామపక్షాలతో కలిసి అడ్డుకోవాలని సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ కమలానగర్‌లోని జిల్లా ఆఫీసులో పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించగా.. నాగయ్య హాజరై మాట్లాడారు వామపక్షాలతో కలిసి మతతత్వ బీజేపీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఫాసిస్టు విధానాలను వంట పట్టించుకుని బీజేపీ దేశంలో నిరంకుశ పాలన సాగిస్తోందని దుయ్యబట్టారు. ఎలక్షన్స్ కూడా విభిన్నంగా జరుగుతున్నాయని, గత పార్లమెంటు సమావేశాల్లో 146 మంది సభ్యులను సస్పెండ్ చేసి అనేక చట్టాలను ఆమోదించారని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లకి అనుకూలంగా అనేక చట్టాల్లో సవరణలు చేశారని విమర్శించారు. ఉపా లాంటి చట్టాలు తీసుకొచ్చారని ఆరోపించారు. రాజకీయ కక్షతో అరెస్టయిన వాళ్లలో 95 శాతం మందికి బెయిల్ రావట్లేదని, రాజద్రోహం కింద అరెస్టులు చేయటం, మీడియా మీద దాడి చేయటం బీజేపీకే చెల్లిందని దుయ్యబట్టారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలపై బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాశారని న్యూస్ క్లిక్ ఎడిటర్‌ను అరెస్టు చేసి జైల్లో పెట్టి, ఇంతవరకు బెయిల్ రాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల హక్కుల మీద దాడి చేయడం, రాష్ట్రానికి రావలసిన నిధులను ఇవ్వకుండా ఉండటం, వారికి వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వాలను కులగొట్టడం బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దగాకోరు రాజకీయాలని విమర్శించారు. సీబీఐ, ఈడీ లాంటి రాజ్యాంగ సంస్థలని ప్రయోగిస్తూ, వారి పార్టీలోకి చేరేలా చేసి, తర్వాత కేసులు లేకుండా చేస్తున్నారని, చేరని వారిని కేసుల్లో ఇరికించి జైలు పాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ తరహాలోనే ఢిల్లీ సీఎంని, జార్ఖండ్ సీఎంను జైల్లో పెట్టారని గుర్తుచేశారు. ఎలక్టోరల్ బాండ్లని చట్టం చేసి దాని ద్వారా రూ.8వేల కోట్లు పార్టీ ఫండ్‌గా జమ చేసుకున్నది బీజేపీ కాదా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు కలగజేసుకుని ఈ విధానం తప్పు.. ఎవరైతే బాండ్ల రూపంలో డబ్బులు ఇచ్చారో.. వారి వివరాలు బహిరంగపరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ఎస్‌బీఐని ఆదేశించినా ఇప్పటివరకు బయటపెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదంతో అధ్యక్ష తరహా పాలన తీసుకురావటానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. లౌకిక విధానాలకు తూట్లు పొడుస్తున్నదన్నారు. 370 ఆర్టికల్ రద్దు చేయడం, సిఏఏని అమలు చేయటం, గిరిజన భూములను సంపన్న వర్గాలకు అప్పచెప్పటం, మైనార్టీ, దళితుల మీద దాడి చేయటం ఇవన్నీ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ వైఫల్యాలను ప్రజలకు చెప్పి ఎన్‌డీఏను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని జిల్లా ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, జిల్లా కార్యదర్శి పి.సత్యం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె. చంద్రశేఖర్, కోమటి రవి, చింతల యాదయ్య, వినోద, జిల్లా కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

ఆప్ సదస్సులో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని దేశాన్ని రక్షించండి' అనే అంశంపై ఆప్, టీజేఎస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోకపోతే ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను పట్టించుకోకుండా భావోద్వేగాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నదని విమర్శించారు. బీజేపీ విధానాల కారణంగా ఏ దేశంలో లేనంత అసమానతలు నెలకొన్నాయని చెప్పారు. దేశంలో రాజ్యాంగం రక్షించబడాలన్నా... ప్రజాస్వామ్యం పరిరక్షింపబడాలన్నా... ఇండియా కాపాడాబడాలన్నా బీజేపీ ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ ప్రధాన కార్యదర్శి ఎన్. రమేశ్, ఆర్థిక నిపుణులు డి.పాపారావు, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్ పర్సన్ ఒబేదుల్లా కొత్వాల్, ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డాక్టర్ అన్సారీ, ఎం.ఎ.మజీద్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధులు ఫణిభూషణ్, జావేద్ షరీఫ్, దివ్యాంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, మైనారిటీ కమిటీ కన్వీనర్ ఆఫ్జల్, డాక్టర్స్ విభాగం కన్వీనర్ డాక్టర్ లాఖ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమికి ఉమ్మడి కార్యాచరణ

- ఖర్గేతో ఆప్ నేత సంజయ్ సింగ్ మాటామంతి



న్యూఢిల్లీ : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి ఉమ్మడి కార్యాచరణ రూపొందించాలని కోరానట్టు ఆప్ నేత సంజయ్ సింగ్ తెలిపారు. ఆదివారం ఖర్గే నివాసానికి వెళ్లి భేటీ అయ్యాక.. మీడియాతో మాట్లాడారు. తాను జైలు నుంచి విడుదలైన తర్వాత ఖర్గే మద్దతును కోరానని, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను జైలులో ఎలా ట్రీట్ చేస్తున్నారో చెప్పానని సంజయ్ సింగ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించామని అన్నారు. మోడీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకున్న తీరుపై చర్చించామని అన్నారు. రానున్న ఎన్నికల కోసం ఇండియా కూటమిని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఉమ్మడి కార్యాచరణ ఉండాలని ఖర్గేను కోరినట్టు తెలిపారు.

ప్రతి ఒక్కరిని జీవించనిద్దాం...



- ఆర్.ఆర్.యదుకృష్ణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మనం జీవించడమే కాకుండా ...ప్రతి ఒక్కరిని జీవించనిద్దామని బారతీయ యోగ సంస్థాన్ (బీవైఎస్) హైదరాబాద్ వెస్ట్ అధ్యక్షులు ఆర్ . ఆర్ . య ం ద ం క్ ృ ష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ నిర్వహించిన బీవైఎస్ 58వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసుధైక కుటుంబ భావనతో ప్రతి ఒక్కరి ఆనందం కోసం, సమానత్వం కోసం బీవైఎస్ పని చేస్తున్నదని తెలిపారు. దేశ, విదేశాల్లో 4 వేలకు పైగా బీవైఎస్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నిర్వాహక అధికారి మధుకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం బీవైటస్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్ ప్రభు ఛీఫ్ ప్యాట్రన్ బ్రిజ్ వాల్ జీ, బీవైఎస్ సాధకులు హర్నాథ్ రెడ్డి, పి.రాజేశ్వర్, శ్రీనివాస్, ప్రొఫెసర్ శ్రీధర్ రావుమోహన్ లాల్ జీ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం : ఏచూరి

చెన్నై : భారతదేశానికి మూల స్తంభాలైన లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమాధికారం, ఫెడరలిజం, సామాజిక న్యాయం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయని సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. దేశ ప్రజలు తమ సమస్యలను లేవనెత్తుతున్నప్పుడు ప్రధాని మోడీ సమాధానం చెప్పడం లేదన్నారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడు రాష్ట్రం మదురైలో సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి వెంకటేషన్ గెలిపించాలని ప్రచారం చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో సీతారాం ఏచూరి మాట్లాడుతూ.. ప్రజలకు వివిధ పథకాలను అమలు చేస్తామన్న నరేంద్ర మోడీ.. పండుగ సీజన్‌లో ప్రజలు మాంసాహారం తింటున్నారనే అంశాన్ని లేవనెత్తుతున్నారన్నారు. 79 శాతం మంది భారతీయులు మాంసాహారం తింటున్నారని చెప్తున్నారని, ఇదే.. మోడీకి ప్రధాన సమస్యగా ఉందా? అని ఏచూరి ప్రశ్నించారు. ప్రజలను పోలరైజ్ చేయడం, శాఖాహారం, మాంసాహారం, హిందువులను, హిందువేతరులను విడకొట్టడం మోడీ కుట్రలో భాగమన్నారు. ఈ దేశ మూల స్తంభాలైన లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమాధికారం, ఫెడరలిజం, సామాజిక న్యాయం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోందని, ఈ కారణంగానే లౌకిక ప్రజాస్వామ్యంలో భారతదేశం అస్తిత్వ ముప్పును ఎదుర్కొంటోందని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లవ్ జిహాద్, గో సంరక్షణ తదితరాల పేరుతో మత ధృవీకరణకు పదును పెట్టే లక్ష్యంతో కొత్త చట్టాలను రూపొందించారని చెప్పారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన క్రూరమైన చట్టాల వల్ల ప్రజాస్వామ్యం ధ్వంసమవుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులు, పౌర స్వేచ్ఛను మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. దేశ సంపదను పూర్తిగా దోచుకుని, సహజ వనరులను లూటీ చేశారని తెలిపారు. కార్పొరేట్ల రుణాలను మాఫీ చేసిన ప్రభుత్వం రైతుల రుణాలను ఎందుకు మాఫీ చేయలేదని ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్ల అంశాన్ని ఉటంకిస్తూ.. రాజకీయ అవినీతిని వివిధ మార్గాల ద్వారా చట్టబద్ధం చేశారని ఏచూరి విమర్శించారు. ఈ అంశంపై విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ కోరుకున్నది ఫెడరలిజం, వైవిధ్యం కాదని, ఏకీకృత ప్రభుత్వమే అని విమర్శించారు. కేంద్ర-రాష్ట్ర సంబంధాలను బీజేపీ నాశనం చేస్తోందని ధ్వజమెత్తారు. భారత్‌ను ఫాసిస్టు హిందుత్వ రాజ్యంగా మార్చాలని కోరుకుంటోందని తెలిపారు. ఈ దేశంలో మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవించినప్పటికీ మోడీ పెడచెవిన పెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రయివేటీకరణ పేరుతో ఆదివాసీలను అటవీ భూముల నుంచి గెంటేశారని, దళితులపై అఘాయిత్యాల పెరుగుతున్నాయని, మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఎంపిలను పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేశారని తెలిపారు. నిరుద్యోగం రేటు ఇప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుందని తెలిపారు.

చంద్రబాబు, పవన్ పర్యటనలో

రాయి కలకలం


గాజువాక సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు


సభలో ఒక కార్యకర్త చూపుతున్న రాయి


జనసేన కార్యకర్తల దాడిలో గాయపడిన దిలీప్

గుంటూరు : విశాఖ జిల్లాలో టీడీపీ అధినేత చంద్రబాబు, గుంటూరు జిల్లాలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటనల్లో రాళ్ల కలకలం రేగింది. వీరిపై రాళ్ల దాడి ప్రచారం వైరల్ అయింది. విశాఖ జిల్లా గాజువాకలో ఆదివారం సాయంత్రం చంద్రబాబు 'ప్రజాగళం' సభలో చంద్రబాబు ప్రసంగిస్తున్నప్పుడు గుర్తు తెలియని వ్యక్తి విసిరిన రాయి సభా వేదిక దగ్గరగల బారికేడ్ల వద్ద పడింది. దీంతో, కొద్ది నిమిషాల సేపు చంద్రబాబు తన ప్రసంగాన్ని నిలుపుదల చేశారు. పోలీసులు రాయి పడినట్లు చెప్తున్న చోటుకు వెళ్లి పరిశీలించారు. అయితే, బారికేడ్ల కిందిన మాత్రమే రాళ్ళ ఉన్నాయి. అక్కడికి సమీపంలో ఎవరైనా ఉన్నారేమోనని వెతకారు. ఎవరూ కనిపించలేదు. ఈ తర్వాత చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ నేపథ్యంలో ఈ రాయినే చంద్రబాబుపైకి విసిరారంటూ ఒక టీడీపీ కార్యకర్త ఒక రాయినిపైకి ఎత్తి చూపారు. గుంటూరు జిల్లా తెనాలిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వారాహి యాత్ర నిర్వహిస్తున్న పవన్ కల్యాణ్ హెలికాప్టర్లో తెనాలిలోని సుల్తానాబాద్ చేరుకున్నారు. సుల్తానాబాద్ నుంచి బహిరంగ సభ స్థలం గాంధీ మార్కెట్‌కు ర్యాలీగా వెళ్తున్నారు. ఈ ర్యాలీకి వచ్చిన మామిళ్లపల్లికి చెందిన జనసేన కార్యకర్త దిలీప్ ఒక యువతి పట్ల సుల్తాన్‌బాద్‌లోని ఉషోదయ కల్యాణ మండపం వద్ద అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయం తెలిసి ఆ యువకుడిని యువతి తండ్రి నిలదీశారు. ఈ సమయంలో అటుగా ర్యాలీగా వస్తున్న జనసేన కార్యకర్తలు దిలీప్‌ను కొట్టారు. దీంతో, ఆ యువకుడు వారిపై రాయి విసిరినట్లు అక్కడివారు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో అటుగా వస్తున్న జనసేన కార్యకర్తలు పవన్ కల్యాణ్‌పైనా ఆ యువకుడు రాయి విసిరాడని భావించి దేహశుద్ధి చేశారు. దీంతో, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతి తండ్రిని విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పొరపాటు తనే చెయ్యి యువతికి తగిలిందని దిలీప్ వివరణ ఇచ్చాడు.

రాయిపై ఇంటెలిజెన్స్ వర్గాలేమంటున్నాయంటే!

'మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సభ చుట్టుపక్కల బలగాలతో ఇళ్లపైనా బందోబస్తు ఏర్పాటు చేశాం. బాబు ప్రసంగిస్తున్న స్టేజీకి ఎడమవైపునగల ఒక చెట్టువద్ద అలికిడి జరిగితే అంతా రాయి రాయి అంటూ అరిచారు. మేమెళ్లి చూశాము. అక్కడేమీ కనిపించలేదు. ఒక రాయి చెట్టుపైనుంచి స్టేజీ వద్ద ఇనుప బారికేడ్లకు తగిలిందని చెప్పడంతో అక్కడ చూశాం. బారికేడ్లకు కింద స్టేజీ కోసం కొన్ని పలక లాంటి రాళ్ల పెట్టినవి మినహా ఇంకెలాంటి రాళ్ల లేవు' అని ఇంటెలిజెన్స్ పోలీసులు తెలిపారు.


అంతా గోప్యతే

నోటీసు ఇవ్వరు...కారణం చెప్పరు

డిజిటల్ న్యూస్‌పై మోడీ సర్కారు ఉక్కుపాదం

ప్రభుత్వ వ్యతిరేక కథనాలపై ఆంక్షలు





ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న స్వతంత్ర జర్నలిస్టులు

న్యూఢిల్లీ : నోటీసులు ఇవ్వరు... హెచ్చరికలు జారీ చేయరు... నిబంధ నలు పాటించరు... ఐటీ చట్టంలో చేర్చిన నూతన నిబంధనలను సాకుగా చూపుతూ సామాజిక మాధ్యమాలలో కన్పించే డిజిటల్ వార్తలపై మోడీ ప్రభుత్వం అనుస రిస్తున్న కక్షపూరిత వైఖరి ఇది. ఆ వార్తలు, కథనాలు ప్రజలకు చేర కుండా సర్కారు ఉక్కుపాదం మోపు తోంది. నిషేధం విధిస్తోంది. ఆయా ఛానల్స్ యాజమాన్యాలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తోంది. ఎలాంటి కారణం చూపకుండానే తమ వార్తలు, కథనాలను నిలిపివేస్తున్నారని ఫేస్‌బుక్ నుండి యూట్యూబ్ వరకూ డిజిటల్ పాత్రికేయులు గగ్గోలు పెడుతున్నారు. అయినా వారి గోడు అరణ్యరోదనే అవుతోంది.

ఇది 'బోల్టా హిందుస్థాన్' కథ

ఢిల్లీకి చెందిన వార్తా ఛానల్ 'బోల్టా హిందుస్థాన్'కు యూట్యూబ్ నుండి ఈ నెల 3వ తేదీన ఓ ఈ-మెయిల్ వచ్చింది. ఛానల్ ప్రసారాలు నిలిపివేయాలంటూ తమకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుండి నోటీసు అందిందని అందులో తెలియ జేశారు. అయితే ఇది స్పామ్ మెస్సేజ్ అయి ఉంటుందని భావించిన బోల్టా హిందుస్థాన్ ఛానల్ దానిని పెద్దగా పట్టించుకోలేదు. ఈ-మెయిల్ అందిన 12 గంటల తర్వాత... మూడు లక్షల మంది వినియోగ దారు లున్న ఈ యూట్యూబ్ ఛానల్ అదృశ్యమై పోయింది. దీంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన ఆ ఛానల్ యాజమాన్యం మరోసారి ఇ-మెయిల్‌ను సంప్రదించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనల్లోని (ఐటీ చట్టంలోని సెక్షన్ 69-ఏతో కలిపి) రూల్ 15 (2) ప్రకారం నోటీసు జారీ చేసినట్లు అందులో తెలిపారు. అయితే ఛానల్ న్యూస్‌రూమ్‌పై ఎందుకు ఈ చర్య తీసుకున్నదీ తెలియరాలేదు. ప్రభుత్వ నోటీసును గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఉన్నదని, కాబట్టి దానిని ఛానల్‌తో పంచుకోలేకపోతు న్నామని యూట్యూబ్ ఈ-మెయిల్ వివరించింది. ఎలాంటి కారణం తెలియజేయకుండా ఇలాంటి ఆదేశాలు ఎలా జారీ చేస్తారని బోల్టా హిందుస్థాన్ ఛానల్ సంపాదకుడు సమర్ రాజ్ ప్రశ్నించారు. 'నోటీసు ఇవ్వరు. హెచ్చరికలు జారీ చేయరు. కారణం చెప్పరు. ఓ ప్రక్రియను పాటించరు. అసలు వారి సమస్య ఏమిటో తెలుసుకోలేకపోతున్నాము' అని అన్నారు.

ఈ వేదికలపై కూడా...

డిజిటల్ న్యూస్‌పై మోడీ సర్కారు ఉక్కుపాదం మోపడం ఇదేమీ మొదటిసారి కాదు. బోల్టా హిందుస్థాన్‌కు ఈ-మెయిల్ వచ్చిన రోజే మరో డిజిటల్ సంస్థ 'నేషనల్ దాస్టాక్' కూడా యూట్యూబ్ నుండి ఇదే తరహా సందేశం అందుకుంది. ఈ ఛానల్‌కు 94 లక్షల మంది వినియోగదారులు ఉన్నారు. ఫిబ్రవరిలో 'ఆర్టికల్19 ఇండియా' అనే డిజిటల్ సంస్థకు మేటా నుండి ఇదే రకమైన ఈ-మెయిల్ వచ్చింది. ఈ సంస్థ ఫేస్‌బుక్ పేజీపై ఆంక్షలు విధించినట్లు అందులో తెలియజేశారు. గత నెలలో యూట్యూబ్ మన దేశంలో రెండు వీడియోలను బ్లాక్ చేసింది. వీటిని ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ) రూపొందించింది. ఇవి సిక్కు వేర్పాటువాది హత్యకు సంబంధించినవి. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుండి తనకు ఆదేశాలు అందాయని, అయితే వాటిని గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఉన్నదని ఏబీసీకి మేటా తెలిపింది. మంత్రిత్వ శాఖ పంపిన నోటీసును తనతో పంచుకునేందుకు యూట్యూబ్ నిరాకరించిందని నేషనల్ దాస్టాక్ వ్యవస్థాపకుడు శంభు కుమార్ సింగ్ చెప్పారు. దానికి కారణం గోప్యతే. సింగ్ లోక్‌సభ ఎన్నికల్లో బీహార్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 'బహుశా మేము బహుజనులు, రైతులపై కథనాలు ఇస్తున్నందుకు ఇలా చేసి ఉండవచ్చు. కుల వ్యవస్థను మేము వ్యతిరేకిస్తున్నాము. రాజ్యాంగ హక్కులపై వార్తలు అందిస్తున్నాము. అదే మా తప్పు అయి ఉండవచ్చు. వాళ్ల కనీసం కారణం కూడా చెప్పడం లేదు. ఇప్పుడు మేము ఏం చేయాలి?' అని ఆయన వాపోయారు.

నోటిఫికేషన్లు పోవు...ఆదాయం రాదు

ఇప్పుడు మళ్లీ 'ఆర్టికల్19 ఇండియా' ఫేస్‌బుక్ పేజీ విషయానికి వద్దాం. ప్రభుత్వం ఇచ్చిన నోటీసుపై సంవత్సరం తర్వాతే అప్పీలు చేసుకోవాలని ఫేస్‌బుక్ నుండి వచ్చిన ఈ-మెయిల్‌లో స్పష్టం చేశారని ఆ పేజీ వ్యవస్థాపకుడు నవీన్ కుమార్ చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి వార్తలు, కథనాలు రాకూడదన్నదే వారి ఉద్దేశంగా కన్పిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అసలు తమపై ఫిర్యాదు చేసింది ఎవరో కూడా తెలియడం లేదని అన్నారు. ప్రభుత్వ చర్య కుమార్‌ను చాలా ఇబ్బంది పెడుతోంది.

ఫేస్‌బుక్‌లో కొత్త కథనాన్ని అప్‌లోడ్ చేస్తుంటే ఆయన పోర్టల్‌ను చూసే వారికి నోటిఫికేషన్లు పోవడం లేదు. అంతేకాదు...అప్‌లోడ్ చేసిన వీడియోల ద్వారా ఆయనకు ఎలాంటి డబ్బు అందడం లేదు. గత మూడు నెలల్లో తాను అప్‌లోడ్ చేసిన అనేక వీడియోలకు ఒక్క రూపాయి కూడా రాలేదని కుమార్ చెప్పారు. 'నేను టీవీ రంగంలో ఇరవై సంవత్సరాలు పనిచేశాను. టీవీ మీడియాలో పరిస్థితులు నచ్చక ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ఇక్కడి నుండి మేము ఎక్కడికి పోవాలి?' అని ఆవేదనతో ప్రశ్నించారు.

అందరిదీ ఇదే గోస

ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో వీడియోలు అప్‌లోడ్ చేస్తున్న పలువురు స్వతంత్ర డిజిటల్ జర్నలిస్టులది కూడా ఇదే పరిస్థితి. తనకు ఒక్క రూపాయి కూడా ఆదాయం లభించకుండా మూడు నెలలు ఆంక్షలు విధించారని అంజుమ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ నిర్ణయంపై అప్పీలు చేసినా ఎలాంటి ప్రయోజనం కలగలేదు. గత ఆరు నెలలుగా ప్రజలకు చేరువ కావడం కూడా కష్టమవుతోందని, ఓ సంవత్సరం క్రితం తన వీడియోలను లక్షలాది మంది చూసేవారని, ఇప్పుడు వేల సంఖ్యలో చూడడం కూడా కష్టమవుతోందని ఆయన తెలిపారు. గత నవంబర్ నుండి తనది కూడా ఇదే పరిస్థితి అని స్వతంత్ర పాత్రికేయుడు సాక్షి జోషి చెప్పుకొచ్చారు. తన సంస్థ 'గాన్ సవేరా'కు చెందిన సోషల్ మీడియా ఖాతాలను 2023 ఆగస్టులో, ఈ ఏడాది ఫిబ్రవరిలో నిలిపివేయడాన్ని సవాలు చేస్తూ జర్నలిస్ట్ మన్‌దీప్ పునియా పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి, యూట్యూబ్, ఇతర సామాజిక మాధ్యమ వేదికలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన మరునాడు ట్విట్టర్ ఖాతాను పునరుద్ధరించారని, అయితే ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లో మాత్రం సెన్సార్‌షిప్ కొనసాగుతోందని పునియా తెలిపారు. ప్రచురించిన ఓ కథనాన్ని 24 గంటల్లోగా తొలగించాలంటూ 'ది కారవాన్' పత్రికకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఫిబ్రవరిలో ఐటీ చట్టంలోని సెక్షన్ 69-ఏ కింద నోటీసు ఇచ్చింది. దీనిని ఆ పత్రిక ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసింది.

ఈసీ దృష్టికి వెళ్లినా...

యూట్యూబ్ ఛానల్స్‌పై నిషేధం విధిస్తున్న విషయాన్ని ఈ నెల 8న కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసికెళ్లారు. ఎన్నికల సమయంలో ఇలాంటి చర్యలకు పాల్పడే అధికారం ప్రభుత్వానికి లేదని ఆయన గుర్తు చేశారు. ఐటీ చట్టంలోని సెక్షన్ 69, సెక్షన్ 79లను యూట్యూబ్ ఛానల్స్‌పై ప్రయోగించకూడదని ఎన్నికల కమిషన్ కూడా అభిప్రాయపడింది. ఎన్నికల సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛను నిలువరించకూడదని తెలిపింది. అయినప్పటికీ డిజిటల్ న్యూస్‌పై ఆంక్షలు ఆగడం లేదు. కాగా ప్రభుత్వ ఒత్తిడులకు లొంగేది లేదని, ప్రజలను చేరుకోవడానికి మరో ఛానల్‌ను ప్రారంభిస్తామని లేదా ఇతర మీడియా వేదికలను ఉపయోగించుకుంటామని నిషేధానికి గురైన వేదికలు స్పష్టం చేశాయి.

ఒత్తిడి తెస్తూ...

ఐటీ చట్టంలో తీసుకొచ్చిన నిబంధనలు సామాజిక మాధ్యమ వేదికలైన ఫేస్‌బుక్, యూట్యూబ్‌కు విశేషాధికారాలు కట్టబెట్టాయి. ఏ సమాచారాన్నయినా తొలగించే లేదా సవరించే లేదా నిషేధించే అధికారాలు వాటికి సంక్రమించాయి. ఈ చట్ట నిబంధనలనే ప్రభుత్వం తనకు అనుకూలంగా మార్చుకుంటూ సామాజిక మాధ్యమాలపై ఒత్తిడి తెస్తోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తున్న వార్తలు, కథనాలు, వీడియోలను తొలగించేలా చేస్తోంది.

ప్రశ్నించే గొంతుక..

- సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి : రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



నవతెలంగాణ-నూతనకల్

పార్లమెంటులో ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం చిల్పకుంట్లలో బొజ్జ శ్రీను అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రగల్భాలు పలుకుతోందన్నారు. బీజేపీ పదేండ్ల పాలనలో మహిళలపై లైంగికదాడులు, వేధింపులు, దళితులపై దాడులు నిత్య కృత్య మయ్యాయని విమర్శించారు.

నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుల బతుకులు భారంగా మారా యన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొ రేట్లకు కట్టబెట్టి నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడిం చాలని, సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, తోట్ల లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి ,శ్రీకాంత్, నడిపి లింగయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రద్దు చేసే ఉద్దేశంతో బీజేపీ

తమిళనాడు సీఎం స్టాలిన్



చెన్నై : అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దు చేసే భయంకరమైన ఉద్దేశంతో బీజేపీ ఉందని తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షులు ఎంకె స్టాలిన్ విమర్శించారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా స్టాలిన్ ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. బీజేపీ తన తిరోగమనవాదంతో దేశాన్ని తీవ్రమైన ఆకలి వైపునకు, రెండు శతాబ్దాల వెనక్కి తీసుకుని వెళ్లిందని ఈ పోస్టులో ఆరోపించారు. భారత దేశం తన చరిత్రలోనే అత్యంత కీలకమైన ఎన్నికలను ఎదుర్కొంటుందని అన్నారు. అంబే ద్కర్‌ను నవయుగ బుద్ధుడుగా అభివర్ణించారు. నిజమైన సమసమాజాన్ని సాధించడానికి అంబేద్కర్ అంతులేని జ్ఞానం, స్ఫూర్తిని మనం అనుసరించాలని స్టాలిన్ పిలుపునిచ్చారు.

అవకాశవాదులను ఓడించండి

- బీజేపీని నిలువరించగలిగేది కమ్యూనిస్టులే
- సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి : సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-నాంపల్లి

పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల అవకాశవాద అభ్యర్థులను ఓడించి ప్రజాగొంతుకైన సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన నాంపల్లి, మర్రిగూడ మండలాల విస్తృతస్థాయి సమావేశానికి జూలకంటి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జూలకంటితో పాటు నల్లగొండ జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. నల్లధనం మొత్తం వెలికి తీసి ప్రతి ఒక్కరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామనే మోసపూరిత వాగ్దానాలతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం వాటిని మరిచి పేదలకు అన్యాయం చేశారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి, నిత్యావసర ధరలను పెంచి, ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తూ పన్నుల రూపంలో ప్రజలపై ఆర్థిక భారం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను అదానీ, అంబానీ లాంటి కంపెనీలకు చౌకగా అప్పగించిందన్నారు. దేశంలో కుల, మతం పేరిట విద్వేషాలు రెచ్చగొట్టి బీజేపీ మరోసారి అధికారంలోకి రావాలని చూస్తుందని అన్నారు.

దేశంలో ఇప్పటికే బీజేపేతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను తమ పార్టీ వైపు తిప్పుకునే ప్రయత్నంలో లొంగని వారిపై కేంద్ర నిఘా సంస్థలను తమ జేబు సంస్థలుగా వాడుకొని కేసులు పెట్టి జైలుకు పంపి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని తెలిపారు. బీజేపీ నిరంకుశత్వాన్ని, నియంతృత్వ పోకడలను నిలువరించగలిగేది కేవలం కమ్యూనిస్టు పార్టీ లేనని, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసేవరకు పోరాటం చేయడంలో కమ్యూనిస్టులదే ప్రముఖ పాత్ర అని గుర్తుచేశారు.

మర్రిగూడ, నాంపల్లి మండలాల తాగు, సాగు నీటి సమస్యలు పరిష్కారం కావాలన్నా, కిష్టారాయనిపల్లి, శివన్న గూడెం ప్రాజెక్టులు త్వరగా పూర్తి కావాలన్నా, ఈ ప్రాంత సమస్యలు పరిష్కారం కావాలన్నా.. ప్రజల తరపున మాట్లాడగలిగే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ ను గెలిపించాలని కోరారు.

సమావేశంలో మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నాంపల్లి మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, నాగభూషణ్, పల్లేటి వెంకటయ్య, ముఖేష్, వెంకటయ్య, సైదమ్మ మర్రిగూడ మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు, గిరి వెంకటయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సమస్య పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు నిర్మించాలి

- ఇదే అంబేద్కర్‌కు అర్పించే నివాళి : జయంతి సభలో టి.సాగర్, ఆర్.వెంకట్రాములు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భూ సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలను నిర్మించడమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు అర్పించే నిజమైన నివాళి అని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమిని జాతీయం చేసి పేదలకు పంచాలని చట్టసభల్లో డిమాండ్ చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.దున్నేవానికి భూమి కావాలని పోరాడి ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంచేటట్టు కమ్యూనిస్టులు పోరాడితే, నేడు ఆ భూములను ఢిల్లీలో మోడీ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో పేదల చేతుల్లోని భూములను లాక్కుంటున్నదని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పునరావాస ప్యాకేజీ కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అంటరానితనం, కులవివక్ష, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై దాడులు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటు రంగంలోనూ రిజర్వేషన్ల కోసం పోరాటాలు ఉధృతం చేయాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. ఆహార భద్రతా చట్టాన్ని మోడీ సర్కారు సరిగా అమలు చేయడం లేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదనీ, ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యం సేకరణ చేయ కుండా ఆపేసిందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న సామాజిక ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలను చేయడమే అంబేద్కర్‌కు అర్పించే నివాళి అన్నారు.

రాజ్యాం గం స్థానంలో కులవివక్ష, అంటరానితనం అసమానతలు కొనసాగించే మన ధర్మం శాస్త్రాన్ని తీసుకురావాలని చూస్తున్న మతోన్మాద బీజేపీ అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, బొప్పని పద్మ, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్, రాష్ట్ర నాయకులు కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికులకు అండగా ఉంటాం

మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అగ్ని ప్రమాదంలో కాలిపోయిన తాటి, ఈత వనాలతో ఉపాధి కోల్పోయిన గీత కార్మికులకు అండగా ఉంటామని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శివారులో ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన ఈత, తాటి వనాలను ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రమాదం జరిగిన ఘటన కారణాలపై గీతా కార్మికులతో మంత్రి మాట్లాడారు. ప్రమాదవశాత్తు జరిగిందా లేక కుట్రపూరితమా.. అనేది ఎక్సైజ్, పోలీస్ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు.

భవిష్యత్‌లో ఈత, తాటి వనాల మొక్కల పెంపకంపై ఎక్సైజ్ అధికారులతో మాట్లాడి ఉపాధి హామీ కింద చెట్లు పెంచే కార్యక్రమం, నీళ్ల పోసే కార్యక్రమం చేపడుతామని తెలిపారు. ప్రకృతి ద్వారా లభ్యమయ్యే తాటి కల్లు, ఈత కల్లు కల్తీ లేకుండా ఇచ్చినట్లయితే అందరి ఆరోగ్యానికి కూడా మంచిదన్నారు. కాలిపోయిన చెట్లపై అధికారులతో మాట్లాడి బాధితులకు సహకారం అందెలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు.



మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

- చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉంటేనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం
- ప్రజల పక్షాన పోరాడే జహంగీర్‌ను గెలిపించండి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్

దేశంలో మూడవసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించి కమ్యూనిస్టులను కల్పించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతదేశ పరిస్థితికి అనుగుణంగా భారత రాజ్యాంగాన్ని తయారు చేస్తే, మోడీ పరిపాలనలో అడుగడుగునా రాజ్యాంగానికి తూట్లుపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉంటేనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, పేద ప్రజలకు ఉపయోగపడే ఎన్నో చట్టాలను తయారు చేస్తారని తెలిపారు. ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే వచ్చింద న్నారు. బీజేపీ పరిపాలనలో ప్రతిపక్ష పార్టీలను తుడిచి పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సీబీఐ, ఈడీ, ఐటీ దాడులతో ప్రతిపక్ష పార్టీలను లొంగ దీసుకుంటున్నారని ఆరోపించారు. డబ్బు సంచులతో వచ్చే రాజకీయ పార్టీల నాయకులను తరిమి కొట్టి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కమ్యూనిస్టు లను ఆదరించి భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని ప్రజలను కోరారు. ఈనెల 19న భువనగిరిలో నామి నేషన్ కార్యక్రమం ఉందని, దీనికి పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు, రైతులు, యువకులు, మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు రాగిరు కృష్ణయ్య, తడక మోహన్, ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, చీరక సంజీవరెడ్డి, పల్లె మధు కష్ణ, బొజ్జ బాలయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే మాదిగలు

సీఎంతో పార్టీ నేతల భేటీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తమకు సీఎం రేవంత్‌రెడ్డిపై పూర్తి నమ్మకముందని మాదిగ సామాజిక తరగతికి చెందిన కాంగ్రెస్ నేతలు గజ్జెల కాంతం, పిడమర్తి రవి, ఊట్ల వరప్రసాద్ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో వారు సీఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మాదిగలకు కాంగ్రెస్‌తోనే పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో వారికి వివిధ పదవుల్లో సముచిత స్థానాన్ని కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. రాజ్యసభ, శాసనమండలితోపాటు నామినేటెడ్ పోస్టుల్లో కచ్చితంగా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామంటూ పునరుద్ఘాటించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వర్గీకరణకు అనుకూలంగా బిల్లు తీసుకొస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా 17 నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తామన్నారు. మాదిగలను ఐక్యం చేసి పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 70 లక్షల మంది మాదిగలు మొదటి నుంచి కాంగ్రెస్ వైపే ఉన్నారనీ, భవిష్యత్తులో కూడా పార్టీతోనే ఉంటారని భరోసా ఇచ్చారు. బీజేపీ నుంచి దళితులకు పెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. మరో సారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడంతోపాటు రిజర్వేషన్లను ఎత్తివేసే ప్రమాద ముందని ఆందోళన వ్యక్తం చేశారు. నిలువరిం చడం కోసం తెలంగాణలో మాదిగలను ఏకం చేసి కాంగ్రెస్ విజయం కోసం పని చేస్తామని వారు తెలిపారు.

భారతీయ ఆంగ్ల బాల సాహిత్యంలో హైదరాబాదీ సంతకం



భారతీయ ఆంగ్ల బాల సాహిత్యమనగానే గుర్తొచ్చే పేర్లు రస్కిన్ బాండ్, పారో ఆనంద్, సుభద్రా సేన్‌గుప్తా, అరూప్ కుమార్ దత్తా, అనూ కుమార్ మన పిల్లల అభిమాన రచయితలు. ఆర్ కె నారాయణ్, రూపా పాయ్, సుధామూర్తి, అనుష్క రవిశంకర్, శోభా విశ్వనాథ్, కామాక్షి బాలసుబ్రహ్మణ్యం వంటి అనేక మంది దక్షిణాది రచయితలు సైతం తారల్లా బాల సాహిత్యాకాశంలో వెలుగులు విరజిమ్ముతున్నారు. ఈ కోవలోనే దాక్షిణాత్య భారతీయ ఆంగ్ల బాల సాహిత్యకాశంలో కనిపించే గోల్కొండ మినార్ లాంటి బాల సాహితీవేత్త 'రమేంద్ర కుమార్'.


'రమేంద్ర కుమార్' భారతీయ ఆంగ్ల బాల సాహిత్యంలో పరిచయం అక్కరలేని పేరే కాదు, ఆంగ్ల బాల సాహిత్య చదువరులందరికీ బాగా తెలిసిన పేరు. అందులోనూ మన పిల్లలకు అతి దగ్గరైన పేరు. వివిధ ప్రచురణ సంస్థల ద్వారా దశాబ్దాల కాలంగా బాలల కోసం సృజన చేస్తున్న సృజనకారుడు. రవేంద్ర కుమార్ అచ్చంగా హైదరాబాదీ. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన రమేంద్ర కుమార్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్, ఎంబిఎ చదివి స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో జనరల్ మేనేజర్‌గా ఉద్యోగం చేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. మనకు తెలిసిన రచయిత రమేంద్ర కుమార్ వేరు... క్యాన్సర్ వారియర్‌గా దానిని జయించి నిలిచిన రమేంద్ర కుమార్ వేరు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ హిందీ ఆచార్యులు డా. ఆర్.కె. ఖండేల్‌వాల్, ప్రసిద్ధ హిందీ కథా, నవలా రచయిత్రి దీప్తి ఖండేల్‌వాల్ వీరి అమ్మానాన్నలు. ప్రస్తుతం విశ్రాంత, రచనా జీవితాన్ని గడుపుతున్న రమేంద్ర కుమార్ బెంగుళూరులో నివాసముంటున్నారు.

బాల సాహిత్యకారులుగా ప్రసిద్ధులైన రమేంద్ర కుమార్ అన్ని వయసుల వారికోసం రాశాడు. 'రమేన్'గా తెలిసిన రమేంద్ర కుమార్ వ్యంగ్య కవి, కథా రచయిత, బాల సాహితీవేత్త. 1997 నుండి బాలల కోసం రాస్తున్న రమేంద్ర కుమార్ రచనలను పెంగ్విన్, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా, డక్‌బిల్ హచెట్టె, చిల్డ్రన్ బుక్ ట్రస్ట్, ప్రథమ్, మహల్, వికాస్, రూపా & కో., నవ్‌నీత్, రోడోమేనియా వంటి అనేక ప్రసిద్ధ ప్రచురణ సంస్థలు ప్రచురించాయి. 'చికెన్ సూప్ ఫర్ ది సోల్' శీర్షికన వీరి రచనలు అచ్చయ్యాయి. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును, ప్రశంసలను పొందిన రమేంద్ర కుమార్ రచనలు ఐ.సి.ఎస్.ఈ, సి.బి.ఎస్.ఇ పుస్తకాల్లో పాఠాలుగా పొందుపరచబడ్డాయి. ఒక కథ జపాన్ సంప్రదాయ కథలు చెప్పే పద్ధతైన 'కమిషిబాయి'కి ఎంపికకావడం సాధారణమైన గుర్తింపేమీ కాదు. భారతదేశంలోని బోర్డుల్లోనే కాక విదేశాల్లోని పలు పాఠశాలల బోర్డుల్లో వీరి కథలుండడం విశేషం. బాలల కోసం తపస్సుగా రచనలు చేసే రమేంద్ర కుమార్ పిల్లల కోసం ముప్పై అయిదు పుస్తకాలు రాశారు. పదిహేను భాషల్లోకి అనువాదం కాగా, మరో పద్నాలుగు ఇతర భాషల్లోకి వెళ్ళాయి. రచయితగా వీరి తొలి పుస్తకం 'మోహిని' ఆవిష్కరణ జరిగిన వారం రోజుల్లోనే ప్రతులన్నీ అయిపోవడవం ఈ పుస్తకం విశేషం. తొలి నాన్ ఫిక్షన్ 'ఎఫెక్టివ్ పేరెంటింగ్ : ఎ న్యూ పారాడిగమ్' అశేష పాఠకుల ఆదరణను పొందింది. రమేన్ యాత్రా చరిత్రకారులుగా కూడా బాగా పరిచితుడు.

ఆరు నుండి పది సంవత్సరాల పిల్లల కోసం రమేన్ రాసిన రచనలు ఆలోచనాత్మకాలుగానే కాక పిల్లలకు ఆనందాన్ని సైతం అందిస్తాయి. ఆ కోవలో నేషనల్ బుక్ ట్రస్ట్ కోసం రాసిన 'బూంద్', 'ది రాయల్ స్వీపర్', ఎ టేల్ ఆఫ్ టేల్స్' మొదలగు కథలను 'నీటిచుక్క'-'సేవకుడైన రాజు', 'తోకల కథ' పేర్లతో డా.పత్తిపాక మోహన్ తెలుగులోకి అనువాదం చేయగా 'ది కాక్టస్'ను 'నాగజెముడు'గా ఎం.నారాయణశర్మ అనువదించారు. మరో కథ 'బెటర్‌దెన్ ది బెస్ట్' కథ 'గురువును మించిన శిష్యుడు'గా తూఫ్రాన్ సంపత్ కుమార్ తెలుగు చేశారు. మరో మంచి కథ 'వి ఆర్ డిఫరెంట్'. దీనిని సాహిత్య అకాడమి యువ పురస్కార గ్రహీత చైతన్య పింగళి 'స్నేహబంధం'గా పిల్లల కోసం అదించింది. ఇంతకు ముందే చెప్పినట్టు రమేన్ కథలు పిల్లలను ఆకర్షించడమేకాక ఆనందపరుస్తాయి కూడా! 'తోకల కథ' వివిధ జంతువుల తోకల గురించిన చిన్న పుస్తకం. ఎలుక, పిల్లి మొదలు సమీపంలోని అన్ని జంతువుల తోకల గురించి ఇందులో మనం చదవచ్చు. ఒక సాధారణ అంశాన్ని ఎంత సులభంగా చెప్పొచ్చో రమేంద్రకు తెలిసినంతగా ఇతరులకు తెలియదని చెప్పొచ్చు. బూంద్ అటువంటి కథే. చైతన్య అనువాదం చేసిన 'వి ఆర్ డిఫరెంట్' పిల్లలందరూ చదవాల్సిన కథ. ఒక అడవిలో ఒక కుందేలు, ఒంటె నేస్తాలు. కొంత కాలం తర్వాత మరో కుందేలు ఆ అడవికి వస్తుంది. కుందేలు, ఒంటెల మధ్య స్నేహం ఏమిటని, రెండింటి జాతులు వేరువేరని విడదీసే ప్రయత్నం చేస్తుంది. అయితే కుందేలు, ఒంటెల మధ్య ఎలా స్నేహబంధం గట్టిగా నిలిచిపోయిందో ఈ కథ చక్కగా చెబుతుంది.

హాస్య కథలు, జానపద కథలు, ఫాంటసీలు, వాస్తవ సంఘటనల కథా రూపాలు, ఆటల కథలు, హర్రర్ కథలు, జీవిత చరిత్రలు మొదలుకుని ఫోక్సో చట్టం, జువైనల్ యాక్ట్ ఆధారంగా గ్రాఫిక్ కథలు, ఇతర రచనలు, నవలను సైతం రాశారు రమేంద్ర కుమార్. రమేంద్ర కుమార్ రచనలన్నీ కేవలం బాలల బాధలు, సమస్యలను ఏకరువు పెట్టి ఊరుకోవు. రచనలన్నీ పరిపూర్ణమైన వికాసం, ఆనందాల గురించి చర్చిస్తాయి, దారి చూపిస్తాయి, ఆలోచింపజేస్తాయి. అంతేకాదు, తన రచనలను కేవలం బోధనలుగా, నీతుల గీతలుగా ఎప్పుడూ మలచలేదు రమేన్. ఒక్కో రచన ఒక్కో అంశాన్ని, లేదా సంఘటనను మన కళ్ళ ముందు ఉంచుతుంది. అనేక రచనల్లో వివిధ అంశాలు రమేన్ స్పృశించినప్పటికీ ఆనందం, వినోదం, హాస్యం పిల్లలకు ప్రధానమని నమ్మి రచనలు చేశారు. వీరి రచనలన్నీ అత్యంత ఆదరణ పొందడమే కాక కొన్ని రచనలు ఐదారు లక్షల ప్రతులకుపైగా అమ్ముడుపోవడం ఆయన రచనల పట్లగల ఆకర్షణన, ఆదరణను తెలుపుతోంది.

తన రచనలను కేవలం బోధనలుగా, నీతుల గీతలుగా ఎప్పుడూ మలచలేదు రమేన్. ఒక్కో రచన ఒక్కో అంశాన్ని, లేదా సంఘటనను మన కళ్ళ ముందు ఉంచుతుంది. అనేక రచనల్లో వివిధ అంశాలు రమేన్ స్పృశించినప్పటికీ ఆనందం, వినోదం, హాస్యం పిల్లలకు ప్రధానమని నమ్మి రచనలు చేశారు. వీరి రచనలన్నీ అత్యంత ఆదరణ పొందడమే కాక కొన్ని రచనలు ఐదారు లక్షల ప్రతులకుపైగా అమ్ముడుపోవడం ఆయన రచనల పట్లగల ఆకర్షణన, ఆదరణను తెలుపుతోంది.



'జస్ట్ ఎ సెకండ్ అండ్ అథర్ స్టోరీస్' 1997లో అచ్చయ్యింది. 'ద మ్యాసిక్ పిల్స్ అండ్ అథర్ స్టోరీస్', 'ద విల్ టూ విన్' సంపుటాలను వికాస్ ప్రచురించింది. ఇంకా 'ది మ్యాడ్ సైంటిస్ట్ అండ్ అథర్ స్టోరీస్', 'చెక్ అండ్ మేట్ అండ్ అథర్ స్టోరీస్', 'ది మిరాకిల్ పార్క్' పుస్తకాలు ఎక్కువగా ఖ్యాతి గాంచిన రచనల్లో కొన్ని. ఇవేకాక 'ది బ్రేవ్ ఫ్రెండ్స్ అండ్ అదర్ స్టోరీస్, టెర్రర్ ఇన్ ఫన్నీ సిటీ, నౌ ఆర్ నెవర్, బ్రేవ్ నిర్మల్, మోహినీ, ది పర్‌ఫెక్ట్ మ్యాచ్, ఎ సునామి కాల్డ్ నాని' వంటి పుస్తకాలు రచయితగానే కాక వ్యక్తిత్వ వికాస నిపుణులుగా మనకు కనిపిస్తారు. జువైనల్ ఆక్ట్ నేపథ్యంలో వ్రాసిన పుస్తకం 'జువైనల్ జస్టిస్ ఆక్ట్' గ్రాఫిక్ పుస్తకం 2010లో ఢిల్లీకి చెందిన బట్టర్‌ఫ్లై తీసుకువచ్చిది. వీళ్ళకోసం రాసిన మరో అవగాహన రచనా 'వాట్, వై అండ్ హౌ - ఎ గ్రాఫిక్ బుక్ ఆన్ డయాబిటిస్'.

రచయితగా రమేంద్ర కుమార్ దేశ విదేశాలలో జరిగిన అనేక జాతీయ అంతార్జాతీయ సదస్సుల్లో, సమావేశాల్లో పాల్గొన్నారు. వాటిలో షార్జా చిల్డ్రన్స్ రీడింగ్ ఫెస్టివల్, జైపూర్ లిటరరీ ఫెస్టివల్, హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్, భువనేశ్వర్ ఫెస్టివల్ ఆఫ్ స్టోరీటెల్లింగ్, చండీగర్ చిల్డ్రన్స్ లిటరరీ ఫెస్టివల్ మొదలైనవి ఉన్నాయి. ఇవేకాక సాహిత్య అకాడమి, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా, ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యునివర్సిటి వంటి జాతీయ సంస్థల కార్యశాలలు, సదస్సులోనూ పత్రసమర్పణ చేశారు. 2008లో డెన్మార్క్‌లో జరిగిన 31వ ప్రపంచ ప్రచురణ కర్తల ఐ.బి.బి.వై వరల్డ్ కాంగ్రెస్‌లో పాల్గొని రెండు సదస్సులకు అధ్యక్షత వహించారు. ఇక్కడ ఇంకో విషయం కూడా చెప్పాలి, రమేన్ రచన నార్వే దేశపు తొమ్మిదవ గ్రేడ్ విద్యార్థులకు పాఠ్యాంశంగా ఎంపికైంది. మన దేశంలోనూ వీరి రచనలు ఆరింటిని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వివిధ స్థాయిల్లో పాఠ్యాంశాలుగా ఎంపికచేసింది. రమేన్ రీడ్ ఎలౌడ్ పుస్తకం 'పప్లూ ది జెయింట్'కు అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా అరుదైన గౌరవం లభించింది. సెప్టెంబర్ 7, 2013న ఈ కథ భారతదేశంతో పాటు పలు విదేశాల్లో 22 భాషల్లో, 27 రాష్ట్రాల్లో కథ చెప్పడంలో భాగంగా నిలిచింది.

రచయితగా పలు సత్కారాలు, గౌరవాలు అందుకున్న రమేంద్ర కుమార్ 2016లో చిల్డ్రన్స్ బుక్ ట్రస్ట్ నిర్వహించిన పోటీలో బహుమతిని గెలుచుకున్నాడు. అంతేకాదు, 2027లో శ్రీలంకలో జరిగిన రచయితలు, ప్రచురణకర్తల సదస్సులో బాల సాహిత్య రచన, సేవలకు గుర్తింపుగా విశేష గౌరవ సత్కారం అందుకున్నారు. మార్చి 2020లో పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి 'హాల్ ఆఫ్ ఫేమ్' సత్కారాన్ని అందుకున్నారు. 2022 సంవత్సరానికి గాను లండన్‌లోని 'టాకింగ్ స్టోరీస్' రమేంద్ర కుమార్‌ను 'ఆథర్ ఆంట్ స్టోరీ టెల్లర్ ఆఫ్ ద ఇయర్'గా గౌరవించి సత్కరించింది. ఈ సందర్భంగా ఇవాళ్ల బెంగుళూరులో దక్షిణాత్య ఆంగ్ల బాల సాహిత్యకారుడు, 'రమేన్' సాహిత్యంపైన 'రమేంద్ర కుమార్స్ యునిక్ చిల్డ్రన్స్ వరల్డ్' పేర సదస్సు జరుగుతున్న నేపథ్యంలో ఆంగ్ల బాల సాహిత్యంలో అచ్చమైన హైదరాబాదీ సంతకానికి దిల్‌సే ముబార్‌బాద్!



- డా॥ పత్తిపాక మోహన్
9966229548

పెద్ద సమయం పట్టదు

అంతా కనిపిస్తూనే వుంటారు అందరూ వినిపిస్తూనే వుంటారు
కానీ.. కలిసివుండటానికీ కలిసిపోవడానికీ అందరినడుమా అడ్డంగా
కళ్ళముందే మొలుస్తున్న గోడలు
ఎవరికి వారు నిర్మించుకుంటున్న దడీలు
భ్రమాలోకపు గడీలు తవ్వి తలకెత్తుకుంటున్న కందకాలు
చుట్టూరా ఖాళీలు కొలతలకందని దూరాలు
ఎవరి లెక్క వారిది ఎవరి కుహరం వాళ్ళది
నేనే.. ఇన్నాళ్లూ ఇన్నేళ్లూ కాళ్ళరిగేలా కలియదిరిగాను
ప్రవాహంలా పరుగులుపెట్టాను ప్రయాణ కాలంలో అనేక దశలు దిశలు
అలసట వొచ్చినప్పుడల్లా 'అల్లమురబ్బా' నోట్లో వేసుకుని
పైత్యాన్ని వదిలించుకున్నాను
ఇవ్వాళ ఖాళీల్ని పూరించడానికి మౌనాన్ని శబ్దమయం చేయడానికి
కొత్త పదాల్ని పదబంధాల్నీ నేర్చుకుంటున్నాను
బంధాలకు కొత్త రూపునూ అనుబంధాలకు నవ్యదారుల్నీ రూపొందిస్తున్నాను
మబ్బుల అంతరాయాల్ని తొలగిస్తూ అస్తమయం కానీ జీవితాన్ని అవలోకిస్తూ
మనుషుల సమూహంలోకి మమతల జాతరలోకి
నడక సాగిస్తున్నాను
అస్తమయం తర్వాత సూర్యోదయానికి పెద్ద సమయం పట్టదు
కొంచెం ఓపికుండాలి ఒకింత విశ్వాసముండాలి
ఎంతయినా అందరమూ మనుషులమే కదా!

- వారాల ఆనంద్, 9440501281

ఆత్మీయ సభ

ప్రముఖ కవి, రచయిత బుర్రా లక్ష్మీనారాయణ సంస్మరణార్థం ఆత్మీయ సభ ఏప్రిల్ 15న తేదీ సాయంత్రం 6.00 గంటలకు సుందరయ్య కళా నిలయంలోని షోయబ్ హాల్‌లో జరుగుతుంది. ఈ సభలో డాక్టర్ రూప్ కుమార్ డబ్బీకార్, కె.వి.ఎస్. వర్మ, ఏనుగు నరసింహారెడ్డి, ఎం. నారాయణశర్మ, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, గుడిపాటి ప్రసంగిస్తారు.

'అనుమంద్రం' ఆవిష్కరణ సభ

రాళ్లబండి శశిశ్రీ కవితాసంపుటి 'అనుమంద్రం' ఆవిష్కరణ సభ ఈ నెల 17వ తేదీ సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి తల్లావజ్ఝుల శివాజీ, కవి యాకూబ్, అనిల్ డ్యాని, మామిడి హరికృష్ణ, అంబటి సురేంద్రరాజు, ఘంటశాల నిర్మల, కవివాగ్గేయ సిద్ధార్థ, సత్యవాణి హాజరవుతారు.

'హోరుగాలి' పుస్తకావిష్కరణ

కె.శాంతారావు 'హోరుగాలి' పుస్తకావిష్కరణ ఈ నెల 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు సుందరయ్య విజ్ఞానకేంద్రం, బాగ్‌లింగంపల్లిలో జరుగుతుంది. ఈ సభలో కె.ఆనందాచారి, నిఖిలేశ్వర్, ఎన్.వేణుగోపాల్, ఆర్.సుధాభాస్కర్, కె.శాంతారావు పాల్గొంటారు.

డా॥ ఏనుగు నరసింహా రెడ్డి సాహిత్యంపై సమాలోచన

ఈనెల14 న నల్లగొండలోని NG కళాశాలలో డా॥ ఏనుగు నరసింహా రెడ్డి సాహిత్యంపై సమాలోచన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. మూడు సెషన్లుగా జరిగే ఈ సభలో 'తెరిపిలేని వాన' వ్యాస సంకలన పుస్తకావిష్కరణ, 'ఏనుగు నరసింహారెడ్డి కవిత్వానుశీలనం, ఏనుగు నరసింహా రెడ్డి అనువాదాలు - పరిశీలన, 'ఏనుగు నరసింహారెడ్డి విమర్శ దృక్పథం' అనే అంశాలపై ఉపన్యాసాలు ఉంటాయి. వక్తలుగా డా.పోరెడ్డి రంగయ్య, ఎలికట్టె శంకర్‌రావు, గుడిపాటి, డా.సుంకిరెడ్డి నారాయణరెడ్డి, డా. యం.పురుషోత్తమాచార్య, డా.ఎస్. రఘు, మేరెడ్డి యాదగిరి రెడ్డి, డా.తండు కృష్ణ కౌండిన్య పాల్గొంటారు.


సృజన సాహితి - నల్లగొండ

అస్తిత్వం తాత్వికతల జమిలీగానం

"మనిషోకపద్యం" అంటూ గతంలో కవిత్వ పాఠకుల్ని అలరించిన మెట్టా నాగేశ్వరరావు ఇప్పుడు మరోసారి నిలువెల్లా మనిషైన పద్యాన్ని 'నేను కొన్ని సూఫీ సమయాలు' అంటూ మనల్ని పలకరించడానికి ముందుకొచ్చాడు. అయితే ఈ కవి ఎక్కడా ఆగలేదు. ఆగడానికి ఇతను నిలువ నీరు కాదు. ఊటబావి. నీటి బుగ్గ. ప్రకృతిలో ఉన్న ప్రతి అణువు ఈ కవికి సిలబస్. ఈ కవి వాక్యాలు ప్రకృతి చుట్టే వలయాలు వలయాలుగా పరిభ్రమిస్తున్నాయి. తాను చూసిన జీవితాల నుండి తాత్వికతను వడకట్టాడు. కవిత్వానికి తాత్వికతను అద్దడం కొత్తేమి కాదు. ఆ తాత్వికతను ప్రకటించడంలో కవి చూపిన సృజన ఏమిటీ? వాటికి అతను ఇస్తున్న ఆకరాలు ఏమిటి? అనేది ఈ కవితా సంపుటిని నిలబెడుతుంది.

"నేను సూఫీనవుతున్నాను/ హృదయాన్ని కన్నులుగా చూస్తున్నాను/ భ్రమలెప్పుడూ నా దృశ్యాలు కావడం లేదు/ నేను నిశ్చింతగా సాగిపోతున్నాను/ లోకం జోలెలోకి నన్ను/ దుఃఖం కాల్చని ఉపాయంగా ఇస్తున్నాను"... ఇక్కడ సాక్ష్యంగా ఉన్న ఈ ఆరు వాక్యాలు, ఈ కవి చూస్తున్న మనకు చూపుతున్న, వాగ్దానం చేస్తున్న తన ప్రస్తుత స్థానం. అయితే ఇలాంటి స్ఫూర్తిని అతను ఎక్కడి నుంచి పొంది ఉంటాడు? అనే ప్రశ్న వేసుకుంటే ఎప్పుడూ ప్రయాణించమని చెప్పే నది, ఆకలి తీర్చుకోవడానికి గూడు వదిలి భూగోళాన్ని గాల్లోనుండి అన్వేషించే పక్షి, సముద్రాల్లో విశ్రాంత గదుల్లేని చేప, కన్నీటి యుద్ధంలో గెలిచే ఉపాయం చెప్పే ఒక వాక్యం, ఎప్పుడు ముగిసిపోని ప్రయాణం చేసే జీవితం ఇతరుల గుండెల్లో నిలిపిన జ్ఞాపకాలు ఇవ్వన్నీ ఈ కవికి స్ఫూర్తి.

నీడ బొమ్మల్లో తోలుబొమ్మలాట చూడటం, చెట్టు బొమ్మ గీస్తున్నప్పుడు నీడ చిత్రం గీయడం, ఎవరి నీడ వారికే ఉండాలని, ఒకరి నీడలా మనం మారకూడదని, ఒరిజినాలిటీ అంటే మన నీడను మనమే అణువణువు పూరించుకోవాలని నీడ తాత్వికతను తెలిపాడు. కవికి దర్శనం ఒకటి ఉంటుంది. "మెట్టా"లో దర్శన సౌభాగ్యం బాగుంది. మనం రోజు చూసే వస్తువులు, లేదా అంతకుముందే కవిత్వం అయినా వస్తువుల గురించి మెట్ట కొన్ని కవితలు రాశాడు. అయినప్పటికీ దర్శనంలో ఉన్న విభిన్నత కారణంగా అవి కొత్తగా ఉన్నాయి. ఈ దర్శనం కేవలం ప్రదర్శనమైతే కవిత కూలిపోతుంది. ఆ దర్శన గుణం ఈ కవిలో అడుగడుగునా మనల్ని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 'రాళ్లు' శీర్షికతో రాసిన కవిత ఇందుకు చక్కని ఉదాహరణ. అసలు నాగరికత మొదలైంది రాయి రాయి రాసుకున్నప్పుడే అని మొదలుపెడతాడు. రాతి గుహలోనే కళలకు ప్రసవం జరిగిందని అంటాడు. అలా మొదలైన రాళ్లు అనే కవిత జీవితంలోని అనేక పార్శ్వాలను తడుముతుంది. చీమలు, గాయం చుట్టూ, మార్మికం ఇలా అనేక కవితల్లో కవి చేసిన దర్శనం మనకు కొత్తగా అనిపిస్తుంది. సాధారణవైపు నుంచి కాక అసాధారణ వైపుగా కవితల్ని నిర్వహిస్తున్నాడు.



అకారణంగా అనవసరంగా జైలు శిక్ష అనుభవిస్తున్న మానవ హక్కుల కార్యకర్తల గురించి, అక్రమ అరెస్టుల నేపథ్యంలో రాసిన కవిత జైలుగీతం. అయితే ఎక్కడాఎవరు పేర్లు ఉండవు. కానీ కవిత చదువుతున్నంతసేపు వాళ్లే మనకు గుర్తుకొస్తుంటారు. దోషులందరూ జైల్లోనే ఉండాలని, అలా అయితే లోకమే పెద్దజైలని, ఎందుకంటే దోషులు ఎక్కువగా బయటే ఉన్నారని అంటాడు.

"కేడీలకు బేడీలు వేయాల్సి వస్తే ,ఆత్మను మోసగించుకునే ప్రతొకడూ కేడినే/ వాళ్ళ కారాగారం పేరు పశ్చాత్తాపమే/ కాల సాక్ష్యాన్ని ఎవరు చెరిపేయగలరు/ చట్టాల ముందు కన్నా ఒక్క కాలం ముందు/ దొంగలందరూ దొంగలే నేరగాళ్లందరూ నేరగాళ్లే" అనడం ద్వారా పాలకులు, అధికారులు లోపలకి చూసుకోవాల్సిన అవసరం గురించి చెప్పాడు. బహుజన జీవితాలను, బహుళ తాత్విక దృక్పథాన్ని కవి ఆవిష్కరించడం ఇందులో మరో కోణంగా కనిపిస్తుంది. పల్లె జీవితం తెలిసినవాడు. బహుజన బతుకుల్లో మెలిగినవాడు, స్వయంగా వృత్తి అనుభవాలు, వ్యథలు వున్నవాడు. బహుజన కులాల సంగమాన్ని కోరుకుంటున్నాడు. రాజ్యాధికారం వైపు బహుజనుల్ని అప్డేట్ కమ్మని పిలుపునిస్తున్నాడు. మనకు బాగా తెలిసిన పదాల్లోని ఒక్క అక్షరాన్ని తీసేసి, మరో కొత్త అక్షరాన్ని పెట్టడం ద్వారా ఓ కొత్త అర్థాన్ని స్ఫురింప చేసే టెక్నిక్ కూడా ఇతనిలో బలంగా ఉంది. అలాంటిదే బతుకమ్మల్ని ఉతుకమ్మలు చేయడం. తన సొంత జీవిత సౌందర్యాన్ని అద్భుతంగా చిత్రీకరించిన కవిత ఉతుకమ్మలు.

కుమ్మరి కుంటలోనుంచీ, గీత కత్తి చివర్ల నుంచి, ఉప్పరి గోతుల నుంచి, కంసాలి కుంపటి వెలుగుల నుంచి, చిత్రిక పట్టే వడ్రంగి చేతుల నుంచి, వాక్యాలను తెచ్చుకొని ఊరు ఊరంతా బహుజనల పునాది మీద నిలబడిన నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటాడు. పొట్టకూటికి కూడా మిగలరని వృత్తులన్నీ ఏకమై **"ఒకరు ఒకరుగా మిగిలిపోవడమే తీసివేత/ఒకరు ఇంకొకరుగా మారిపోవడమే కూడిక"** అంటూ బహు జనాన్ని ఏకమవుదామంటున్నాడు. శ్రమ పాటల్లో ఉండే చెమట చరణాలను చెవి ఒగ్గి వినలంటాడు. యుద్ధాల గురించి చెబుతూ అక్కడ కూడా బహుజన పనిముట్లను చక్కగా వాడుకున్నాడు. ముగింపు వాక్యాలలో... **"రక్త సముద్రంలో దొరికిన అమృతం/ కళింగ ప్రదేశం/ అక్కడ ఖడ్గాల్లోంచి కరుణపుట్టింది/ అక్కడ పనిముట్టు/ హృదయాన్ని కొత్తవేకువగా మార్చేసింది/ నాకు దొరికిన పనిముట్టు కలం/ దాంతో నేను నిత్యం/ ప్రేమ మనిషి బొమ్మ చెక్కుతున్నాను"** అనడం ద్వారా తన మార్గమేంటో కవి తెలుపుతున్నాడు. జీవితం జీవిస్తున్న వాళ్ల జీవితం మీద ప్రేమ ఉన్న వాళ్ళు మాత్రమే ఇలాంటి వాక్యాలు ఇవ్వగలరు.

"జీవిత సంద్రపు అల్లకల్లోలంలోంచి/ భద్రంగా ఆవల తీరానికి చేర్చే లైట్ హౌస్/ ఎప్పుడూ, ఎప్పటికీ కవిత్వమే/ సమాధి అయిన తర్వాత/ జీవితాన్ని హైకు సీతాకోకచిలుకలై/ ఈ నేలకు వినిపించేది కవిత్వమే"... కవిత్వాన్ని ఆరని దీపంగా భావిస్తూ, నిత్యం కవితమై మనల్ని పలకరించే మెట్టా 24 గంటలు కవిత్వంగా బతుకుతున్నాడు. మనిషిని ప్రకృతికమంటున్నాడు. మనిషిని పసిబిడ్డ కావాలంటున్నాడు. మనిషిలో ఉన్న సాంస్కృతిక సమైక్యతను కోరుకుంటున్నాడు. మనిషి ఒక నిరాడంబర జీవితం గడుపుతూ, జీవిత రహస్యాలను తెలుసుకుంటూ ఆనందంగా బతకాలని, ఆత్మను శుభ్రం చేసుకోవాల్సిన అవసరాన్ని గురించి సూఫీగా పాడుతున్నాడు. విశాలమైన ఛాతీతో తలెత్తుకునే విశ్వమానవుణ్ణి స్వప్నిస్తున్నాడు.


"ఎవరి అస్తిత్వాన్ని వాళ్లే బలంగా నోళ్లేత్తుతారు/ కండగలిగిన వారందరూ యుద్ధం చేయలేరు/ చీమలు కూడా ఒకసారి వాటి కొండేల మీద నిలబడి/ విజయదుందుభి మోగించగలవు".

చీకటి పూట చీకటేకాదు పాలపుంతలు ఉంటాయి. ఇలాంటి వాక్యాలు అతను జీవితాన్ని ఎలా చూస్తున్నాడో, మనము ఎలా చూడాలో తెలుపుతాయి. స్త్రీనాన్న, వాగు, తెల్లంగీ మా కల, యుద్ధమూ-పిల్లలు చాలా మంచి కవితలు. మెట్టా వాక్యం సాధారణంగా ఉంటూనే మెలిపెడుతుంది. ఇప్పుడు తాత్వికత కూడా యాడ్ ఐయింది. నేను కొన్ని సూఫీ సమయాలు, తన గత కవిత సంపుటికన్నా పరిణతితో సాగింది. ఊహలు బాగున్నాయి. మెట్టా ఒక కవిత్వపు చలివేంద్రం. అయితే ప్రతి విషయాన్ని కవిత్వం చేయడంలో కూడా కొంత తడబాటు ఉంటుంది. తన కవిత ద్వారా తనకు తెలిసిన విషయం అంతా చెప్పేయాలని తపన కూడా ఉంది. మూడు నాలుగు వాక్యాలతో రాసిన చిట్టికవనాలు, పాపాయి లోకాలు, ప్రపంచకాలు ఇవి కూడా కవితా సంపుటి స్థాయిని పెంచాయి. సాంద్రవాక్యాలు, మనసుపెట్టెలో దాచుకోదగ్గ వాక్యాలున్నాయి. ఇప్పుడు మెట్టా సూఫీ సమయాలు, నా కవిత్వసమయాలుగా మారిపోయాయి. విశ్వమంత కవికన్ను మెట్టాకు నిండుగా అభినందనలు.



- డా॥ సుంకర గోపాల్,
9492638547

క్షుద్బాధ



వర్తమాన చరిత్ర అంచులపై
వికటాట్టహాసం చేస్తున్న మతోన్మాదం
అంతర్గత ద్వేషంతో అధికార క్రౌర్యం
మృత్యు భేరీలు మోగిస్తుంటే
ఆశల్ని ఆకాంక్షల్ని కర్కశంగా
నేల రాస్తూ రక్త చరిత్రను
లిఖిస్తున్న యుద్ధోన్మాదం
బతుకే నరకమై క్షణమొక యుగమై
గుండెల్ని మెలిపెట్టే దుర్భర వేదన
సాయుధ ఘర్షణల నరమేధానికి
గాలిలో దీపమైన ప్రాణాలు
కుటిల నాయకత్వం అగ్గిని రాజేస్తూ
పంతాల పట్టింపుల్లో విశ్రమించని
మతోన్మాద అస్తిత్వ నిరూపణకు
రోజుకో ఆత్మఘోష
నిప్పుల గుండంలో దేశాల దాడుల ధమనకాండకు
ఆకలిమంటల చితిమంటలు యుద్ధ జ్వాలలై
ఎగుస్తుంటే
నిర్వాసితులై నిస్సహాయులుగా
ఆకులు తిని కడుపు నింపుకుంటున్న దైన్యం
క్షుద్బాధను తట్టుకోలేని నడిచే
జీవచ్ఛాలైన వృద్ధులు
ముక్కు పచ్చలారని పసిపిల్లల
హాహాకారాల ఆర్త నాదాలు
మూగజీవుల మూగరోధనలతో
పోరాడుతున్న జీవనకాంక్షలు
దారుణ దృశ్యాల్ని ఘోషిస్తుంటే
మృత్యు ఘాతంలో పీనుగుల కుప్పలు
ఓ కాలమా ఈ యుద్ధం
ఆత్మహననమా విస్ఫోటమా జాతిహననమా
భవిష్యత్ పురోగమనానికి దారేది
మృత్యు భేరీలు మోగిస్తున్న
రాజ్య కాంక్ష ఇప్పట్లో చల్లారేనా
విశ్వ మానవాళి హితవును కాంక్షించి
యుద్ధం విరమించి
సుస్థిర శాంతి సౌభాగ్యాలకు బాటలు వేసేనా

- సునీత నెల్లుట్ల, 7989460657

దర్వాజ పేజీపై మీ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను, రచనలను darwajapage@gmail.com కు పంపించగలరు. చిరునామా : దర్వాజ, నవతెలంగాణ, ప్లాట్‌నెం. 21/1, అజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500020

బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే..

- హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం
- ప్రజలను మభ్యపెట్టి.. మోసం చేయడమే వారి నైజం: మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు



నవతెలంగాణ-జహీరాబాద్

హామీల అమలులో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని, దొందూ దొందే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టడం.. ఎన్నికల అనంతరం ప్రజలను నట్టేట ముంచడమే కాంగ్రెస్, బీజేపీ నైజమన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి.. సామాన్యుల నడ్డి విరించిందన్నారు. యువతకు 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. జహీరాబాద్ ఎంపీ స్థానం ఓడినంత మాత్రాన ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం పోదని.. గల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం పోదని.. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే హామీల అమలుకు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. రాష్ట్రం నుంచి వేలకోట్లలో పన్నులు వసూలు చేసిన బీజేపీ ప్రభుత్వం.. ఇచ్చేటప్పుడు మాత్రం మూలుక్కుంటూ ఇవ్వడంతో అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలుపరచాలన్నారు. కేంద్రంలో బీజేపీ పదేండ్ల పాలనపై, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 4 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డీఏలు పెండింగ్ ఉన్నాయని.. వాటన్నింటినీ కూడా వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇటీవలే 8 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అయ్యాయని.. వారి స్థానంలో నూతన రిక్రూట్‌మెంట్ చేయాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభిస్తామన్నారు. అలాగే, హామీల అమలుపై ఎక్కడ చర్చ పెట్టినా తాను సిద్ధమని, స్థలాన్ని కూడా వారే ప్రకటించాలని, ఈ చర్చకు ముఖ్యమంత్రి వస్తారా.. ఎవరొస్తారు అంటూ ప్రశ్నలు సంధించారు. ఈ నెల 16న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే కేసీఆర్ సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మహమ్మద్ తంజీం, గుండప్ప యాదవ్, షేక్ ఫరీద్, నామ రవి కిరణ్‌తో పాటు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్‌పై డివైడర్‌ను ఢీ కొట్టిన కారు

- ఇద్దరు యువకులు మృతి
- ముగ్గురికి తీవ్ర గాయాలు

అతివేగమే ప్రమాదానికి కారణం

నవతెలంగాణ-రాజేంద్రనగర్

హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై అతి వేగంగా వచ్చిన కారును డివైడర్‌ను ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటప రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వెళ్తున్న కారు హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్‌పై డివైడర్‌ను ఢీ కొట్టి నాలుగు పల్టీలు కొట్టింది. ఆ సమయంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్ర గాయాలపాలైన ముగ్గురిని సమీపంలోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలంలో మృతి చెందిన గౌతం(26), ఆనంద్(28) మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కారు అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని, అలాగే, కారులో ఉన్న యువకులు మద్యం మత్తులో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మజ్లిస్ ఆగడాలను అడ్డుకుందాం

- పాతబస్తీలో సమస్యలపై పోరాడేది బీజేపీయే : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



హైదరాబాద్: పాతబస్తీలో మజ్లిస్ అగడాలకు వ్యతిరేకంగా పోరాడేది బీజేపీయేనని ఆపార్టీరాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కాచిగూడ మాజీ కార్పొరేటర్ఎక్కాల చైతన్య కన్నా తన అనుచరులతో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగాబర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ పార్లమెంట్ లో బీజేపీ గెలువబోతుందన్న భయం పట్టుకున్న మజ్లిస్ పార్టీ అధినేత అసుద్దీన్ ఓవైసీ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారని అన్నారు.

మజ్లిస్ పార్టీకి సిద్ధాంతాలు, నియమాలు అంటూ ఏవీ ఉండవని, అధికారంలో ఉన్న పార్టీకి మద్దతు తెలుపుతూ తమ గుండాగిరిని, అవినీతి అక్రమాలను కొనసాగిస్తుందన్నారు.

కార్యక్రమంలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లాఅధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతంరావు, పిఎల్ శ్రీనివాస్, ఎక్కాల కన్నాసి. నందకిషోర్ యాదవ్, ఎక్కాల నందు, ఎ. అజయ్ కుమార్, వనం రమేష్, రాజశేఖర్ రెడ్డి,ఎ.సూర్యప్రకాష్ సింగ్, అరవింద్, కృష్ణ కుమార్, శీర్సాగర్, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ వార్.....మిస్ ఫైర్!



వైరలవ్వాలి..బద్నాం చేయాలి

- గోరంతలు కొండతలుగా చిత్రీకరణ
- అభ్యర్థులు సైతం వార్ రూమ్‌లు తెరుస్తున్న వైనం
- పలుకుబడి ఉన్న యూట్యూబర్లు, గ్రూప్ అడ్మిన్ల కోసం వెతుకులాట



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో సోషల్ మీడియా వేదికగా పొలిటికల్ వార్ అదుపు తప్పుతోంది. ఎదుటి వారి మాటలు, ప్రచారాలు, తప్పొప్పులను పట్టేసి వాటికి మసాలాలు జోడించి కొందరు యూట్యూబర్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు. గొరంతల్ని కొండంతలుగా చిత్రీకరిస్తూ... ప్రత్యర్థి పార్టీలు, అభ్యర్థులపై ఏహ్యభావం, తమ వారిపై సానుకూల దక్పథం కలిగేలా సినిమా దశ్యాలను, ఫొటోలను జోడించి ఊదర గొడుతున్నారు. ఇందు కోసం పార్టీలతో పాటు అభ్యర్థులు సైతం వార్ రూంలను తెరుస్తున్నారు. పలుకుబడి ఉన్న యూ ట్యూబర్లు, గ్రూప్ అడ్మిన్లతో ఒప్పందాలు చేసుకుంటున్నారు.లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ స్థాయిలోనే కాకుండా, అభ్యర్థులు సైతం వార్ రూంలను తెరుస్తున్నారు. వార్తా పత్రికలు, టీవీ చానళ్లలో ప్రసారానికి వీలులేని బూతులు, వివాదాస్పద వ్యాఖ్యలను సామాజిక మాధ్యమాల్లో యథేచ్ఛగా పోస్ట్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఏర్పడ్డ కరువుపై ఆన్‌లైన్ సాక్షిగా రచ్చ జరుగుతోంది. కాలం తెచ్చిన కరువని కాంగ్రెస్ అంటుంటే, ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువని బీఆర్ఎస్ ఏకి పారేస్తోంది. పంటల సాగు, నీటి ఎద్దడి, కరవు, రైతు ఆత్మహత్యలు, తాగునీటి సమస్యలు, ఎండిపోయిన జలాశయాలు, వర్షాభావం తదితర సమాచారం, చిత్రాలు, వీడియోలను పోస్టు చేసి ప్రత్యర్థులకు ఊపిరిసలపకుండా చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య సోషల్ మీడియా వేదికగా ప్రచారం పీక్ స్టేజికి చేరుకుంది. మాటల తూటాలు, విమర్శల బాణాలు, బూతుపురాణాలు జోరందుకుం టున్నాయి. గతేడాది చివర్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రచారం తీరు తారస్థాయికి చేరినా.. వ్యాఖ్యల తీవ్రత ఇప్పటిలా లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. కోర్టు కేసులు, అరెస్టులకు సంబంధించి పలు చిత్రాలు, వ్యాఖ్యలను కొన్ని పార్టీల నాయకులు యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ఉన్న అభ్యర్థులు అంది వచ్చిన ఏ ఒక్క అవకాశాన్ని వదులు కోవడం లేదు. ఫలితంగా తెలంగాణలో ఎన్నికల ప్రచారం క్షేత్రస్థాయిలో కంటే సోషల్ మీడియా వేదికగానే ఎక్కువగా యుద్ధ రంగాన్ని తలపిస్తోంది.

యూట్యూబ్ ఛానళ్లకు పెరిగిన గిరాకీ

సోషల్ మీడియా వేదికగా యూట్యూబ్, వాట్సాప్,ఎక్స్(ట్విట్టర్),ఇన్‌స్టాగ్రామ్,టెలిగ్రామ్ తదిత ర సామాజిక మాధ్యమాల్లో ప్రచారానికి స్పందన ఎక్కు వగా ఉండటంతో పార్టీలు, అభ్యర్థులు వాటిపై ఆధార పడుతున్నారు.ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉన్న గ్రూపులు,యూట్యూబ్ వార్తా ఛానళ్లకు గిరాకీ పెరిగింది. గత ఎన్నికల్లో కేటీఆర్, రేవంత్‌రెడ్డి తదితర ముఖ్యనేతలు ప్రత్యేక ఇంటర్వ్యూలకు ప్రాధాన్యం ఇచ్చారు. బీజేపీ,కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సొంతంగా వార్‌రూంలు ఏర్పాటు చేసుకొని ప్రచారం చేస్తుండటం తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్, పొలిటికల్ కార్యక్రమాల ను ప్రసారం చేసే యూట్యూబ్ ఛానళ్లకు పెద్ద మొత్తాలు ఇచ్చి ఒప్పందాలు చేసుకుం టున్నాయి. వాట్సప్, ఇన్‌స్టా, సిగ్నల్ వంటి సామాజిక యాప్‌లలో ఎక్కువ మంది సభ్యులు ఉన్న గ్రూపుల అడ్మిన్లను కూడా తికిపట్టుకుంటున్నారు.

శాసనసభ ఎన్నికల్లో సహకరించిన వారితోపాటు కొత్తవారి కోసం అన్వేషి స్తున్నారు.ప్రసారం చేయాల్సిన కంటెంట్‌ను పార్టీలు, నాయకులే రూపొందించి ఇస్తున్నారు.తాము కోరుకు న్న సమయంలో వాటిని యూట్యూబర్లు,గ్రూప్‌ల అడ్మిన్లు వారి సామాజిక మాధ్యమాలలో పోస్టు చేయా లని సూచిస్తున్నారు. అవకాశం ఉన్న ప్రతి అంశాన్ని వదిలి పెట్టకుండా సోషల్ మీడియా వేదికగా అభ్యర్థు లు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

టెన్షన్..టెన్షన్

టెల్అవీవ్: సిరియాలోని తమ దౌత్య కార్యాలయంలో ఇద్దరు జనరల్స్‌తో సహా ఏడుగురు సైనిక అధికారులను హతమార్చిన యూదు రాజ్యం దాడికి ప్రతీకారంగా ఇరాన్ డజన్ల కొద్దీ క్షిపణులు, కమికేజ్ డ్రోన్లతో ఆదివారం తెల్లవారు జామున దాడులు చేసింది. టెల్ అవీవ్, పశ్చిమ జెరూసలెం సహా ఇజ్రాయిల్ అంతటా పేలుళ్ల శబ్దాలు, వైమానిక దాడుల సైరన్లు వినిపించాయని వార్తా సంస్థలు తెలిపాయి. ఇజ్రాయిల్ రక్షణ బలగాల ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియర్ హగారియా ఈ విషయాన్ని ఆదివారం నాడిక్కడ మీడియాకు వివరించారు.

ఇరాన్ ప్రయోగించిన 300కిపైగా క్షిపణులు, డ్రోన్లలో 99 శాతం వరకు లక్ష్యాన్ని చేరుకోక ముందే తాము కూల్చేశామని అన్నారు. డమాస్కస్‌లోని తమ కార్యాలయంపై ఈ నెల1న ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడికి వన్ టైమ్ పనిష్మెంట్ పూర్తి చేశామని ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖొమేనీ వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ మరోసారి ఇటువంటి తప్పు చేయకుండా ఉండేందుకు ఇదొక హెచ్చరిక అని ఆయన అన్నారు. ఈ దాడిపై ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు ఎక్స్‌లో (పూర్వ ట్విట్టర్‌లో) స్పందిస్తూ ఇరాన్ దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టామని అన్నారు. ఇరాన్ చర్యకు ప్రతీకారం పేరుతో ఇజ్రాయిల్ దాడి చేసిన పక్షంలో దానికి తన మద్దతు ఉండబోదని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నెతన్యాహుకు స్పష్టంగా తెలియజేసినట్లు పేరు తెలపడానికి ఇష్టపడని వైట్ హౌస్ అధికారి ఒకరు ఆదివారం తెలిపారు. దెబ్బకు దెబ్బ అనే రీతిలో వ్యవహరిస్తే, అది ప్రాంతీయ యుద్ధానికి దారితీసే ప్రమాదముందని, దాని పర్యవసానాలు చాలా భయంకరంగా ఉండే అవకాశముందని అమెరికా ఆందోళన చెందుతున్నది. దీనికి సమ్మయంతో దౌత్యపరమైన గట్టి రియాక్షన్ ఇద్దామని బైడెన్ నెతన్యాహుతో అన్నట్లు వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి. ఇందుకోసం దీనిపై జి-7 అత్యవసర సమావేశాన్ని నిర్వహించనున్నట్లు బైడెన్ తెలిపారు.

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం జరిపి ఇరాన్ చర్యను ఖండించాలని ఇజ్రాయిల్ డిమాండ్ చేసింది. సిరియాలోని ఇరాన్ కాన్సులేట్‌పై కార్యాలయంపై ఇజ్రాయిల్ దాడిని ఖండించడానికి ఇష్టపడని అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఇతర పశ్చిమ దేశాలు ఇరాన్ ప్రతీకార దాడిని మాత్రం వెంటనే ఖండించాయి. చైనా, రష్యా ఆచితూచి స్పందించాయి. ఇరు పక్షాలు సంయమనం పాటించాలని చైనా కోరింది. ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియా గుటెరస్ ఇరాన్ దాడిని ఖండించారు. మరో యుద్ధాన్ని భరించగలిగే స్థితిలో ప్రపంచం ఇప్పుడు లేదని, ఘర్షణలకు వెంటనే స్వస్తి పలకాలని ఆయన కోరారు.

ప్రశ్నార్థకంగా మారిన భారతీయుల భద్రత?

ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఘర్షణ మరింత విస్తరించిన పక్షంలో అది ప్రాంతీయ యుద్ధానికి దారి తీసే ప్రమాదముండడంతో ఇజ్రాయిల్‌లోని భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. శనివారం ఇరాన్ రివల్యూషనరీ గార్డులు ఇజ్రాయిలీ సరుకుల రవాణా నౌకను హర్ముజ్ జలసంధిలో స్వాధీనం చేసుకున్న ఘటనలో 17 మంది భారతీయులు బందీలుగా ఉన్నారు. వారి విడుదలకు భారత విదేశాంగ శాఖ దౌత్య పరమైన మార్గాల గుండా చేస్తున్న యత్నాలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. తాజా పరిణామం తరువాత పెరుగుతున్న యుద్ధ భయం నేపథ్యంలో ఇజ్రాయిల్‌లో భారతీయుల భద్రతపై ఆనుమానాలు తలెత్తుతున్నాయి. ఇజ్రాయిల్ రాయబార కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని విదేశాంగ శాఖ సూచించింది.

సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం చేసిన కృషి మరువలేనిదని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. అణగారిన వర్గాలకు రిజర్వేషన్లను కల్పించి సమసమాజ స్థాపనకు కృషి చేశారని కొనియాడారు. హైదరాబాద్‌లోని తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ అనుసరించిన మార్గం నేటికీ ఆదర్శనీయంగా ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సామ్ కోషి అన్నారు. ప్రపంచంలో పలు దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకున్నప్పుడు అంబేద్కర్ ఏర్పాటు చేసిన ఆర్‌బీఐ, ఫైనాన్స్ కమిషన్ లాంటివి మార్గదర్శకమయ్యాయన్నారు.

జస్టిస్ గిరిజా ప్రియదర్శిని, జస్టిస్ నగేశ్ భీమపాక ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మెన్ ఏ.నరసింహారెడ్డి, హెచ్‌సీఏఏ అధ్యక్షులు అయ్యాడపు రవీందర్‌రెడ్డి, ఏఎస్‌జీ నరసింహ శర్మ డీఎస్‌జీ గాడి ప్రవీణ్‌కుమార్, పీపీ నాగేశ్వర్‌రావు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు సునీల్‌గౌడ్, మాజీ ఏజీ బీఎస్ ప్రసాద్, హెచ్‌సీఏఏ ఉపాధ్యక్షురాలు ఏ.దీప్తి, కార్యదర్శులు ఉప్పల శాంతిభూషణ్‌రావు, సంజీవ్ జిల్లెల, జాయింట్ సెక్రటరీ వాసిరెడ్డి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

రాముడి పేర బీజేపీ ఓట్ల రాజకీయం

- పదేండ్లలో ప్రజలకు బీజేపీ చేసిందేమీ లేదు: బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- పార్లమెంట్ ఎన్నికలపై నోవాటెల్ హొటల్‌లో సమీక్ష
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హాజరు



నవతెలంగాణ-శంషాబాద్

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో దేశంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, రాముడి పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం చేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని నోవాటెల్ హొటల్‌లో కాంగ్రెస్ కీలక నేతలతో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఇంకా ఖరారు చేయని ఎంపీ సీట్లు, బీజేపీ, బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో ఎదుర్కొనే అంశాలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. గత ఎన్నికల్లో బీజేపీ పుల్వామా ఘటనను ఆధారం చేసుకుని అధికారంలోకి వచ్చినట్టు స్వయంగా ఆ పార్టీ నేతలు ప్రకటించారని గుర్తుచేశారు. ప్రస్తుత ఎన్నికల్లో రాముని పేరుతో ఓట్ల రాజకీయాలకు తెరలేపిందని, అయోధ్య రామాలయం నిర్మాణం పూర్తి కాకముందే బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన చేశారని తెలిపారు. అక్కడ సౌకర్యాలు కల్పించకుండా మూడు కిలోమీటర్ల మేర ప్రజలను నడిపించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మోడీకి తాను చేసిన అభివృద్ధి గురించి చెప్పుకునే పరిస్థితి లేదని, అందుకే ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు రాముడిని రాజకీయాల్లోకి లాగుతున్నారని అన్నారు. రాముడి పట్ల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి విభేదాలు లేవని, కానీ ప్రజలకు కావాల్సిన విద్యా వైద్యానికి వాళ్లు చేసిన మేలు ఏందో చెప్పాలని అన్నారు. రైతు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మతతత్వ రాజకీయాలను పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా దేశంలో ఐదు గ్యారంటీలు అమలు చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకునే చర్యల గురించి సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు. సమావేశంలో కీలక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి రాజకీయ సమర్థుడు

- బీజేపీలోకి వస్తే ఫ్రెండ్‌గా స్వాగతిస్తా
- కాంగ్రెస్‌లోనే ఉంటే అసమర్థుడైపోతాడు
- పార్టీలో ఫస్ట్‌ప్లేస్ ఇస్తారా? లేదా? అనేది పెద్దల ఇష్టం : చిట్‌చాట్‌లో బీజేపీ ఎంపీ డి.అర్వింద్‌కుమార్ హాట్ కామెంట్స్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలు మారినా ఒక్కో మెట్టు ఎక్కుతూ రాజకీయంగా ఎదిగిన సమర్థుడని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదనీ, ఇంకా 15 ఏండ్ల రాజకీయ జీవితమున్న ఆయన ఆ పార్టీలో ఉంటే అసమర్థుడైపోతాడని అన్నారు. ఆయన బీజేపీలోకి వస్తే ఒక ఫ్రెండ్‌గా స్వాగతిస్తానని చెప్పారు. తమ పార్టీలోకొస్తే ఫస్ట్ ప్లేస్ ఇస్తారా? లేదా? అనేది పార్టీ పెద్దల చేతుల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈసారి కవిత బరిలో లేకపోవడంతో నిజామాబాద్‌లో లిక్కర్ ఫ్రీ ఎన్నికలు జరుగుతాయంటూ వ్యాఖ్యానించారు. ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు చెందిన ఇద్దరు కాంగ్రెస్ పెద్దలు రైతు బంధు డబ్బులను తమ కోసం తరలించుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలపై క్లారిటీ లేదనీ, రేవంత్‌రెడ్డి చేద్దామన్నా అక్కడ బడ్జెట్ లేదని చెప్పారు. బీఆర్ఎస్ లాగానే.. కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను పచ్చిగా మోసం చేసిందని విమర్శించారు. వడ్లను రైతులెవ్వరూ అమ్ముకోవద్దనీ, తాను వచ్చాక రూ.500 బోనస్ ఇస్తానని రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. రైతులకు బోనస్ ఇవ్వడానికి ఇంకా డిసెంబర్ 9 రాలేదా? అని ప్రశ్నించారు. వరి ధాన్యాన్ని కూడా సరిగా కొనడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలతో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదనీ, పనికిమాలినోళ్లకు టికెట్లు ఇచ్చారని దెప్పిపొడిచారు. దేశంలో కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా దాటవన్నారు. ట్యాపింగ్ విషయంలో తప్పు చేస్తే జైళ్లో వేయాలిగానీ రోజుకోఅంశంపై మాట్లాడటమేంటని ప్రశ్నించారు. ఆప్‌కీ అదాలత్‌ను రెండు దశాబ్దాలుగా చూస్తున్నాననీ, రేవంత్‌రెడ్డి షో బాలీవుడ్ కమెడీయన్ రాజ్‌పాల్ యాదవ్ షోలాగా అనిపించిందని ఎద్దేవా చేశారు. సుపారీ గురించి అడగ్గా...పొద్దున ఒక ల్యాండ్ గురించి మాట్లాడి సాయంత్రం సెటిల్‌మెంట్ చేసుకోవడమే సుపారీనా? అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అలాంటి సెటిల్‌మెంట్లు రేవంత్‌రెడ్డికి బాగా తెలుసునని చెప్పారు. భవిష్యత్తు లేని కాంగ్రెస్‌లోకి తాను పోతానని కేటీఆర్‌కు ఎలా అనిపించిందోనన్నారు. ఏం చెప్పాలో అర్థంకాక నిజామాబాద్‌లో జీవన్‌రెడ్డి ఆజాదీ అంటూ తిరుగుతున్నాడని విమర్శించారు.

బీజేపీకి రెండు సీట్లు మాత్రమే వస్తాయని రేవంత్‌రెడ్డి చెప్పకుంటే ఆయన జాబ్ పోతుందనీ, అందుకే అలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బిడ్డ దగ్గరకు ఈడీ వచ్చిందని.. ప్రతి దగ్గరికీ ఈడి పోదని అన్నారు. తాను పసుపు మార్కెట్ పెంచితే.. పదేండ్లలో మీరు డ్రగ్స్ మార్కెట్ పెంచారా? అంటూ కేటీఆర్‌కు చురకలు అంటించారు. దేశవ్యాప్తంగా మూతపడిన 66 షుగర్ ఫ్యాక్టరీలను బీజేపీ తెరిపించిందనీ, అవన్నీ లాభాల్లో ఉన్నాయని చెప్పారు. కేసీఆర్‌కు బిడ్డమీద ఉన్న ప్రేమ నిజాం షుగర్ ఫ్యాక్టరీపై ఉంటే అది ఎప్పుడో తెరుచుకునేదన్నారు.

ఎక్స్ యూజర్లకు ఎలాన్ మస్క్ షాక్..

- భారత్‌లో 2 లక్షలకుపైగా ఖాతాలు బ్యాన్



న్యూఢిల్లీ: దేశంలో ఎక్స్ యూజర్లకు ఎలాన్ మస్క్ షాకిచ్చారు. భారత్‌లోని 2 లక్షల మందికిపైగా ఖాతాదారుల అకౌంట్లను 'ఎక్స్ కార్ప్' బ్లాక్ చేసింది. పిల్లలపై లైంగిక దాడులు, అశ్లీలత, ఉద్రిక్తతలను ప్రోత్సహించే కంటెంట్ కట్టడిలో భాగంగా మార్చి నెలలో ఏకంగా 2,12,627 ఖాతాలపై నిషేధం విధించినట్టు ప్రకటించింది. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 25 వరకు భారతీయ సైబర్‌స్పేస్‌లో ఉగ్రవాదాన్ని ప్రచారం చేసినందుకుగాను 1,235 ఖాతాలను తొలగించినట్టు తెలిపింది. కొత్త ఐటీ నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నట్టు తన నెలవారీ నివేదికలో పేర్కొంది.మొత్తంగా ఈ రిపోర్టింగ్ సైకిల్‌లో దేశవ్యాప్తంగా 2,13,862 ఖాతాలపై నిషేధం విధించినట్లు తెలిపింది. భారతీయ వినియోగదారుల నుంచి 5,158 ఫిర్యాదులు అందాయని, తమ గ్రీవెన్స్ రెడ్రెసల్ మెకానిజం ద్వారా వాటిని పరిష్కరించామని వెల్లడించింది. వాటిలో ఎక్కువగా నిషేధాన్ని తప్పించుకోవడం (3,074), అడల్ట్ కంటెంట్ (953), విద్వేశాన్ని రెచ్చగొట్టడం (412), వేధింపులకు (359) సంబంధించినవి ఉన్నాయని తెలిపింది. కాగా, జనవరి 26 నుంచి ఫిబ్రవరి 25 వరకు ముగిసిన నెలలో 5,06,173 మంది ఖాతాలను ఎక్స్ నిషేధించిన విషయం తెలిసిందే.

హామీలు ఘనం..ఆచరణ శూన్యం

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరాలుగా ఈ పథకంలో కోత పెడుతున్నారు. బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ పథకానికి 2022-23లో రూ.1,500 కోట్లు కేటాయించగా అది 2023-24, 2024-25లో దారుణంగా రూ.0.01 కోట్లకు తగ్గిపోయింది.

ప్రతి రోజూ 30 ఆత్మహత్యలు

2023-24 ఖరీఫ్ సీజన్‌కు ప్రకటించిన కనీస మద్దతు ధర సహేతుకంగా కానీ, గిట్టుబాటు అయ్యేలా కానీ లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం మాట అటుంచి పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, సహేతుకంగా లేని ఎంఎస్‌పీ...వెరసి చిన్న, సన్నకారు రైతులను, మధ్య తరగతి రైతులను, కౌలుదారులను రుణాల ఊబిలోకి నెట్టేశాయి. ఇక మోడీ ప్రభుత్వం చేస్తున్న మరో వాదన ఏమిటంటే 2013లో అప్పుల భారంతో అల్లాడుతున్న రైతులు 52%గా ఉండగా 2019 నాటికి 60.2%కి తగ్గిపోయారట. ఇందులో వాస్తవం ఎంతుందో చూద్దాం. 2014 నుండి 2022 వరకూ నరేంద్ర మోడీ పాలనలో దేశంలో 1,00,474 మంది అన్నదాతలు బలవన్మరణానికి పాల్పడ్డారని ఇటీవల విడుదలైన జాతీయ నేర రికార్డుల బ్యూరో నివేదిక తెలియజేసింది. అంటే ఈ తొమ్మిదేండ్లలో రోజుకు సగటున 30 మంది ఆత్మహత్య చేసుకున్నారు.

శుష్క వాగ్దానాలు, విఫలమైన పథకాలు, అరకొర కేటాయింపుల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఓ పథకం ప్రకారం అన్నదాతలను నిర్లక్ష్యం చేయడమే ఆత్మహత్యలు పెరగడానికి కారణమని రిపోర్ట్ కార్డ్ స్పష్టం చేసింది. మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019-24 మధ్యకాలంలో రైతుల ఆత్మహత్యలు 10,281 నుండి 11,290కి పెరిగాయి. ఇది గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ఇచ్చిన సమాచారమే. ఇక బలవన్మరణానికి పాల్పడుతున్న వ్యవసాయ కార్మికుల సంఖ్య మరింత అధికంగా ఉంటోంది. ఈ సంఖ్య 4,324 నుండి 6,083కి...అంటే 41% పెరిగింది. మహారాష్ట్రలోని విదర్భ, మరట్వాడా ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

ఈ హామీల మాటేమిటి?

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కి జవసత్వాలు కల్పిస్తామని కూడా నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. 2022-23 నాటికి వ్యవసాయ ఎగుమతులను వంద బిలియన్ డాలర్లకు పెంచుతామని చెప్పారు. పాడైపోయిన వ్యవసాయ ఉత్పత్తుల కోసం అగ్రి-రైల్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఆ మాటేమో కానీ గత ఐదేండ్లలో ఆయన అనేక వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. చిన్న, సన్నకారు రైతులకు నెలకు రూ.3,000 పెన్షన్ ఇస్తామని కూడా ఊరించారు. అది నేటికీ కార్యరూపం దాల్చలేదు.

ఉపాధి హామీ బడ్జెట్ కుదింపు

వ్యవసాయం, రైతుల సంక్షేమంపై ప్రభుత్వ ఖర్చు, అలాగే బడ్జెట్ కేటాయింపులు నానాటికీ తగ్గిపోతున్నాయి. 2014-15, 2021-22 మధ్యకాలంలో వ్యవసాయ కార్మికులు సహా రైతన్నల వేతనాల వృద్ధి రేటు 1 శాతం కంటే తక్కువగానే ఉంది. ఇక గ్రామీణ ఉపాధి హామీ పథకం విషయానికి వస్తే ఆధార్ ఆధారిత చెల్లింపుల పద్ధతిని ప్రవేశపెట్టడంతో 57 శాతం మంది కార్మికులపై ప్రభావం పడింది. పైగా ఈ పథకానికి గత కొన్ని సంవత్సరాలుగా కేటాయింపులు తగ్గిపోతున్నాయి. 2014-15 బడ్జెట్‌లో ఈ పథకానికి 1.85 శాతం నిధులు కేటాయించగా 2023-24లో 1.33 శాతం మాత్రమే కేటాయించారు. ఉపాధి పథకానికి ఇంత తక్కువ బడ్జెట్ కేటాయించడం అదే మొదటిసారి.

గత సంవత్సరం బడ్జెట్‌లో రూ.60,000 కోట్లు కేటాయించారు. అంతకుముందు సంవత్సరపు జీడీపీలో చూసుకుంటే ఇది 33 శాతం తక్కువ. సవరించిన అంచనాలను రూ.86,000గా చూపారు. అయితే 2024-25 అంచనాలలో ఆ పెరుగుదలను చూపలేదు. వీటన్నింటికీ తోడు ఆదేశాలు పాటించనందుకు పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం రూ.7,000 కోట్లు బకాయి పడింది. ఇందులో రూ.2,800 కోట్ల వేతన బకాయిలు కూడా ఉన్నాయి. పేద కార్మికులను శిక్షించాల్సిన అవసరం ఏమొచ్చింది? వారి వేతనాలు లాక్కోవాల్సిన అగత్యం ఏం ఏర్పడింది?

గ్రామీణ రుణాలు తక్కువే

ఎంతో ప్రాచుర్యం కల్పించిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు రూ.14,600 కోట్లు కేటాయించారు. అయితే ఇందులో చాలా భాగం బీమా కంపెనీల జేబుల్లోకే వెళ్లాయి. ఉదాహరణకు 2022-23 రబీ సీజన్‌లో 7.8 లక్షల మంది రైతుల క్లెయిములకు సంబంధించి చెల్లించింది కేవలం రూ.3,878 కోట్లు మాత్రమే. ఇక రైతు రుణాల విషయానికి వస్తే బ్యాంకుల పట్టణ, మెట్రోపాలిటన్ బ్రాంచీల ద్వారా అనేక రుణాలు మంజూరు చేశారు. ఇవి మొత్తం రుణాలలో మూడో వంతు ఉన్నాయి. గ్రామీణ బ్రాంచీల ద్వారా ఇచ్చిన రుణాలు తక్కువే. 2019 ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల వరకూ వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదు.

విధానాలు మారాలి

ఓ వైపు వాతావరణ మార్పులు, మరోవైపు వాతావరణ పరిస్థితుల కారణంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. ఆర్థిక భారాలు, ఉత్పాదక ఖర్చులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా అన్నదాతలు ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తన విధానాలను మార్చుకుంటేనే గ్రామీణ ప్రాంతాల్లో అన్నదాతల మరణ మృదంగాన్ని ఆపేయగలమని రిపోర్ట్ కార్డ్ తెలిపింది. ఏదేమైనా సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రైతన్నల ఆగ్రహ జ్వాలలు మిన్నుముట్టే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు , నెక్లెస్ రోడ్డులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు భారీగా తరలివచ్చిన సందర్శకులు

బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నాం

- అంబేద్కర్ జయంతిలో ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో గత ప్రభుత్వాల హయాంలో విస్మరణకు గురైన వర్గాలకు, బడుగు, బలహీన వర్గాలకు కేంద్రంలోని మోడీ సర్కారు పెద్ద పీట వేస్తున్నదని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి మోడీ సర్కారు కట్టుబడి ఉందన్నారు.

ఆదివాసీలకు, దళితులకు సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. తొలిసారి ఆదివాసీ మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీదన్నారు. కేవలం విద్యా ఉద్యోగాలకే కాకుండా పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా కార్యక్రమాలు చేపట్టిందని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని మార్చడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని కొంత మంది చేస్తున్న విషప్రచారాన్ని కొట్టిపడేశారు. అంబేద్కర్‌ను రెండు సార్లు ఓడించడానికి కాంగ్రెస్ ప్రయత్నించిదని విమర్శించారు. ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశానికి రక్షణగా నిలుస్తోందన్నారు. పేదరికం లేని దేశంగా మార్చడమే లక్ష్యంగా ప్రధాని మోడీ మ్యానిఫెస్టో విడుదల చేశారని కొనియాడారు.

వెనిజులాలో కుట్రకు 22 ఏండ్లు !

- అయినా మారని ఆమెరికా తీరు

కారకస్ : ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు హ్యుగో చావెజ్‌ను అధికారం నుండి కూలదోసేందుకు పెట్టుబడిదారీవర్గం జరిపిన కుట్రకు ఈ నెల 11తో 22ఏళ్లు నిండాయి. తమ ఆర్థికాధికారాలను కోల్పోతామన్న భయంతో వ్యాపార, వాణిజ్య వర్గాలు మితవాద మిలటరీ అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నం చేశారు. 1999లో ఎన్నికైన చావెజ్, కార్మికులకు సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన పలు కార్యక్రమాలతో బొలివేరియన్ విప్లవాన్ని ప్రారంభించారు. వెనిజులా ప్రజలను దారిద్ర్యం నుండి బయటపడవేయాలన్నది తన లక్ష్యమని ప్రకటించారు. అక్షరాస్యతను విస్తరించాలని, ప్రజారోగ్యం, విద్య సేవలను మరింత మెరుగుపరచాలని భావించారు. రాజకీయాలను ప్రజాతంత్రీకరించాలనుకున్నారు. జాతీయ సంపదను ప్రజల చేతుల్లో పెట్టాలనుకున్నారు. 21వ శతాబ్దంలో సోషలిజం పేరుతో ఆయన తన ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే కుట్రదారులు సాధించిన విజయం నిలవలేదు. వందలు, వేల సంఖ్యలో వెనిజులన్లు బొలివారియన్ విప్లవ ప్రయోజనాలను కాపాడుకునేందుకు వీధుల్లోకి వచ్చారు. తిరిగి చావెజ్‌ను అధికారంలో కూర్చోబెట్టారు. అమెరికా దన్నుతో సైనిక ముఠా పన్నిన కుట్ర కేవలం 48గంటల్లోనే వీగిపోయింది. ఈ కుట్ర సమాచారం అమెరికా అధ్యక్షుడు బుష్‌కు ముందే తెలుసునని వివరాలు బయటకు వచ్చాయి. చావెజ్ 2013లోనే మరణించినా వెనిజులాలో బొలివేరియన్ విప్లవాన్ని కూలదోసే ప్రయత్నాలను అమెరికా సామ్రాజ్యవాదం విరమించలేదు.

సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంబేద్కర్‌ను కాంగ్రెస్ సర్కార్ అవమానించిందనీ, అందుకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో వారు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ సచివాలంయ సమీపంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ సర్కారు ఆ విగ్రహం వద్ద అలంకరణ చేయకుండా, పూలమాల వేయకుండా అంబేద్కర్‌ను అవమానించిందని తెలిపారు. కేసీఆర్ గుర్తులను చెరిపేయాలనే కక్షతో కాళేశ్వరం నీళ్లను రైతులకు అందకుండా చేస్తున్నారని విమర్శించారు.

రాజ్యం చేతిలో సహజవనరులుండాలి

- దేశంలో ఆర్థిక, సామాజిక, మహిళా సమానత్వం రావాలి
- వీటి కోసమే జీవితాంతం పోరాడిన అంబేద్కర్
- ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వం
- ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి :

అంబేద్కర్ జయంతి సభలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

రాజ్యం చేతిలో సహజ వనరులుండటంతో పాటు దేశంలో ఆర్థిక, సామాజిక, మహిళా సమానత్వం రావాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన జీవితాంతం పోరాడారని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కొనియాడారు. కానీ, నేడు అధికారంలో ఉన్న మోడీ సర్కారు ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు. అలాంటి బీజేపీ సర్కార్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ. . దేశంలోని ప్రభుత్వాస్తులను, సహజ వనరులను మోడీ సర్కారు కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్న తీరును కండ్లకు కట్టినట్టు వివరించారు. దేశంలో ఆర్థిక సమానత్వం రావాలని అంబేద్కర్ కోరుకుంటే, బీజేపీ పదేండ్ల పాలనా విధానాలతో దేశంలో పేదల సంఖ్య 90 శాతానికి పెరిగిందనీ, దేశ సంపద మాత్రం కొందరి చేతుల్లో పేరుకుపోయిందని చెప్పారు. దేశంలో మహిళా సమానత్వం రావాలని అంబేద్కర్ పోరాడితే బీజేపీ మాత్రం ఏదో ఘనకార్యం చేసినట్టుగా స్త్రీలపై లైంగిక దాడులకు పాల్పడిన వారికి పూలదండలేసి జైళ్ల నుంచి స్వాగతం పలుకుతున్న తీరును ఎండగట్టారు. దేశంలో మోడీ సర్కారు మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందనీ, మనుధర్మశాస్త్రాన్ని రాజ్యాంగంగా అమలు చేసే కుట్ర జరుగుతున్నదని హెచ్చరించారు. అంబేద్కర్ కోరుకున్నట్టుగా ఆర్థిక, సామాజిక, మహిళా సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ..దేశంలో భూములను పేదలకు పంచాలని పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ మాట్లాడారని గుర్తుచేశారు. నేటి పాలకులు పేదలకు భూములు పంచకపోగా ఉన్నవాటిని గుంజుకుని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. పేదల కోసం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టానికి, ప్రజాపంపిణీ వ్యవస్థకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.శోభన్‌నాయక్ మాట్లాడుతూ.. మోడీ సర్కారు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూస్తోందని విమర్శించారు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు పోరాటం చేస్తే రైతుల డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పిన మోడీ సర్కారు మాటతప్పిందన్నారు. మళ్లీ మోడీ సర్కారు వస్తే వ్యవసాయ రంగం కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదముందని హెచ్చరించారు. సీఐటీయూ సీనియర్ నేత పి.రాజారావు, రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ కూడా ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ఎస్ఆర్ఏ ప్రసాద్, యాటల సోమన్న, కేవీఎస్ఎస్ రాజు, పి.సుధాకర్, ఎ.సునీత, సీఐటీయూ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పదేండ్లుగా రాష్ట్రానికి కేంద్రం అన్యాయం

- అమలుచేయని హామీలపై చర్చకు బీజేపీ సిద్ధమా..?

మంత్రి పొన్నం ప్రభాకర్

- కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన దీక్ష

నవతెలంగాణ - కరీంనగర్



కేంద్రంలో పదేండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి చేసిన అన్యాయం, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిరసన దీక్ష చేశారు. మొదట అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్.. కాంగ్రెస్ గ్యారంటీల గురించి అడుగుతున్నారని, తాము అధికారంలోకి వచ్చి నాలుగు నెలలే అయిందని, మీరు పదేండ్లు అధికారంలో ఉండి ఎన్ని హామీలను అమలుచేశారని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎక్కడా అమలుచేయలేదని, దానిపై బీజేపీ నాయకులు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చారని, దానిపై ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు దీక్ష చేయగా, 1000మంది రైతులు చనిపోయారని, అయినా బీజేపీ స్పందించలేదని, ఈ రోజు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ అమరవీరుల గురించి పార్లమెంటులో మోడీ అవమానకరంగా మాట్లాడుతుంటే పార్లమెంటులో ఉండి నోరు ఎందుకు మెదపలేదని బండి సంజయ్‌ని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వస్త్ర పరిశ్రమపై 12శాతం జీఎస్టీ వేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది బీజేపీ ప్రభుత్వమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తప్పించడానికి కారణం తాను చేసిన అవినీతి కాదా అని ప్రశ్నించారు. శ్రీరాముని పేరుతో ఇంటింటికి అక్షింతలు పంచుతూ దేవుడి పేరుతో ఓట్లు అడిగి రాజకీయం చేయడం ఎంతవరకు సబబు అని అన్నారు. తాను హిందువునని చెప్పుకునే బండి సంజయ్‌కు.. ముక్కా చుక్కా లేనిదే రోజు గడవదని ఆరోపించారు. దేశంలోని అన్ని దేవాలయాలకు నిధులు ఇస్తే ఉమ్మడి జిల్లాలోని వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం దేవాలయాలకు బండి సంజయ్ ఎందుకు నిధులు తీసుకురాలేదని ప్రశ్నించారు. ఈ నిరసన దీక్షలో మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణగౌడ్, జిల్లా ఇన్‌చార్జి నరసింహారెడ్డి, నాయకులు పురుమల్ల శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కులరహిత సమాజ కోసం కృషి చేయడమే నిజమైన నివాళి

అంబేద్కర్ జయంతి వేడుకల్లో టీపీఎస్‌కే కన్వీనర్ జి రాములు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కుల నిర్మూలన ఉద్యమాలే అంబేద్కర్‌కు నిజమైన నివాళలని టీపీఎస్‌కే రాష్ట్ర కన్వీనర్ జి రాములు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సామాజిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం రాములు మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో పుట్టి , వెలివాడల బతుకులను చూసి, అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని తన చదువును కొనసాగించారన్నారు. దేశ అత్యున్నత రాజ్యాంగాన్ని రచించడానికి కారణమయ్యరని చెప్పారు. చదువుతోనే మనిషికి జ్ఞానం,, సమాజంలో గౌరవం దక్కుతాయని చెప్పారు. అంబేద్కర్ జీవితమే ఒక నిదర్శనమని చెప్పారు. మనుధర్మాన్ని తగలబెట్టి మనుషులంతా సమానమని రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. తన జీవితానంతా దళిత బలహీనవర్గాల అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. అణగారిన వర్గాలకు సమాజంలో సముచిత స్థానం దక్కాలని ఆకాంక్షించారన్నారు. రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందుపరిచారని తెలిపారు. అంబేద్కర్ ను కేవలం ఒక దళిత నాయకుడు గానే చిత్రీకరించడం సరైంది కాదన్నారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లను తొలగించి సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ ఉద్యమాల ద్వారా అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి రమణ, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉదుత రవీందర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం శోభన్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడిరాజు నరేశ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మా నాయక్ , కేవీపీఎస్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం దశరథ్, బి సుబ్బారావు, సోషల్ మీడియా ఇన్‌ఛార్జీ జగదీష్, బాలోత్సవ కమిటీ కార్యదర్శి ఎస్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ సాధన

- జయంతి వేడుకల్లో కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టే బోధించు, సమీకరించు, పోరాడు అనే స్ఫూర్తితోనే లక్షలాది మందిని సమీకరిస్తూ 14 ఏండ్లపాటు తెలంగాణ పోరాటాన్ని కేసీఆర్ నాయకత్వంలో కొనసాగించామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రజా పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో, అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు పదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందన్నారు. విద్యతోనే వికాసం, ప్రగతి, సమానత్వం వస్తుందనే ఆయన ఆలోచనతోనే 1,022 గురుకులాలు నెలకొల్పామని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద 125 అడుగుల బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అది విగ్రహం కాదు.. విప్లవం అనే మాటను కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. సమాజంలో సమానత్వం రావాలంటే రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.రాజ్యాంగం ప్రమాదంలో పడకూ డదంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని హెచ్చరించారు.

'పేదింటి అమ్మాయి పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ అండ'



నవతెలంగాణ - నాగోల్

పేదింటి అమ్మాయి పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ అండగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ నిర్వాహక అధ్యక్షుడు, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. సికింద్రాబాద్ ప్రాంతంలోని ఖుషి కాలనీ సూరారానికి చెందిన విష్ణు పల్లవి వివాహం కోసం ఆమె తల్లిదండ్రులు ఆదివారం నాగోలు డివిజన్లోని ఉప్పల్ శ్రీనివాస గుప్తా క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస గుప్తను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త ఆమె వివాహానికి మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్లికూతురు, శ్రీధర్, పల్లవి, జై దామోదరం కౌన్సిలర్, దాసు, నరేష్, రాకేష్, బాలరాజు, శివకుమార్ నాగమణి పాల్గొన్నారు.

' భువనగిరిలో కాంగ్రెస్‌ను మెజార్టీతో గెలిపించుకోవాలి'



నవతెలంగాణ-తుర్కయంజాల్

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మెజార్టీతో గెలిపించుకోవాలని తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలోని బీఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్లో నేడు జరిగే కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి నేతలు హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత టీపీసీసీ సభ్యుడు కొత్తకుర్మ శివకుమార్, కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, టీపీసీసీ సభ్యుడు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కాంగ్రెస్ నాయకుడు నారని శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



భువనగిరి కోటపై ఎర్రజెండా ఎగురేయాలి

- సీపీఐ(ఎం) త్యాగాలను, పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్

నవతెలంగాణ-తుర్కయంజాల్

ప్రజా పోరాటాలకు కేంద్ర బిందువైన భువనగిరి కోటపై ఎర్రజెండాను ఎగురవేయాలని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని రొక్కం సత్తిరెడ్డి కళ్యాణ మండపంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ కమిటీల పరిధిలో ఉన్న పార్టీ సభ్యులు, సానుభూతిపరుల విస్తృత స్థాయి సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కమ్యూనిస్టుల త్యాగాలను, పోరాటాలను, పార్టీ వారసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర పాలకవర్గాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పొరేట్ పెట్టుబడిదారులకు, సంపన్న వర్గాలకు ఊడిగం చేసే పనిలో ఉన్నారని.. దీనికి చక్కటి ఉదాహరణ ఇటీవల కాలంలో బయటపడ్డ ఎలక్టోరల్ బాండ్ల విషయమేనని గుర్తుచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి ఆ స్థానంలో మనుధర్మాన్ని తీసుకొచ్చి ఫ్యూడల్ పద్ధతులను ప్రవేశ పెట్టడం కోసం కృషి చేస్తుందని ఆరోపించారు. దీని ద్వారా కుల, మత, ప్రాంత విద్వేషాలు సృష్టిస్తుందని ఇప్పటికే సిఏఏ, పౌరసత్వ రద్దు జ్యోతిష్య శాస్త్ర అమలు, విద్య కాషాయీకరణతో పాటు ఈడి, సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, వారిని లొంగ తీసుకోవడం, మేధావులను జైల్లో పెట్టడం లాంటివి బలవంతంగా అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నోట్ల రద్దుతో నల్ల డబ్బులు బయటకు తీసి దేశ ప్రజల ఖాతాల్లో ప్రతి ఒక్కరికీ 15 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పిన బీజేపీ.. అవినీతికి చట్టబద్ధత కలిగించిందన్నారు. ఎలక్ట్రాన్ బాండ్స్ రూపంలో రూ.1600 కోట్ల అవినీతి జరిగితే దాంట్లో రూ.800 కోట్లు బీజేపీకే చేరాయని ఆరోపించారు. బాండ్స్ చట్ట విరుద్ధమైనవని సీపీఐ(ఎం) పోరాటంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వలన అవినీతి బయటపడిందన్నారు.

పార్లమెంట్‌లో పేదల గొంతు వినిపించాలంటే జహంగీర్‌ను గెలిపించాలి..

సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎన్నికల ఎజెండాగా మారుస్తున్నాయి తప్ప.. చిత్తశుద్ధితో అమలు చేయాలని ఏ ప్రభుత్వం ఇప్పటివరకూ ఆలోచించలేదని అన్నారు. జిల్లాలో కరువును నివారించడం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే, పార్లమెంటు లో పేదల గొంతు వినిపించాలంటే, నిరంతరం ఉద్యమాలు నడుపుతున్న ఎర్రజెండా బిడ్డ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఈ నర్సింహ, కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం జె ప్రకాష్ కారత్, తుర్కయంజాల్ అబ్దుల్లాపూర్‌మెట్ నాయకులు ఎం సత్యనారాయణ, కే అరుణ్ కుమార్, ఐ భాస్కర్, కే శారద, కే శంకర్, బి. శంకరయ్య, ఐ కృష్ణ, వి ముత్యాలు, గుండె శివకుమార్, సరిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేడు మునిగిపోతున్న నావ



- లిక్కర్ స్కామ్ ఎఫెక్టుకు అభ్యర్థులు కరువు
- కులం, మతం పేరుతో వచ్చే వారిని నమ్మి ఓటేయ్యొద్దు
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

నేడు బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ అని, కాంగ్రెస్‌ను ఆశీర్వదించి చేయి గుర్తుకు ఓటేసి తనను గెలిపించినట్లయితే పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ అభివృద్ధిని వేగవంతం చేస్తానని కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దంకి కృష్ణ రెడ్డి అధ్యక్షతన ఆదివారం కాంగ్రెస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలు కార్యకర్తలకు ఎన్నికల దిశనిర్దేశం చేశారు. అనంతరం చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి న్యాయం జరిగేది ఇందిరమ్మ రాజ్యంలోనే నని, అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుతున్నారని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ కల్లబొల్లి కథలను మొన్నటి ఎన్నికల్లో ప్రజలు నమ్మలేదని, ఇప్పుడు కూడా నమ్మరన్నారు. సీఎం రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. లిక్కర్ స్కామ్‌లో కవిత ఇరుక్కున్న తీరుకు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు చీదరించుకుంటున్నారని, ఆ పార్టీ నుంచి ఎంపీగా నిలబడడానికి కూడా ఎవరూ ముందుకు రాకపోగా, కనీసం అభ్యర్థులు దొరుకలేని పరిస్థితులు దాపురించిందని ఎద్దేవాచేశారు. పదేండ్లు వెలుగొందిన బీఆర్ఎస్ నేడు కనుమరుగయ్యిందన్నారు. కొందరు మతాన్ని, కులాన్ని అడ్డం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని, అలాంటి వారిని నమ్మొద్దన్నారు.

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలిస్తే పలికే చురుకైన నాయకుడన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ అందించాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి, దండెం రాజశేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, లికిడి కృష్ణారెడ్డి, పసుల రమేశ్, బల్లెపు సతీష్ కుమార్, అయ్యప్ప రెడ్డి, పాలడుగు నాగార్జున, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో ఈటల రాజేందర్





నవతెలంగాణ - చైతన్యపురి

దేశంలో సువరిపాలన బీజేపీతోనే సాధ్యపడుతుందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. చైతన్యపురి న్యూ మారుతి నగర్ కమ్యూనిటీ హాల్లో చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్త ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఈటల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో మల్కాజ్ గిరిలో గెలిచి, మోడీకి గిఫ్ట్‌గా ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ ప్రజలు తనను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సామ రంగా రెడ్డి, రుద్రారపు శంకర్, వినోద్ యాదవ్, కృష్ణ ప్రకాష్, శ్రీనివాస్ కృష్ణ, శివ, శ్రీదేవి, రామ్ మోహన్, వెంకన్న, పలు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ- నాగోల్

మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఈ మేరకు రాక్ టౌన్ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన మార్నింగ్ వాకర్స్‌తో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో ఈటల పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి, మరోసారి దేశానికి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాక్ టౌన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి జైపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రంగా రెడ్డి అర్బన్ అధ్యక్షులు సామ రంగా రెడ్డి, ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ చింతల సురేందర్ యాదవ్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి బద్దం బాలకృష్ణ, హరీష్ రెడ్డి సిద్దాల ఐలయ్య, మోహన్ రెడ్డి వెంకట్ రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి మల్లా రెడ్డి, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని ప్రజలే కాపాడాలి



నవతెలంగాణ - ఎల్బీనగర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, ఎల్బీనగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి, పార్టీ సీనియర్ నాయకులు ఒర్రె ఇస్తారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.జంగయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఎస్వి రాములు, నల్ల జగన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొప్పు యాదయ్య, రంగాడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను, సూర్యాపేట జిల్లా కన్వీనర్ రవి ప్రకాష్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ బడే అజయ్ కుమార్, వర్కర్స్ పార్టీ నాయకులు దండు నిరంజన్, మహమ్మద్ ఇస్మాయిల్, వర్రె ఇస్తారి, విజయలక్ష్మి, మునుకుంట్ల మురళి, బి.పురుషోత్తం చారి, మోత్కూర్ మల్లాచారి, రాజేశ్వరరావు, మీడియా రాష్ట్ర కన్వీనర్ కంఠం సైదులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ -హయత్ నగర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.. చంపాపేట, ఎల్బీనగర్, హయత్ నగర్, లింగోజిగూడ డివిజన్ల నందు ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాండ్లు, పార్టీ అభిమానులు, పలు విభాగాల అధ్యక్ష, కార్యదర్శి సభ్యులు, మాజీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - నాగోల్

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని న్యూ నాగోల్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎండి లతీఫ్ అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కోశాధికారి గోకమల్ల చైతన్య, సరూర్నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు, ఇతర కార్మికులు డి రవి, కే చంద్రయ్య, ఎం జానకి రాములు, బి.బాలగౌడ్, అంజి, పర్వతాలు, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ చౌరస్తాలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఐవీఎఫ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ సామ రంగారెడ్డి, చంపాపేట మాజీ కార్పొరేటర్ గణేష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ గ్రామంలో ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గుండె నాగార్జున బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు గడ్డం వెంకటేష్, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్‌లో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావ్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని సందర్భంగా ఎన్టీఆర్ నగర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ధనరాజ్ , దుర్గా ప్రసాద్, యాదవ రెడ్డి, ముప్పిడి లింగస్వామి గౌడ్, శ్యామ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, విప్లవ రెడ్డి, రేణుక, జయమ్మ జయశ్రీ, రమాదేవి, మంజుల, మాధవి, కవిత తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపల్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, నాయకులు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, కోసిక ఐలయ్య, చెవుల దశరథ, బచ్చిగళ్ళ రమేష్, చెక్క బాలనర్సింహ, కొమ్మని దర్శన్, మేతరి శంకర్, మేతరి అనురాధ దర్శన్, చెవుల నరేందర్, గుడ్ల శ్రీనివాస్, అరుణ్ కుమార్, డి.కిషన్, సుధాకర్, వద్దిగళ్ల బాబు, కుమార్, సుదర్శన్ రెడ్డి, మైలారం బాబు, కానపురం దాసు, గుడ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ కాలనీలో ఎమ్మార్పీస్ నాయకుల ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించించారు. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ బి. సుజాత నాయక్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆందోజ్ సత్యం చారి, బత్తిన సుధాకర్ మాదిగ, మంద జయన్న, గోపిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ఎల్బీనగర్

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హయత్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, యూత్ నాయకులు శ్యామ్ చరణ్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - సంతోష్ నగర్

డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఓల్డ్ మలక్‌పేట్ శ్రీ పోచమ్మ దేవాలయ చౌరస్తాలో దళిత రత్న గ్రహీత బుగుడాల బాబు రాజు ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చౌకి రవికుమార్ పటేల్, కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, బాబు శ్రీనివాస్, ఎంఐఎం నాయకులు మహ్మద్ షఫీ ఉద్దీన్, రామకృష్ణ, కే శివమ్మ ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నాగోల్



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల్ అరుణా సురేంద్రనాథ్ యాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - చైతన్యపురి

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్కేపురంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామా చారి, కొంద్ర శ్రీనివాస్, సాజిద్, వెంకటేష్ గౌడ్ , శ్రీమన్నారాయణ, మహేందర్ రెడ్డి, మహమ్మద్ జాహిద్ , బాలుశ్రీ, జగన్, శ్రీనివాస్ గుప్తా, మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అక్షిత ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ సన్నీ కుమార్ రాపాక ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నవతెలంగాణ
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

కాశీపురంలో జేపీసీ సమావేశం..హాజరైన మైనంపల్లి



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ పరిధిలోని 133 డివిజన్ మచ్చబొల్లారం కాశీపురం కాలనీలో 14 కాలనీల వాసులతో ఏర్పడిన జేపీసీ సభ్యులు ఆదివారం ఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రాజ్‌జితేంద్రనాథ్, కాలనీల కన్వీనర్ మన్మధరెడ్డి, ఆయా కాలనీల ప్రెసిడెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీల్లో డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఎక్కడపడితే అక్కడ మురుగునీరు ఉండడంతో నడవడానికి ఇబ్బందిగా ఉందని, బాక్స్ డ్రైన్ ఏర్పాటు చేయాలని ఆయా కాలనీల నాయకులు హనుమంతరావుకు విన్నవించారు.

కారు గుర్తుకు ఓటు వేయాలి : రాగిడి రజినీ



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్ రాజీవ్ వీకర్ సెక్షన్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, ఆరీఫ్, యాదగిరి గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీఆర్.. మాటలు జాగ్రత్త

- డమ్మీ అభ్యర్థి ఎవరో ప్రజలే తెలుస్తారు
- మేడ్చల్‌లో కాంగ్రెస్ కంటే ఒక్క ఓటు ఎక్కువ తెచ్చుకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- లేకపోతే మల్లారెడ్డితో రాజీనామా చేయిస్తారా
- కేటీఆర్‌కు టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ సవాల్



నవతెలంగాణ-బోడుప్పల్

మాజీ మంత్రి కేటీఆర్ మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హెచ్చరించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థిని నిలబెట్టిందని కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. డమ్మీ అభ్యర్థి ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. 20 ఏండ్ల క్రితమే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మెన్‌గా ఎన్నికై మూడు పర్యాయాలు జడ్పీ చైర్ పర్సన్‌గా పని చేసిన అనుభవం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిదని పేర్కొన్నారు. మీ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థిని కనీసం ఇంటి పక్కనోళ్ల గుర్తు పట్టరని ఎద్దేవా చేశారు. మీ పార్టీ తరపున పోటీ చేయడానికి ఎవరూ గతి లేక ముక్కు ముఖం తెలియని అభ్యర్థిని పోటీలో పెట్టిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి కొడుకు ఎంపీగా పోటీ చేస్తానని చెప్పి ఎందుకు తోక ముడిచిండో సమాధానం చెప్పాలన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ ఒక్క ఓటు ఎక్కువ తెచ్చుకుంటే రాజకీయాల నుంచి తాను తప్పుకుంటానన్నారు. అలా రాకపోతే మీ ఎమ్మెల్యే మల్లారెడ్డితో రాజీనామా చేయిస్తారా అని సవాలు విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయం కృషితో కష్టపడి ఉన్నత స్థాయికి వచ్చిన వ్యక్తి అని, మీ లాగా చెట్టు పేరు చెప్పుకుని కాయలమ్ముకునే రకం కాదన్నారు. రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సూచించారు.

అయ్యప్ప సేవా ట్రస్టు ఆధ్వర్యంలో పడిపూజ



నవతెలంగాణ-కాప్రా

శ్రీసాయి అయ్యప్ప సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం 12:30 అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావనీరెడ్డి, అయ్యప్ప స్వామి స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మానికి అయ్యప్పస్వామి దేవాలయం చైర్మెన్ రేగళ్ల సతీష్ రెడ్డి, జనరల్ సెక్రెట రీ మాదిరెడ్డి హరినాథ్ రెడ్డి, శ్రీసాయి అయ్యప్ప సేవా ట్రస్ట్ మెంబర్స్, కాలనీ వాసులు పాల్గొన్నారు. అంతకుముందు 400 మందికి అన్నదానం చేశారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో..

అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. వివిధ ఏరియాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు నాయకులు, యువజన సంఘాల నేతలు, యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎస్‌రావు నగర్ పార్కులోని అంబేద్కర్ విగ్రహానికి వెంకటసుబ్బయ్య, గొడుగు యాదగిరిరావు, కోమటి రవి, నాగయ్య పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ విశ్వజ్ఞానిగా పేరు ప్రఖ్యాతులు సాధించారని తెలపారు. భారతదేశానికి మనువాద చెరను విడిపించి మానవులందరూ ఒక్కటే అనే సూత్రంతో రాజ్యాంగాన్ని అందించారని చెప్పారు. కోమటి రవి మాట్లాడుతూ.. మనువాదంతో బలహీన వర్గాలను పీడించిన అగ్రవర్ణ సమాజ పోకడలను వ్యతిరేకించారని తెలిపారు. మనువాదానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించి అణగారిన వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు కల్పించారని గుర్తు చేశారు. అయినా నేటి పాలకులు రాజ్యాంగాన్ని రద్దు చేసి మనువాదాన్ని తెవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అనంతరం జమ్మిగడ్డ శ్మశాన వాటిక వద్ద అంబేద్కర్ విగ్రహానికి వెంకట సుబ్బయ్య, గగన్ కుమార్, రహీం, శివరామకృష్ణ, జయరాజ్ పూలమాలలు వేశారు. అనంతరం గొడుగు యాదగిరి బాబూ జగ్జీవన్‌రాం, పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు ఈసీఐఎల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి శ్రీమన్నారాయణ, గొడుగు యాదగిరిరావు, వెంకటసుబ్బయ్య, సీహెచ్ నాగేశ్వరరావు, జయరాజు, శివరామకృష్ణ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివన్నారాయణ, కర్రే మల్లేశం, ఐద్వా జిల్లా కార్యదర్శి వినోద, లక్ష్మీనారాయణ, రషీద్ ద్రవిడ, వెంకటేష్, మత్తయ్య, నిర్మల, వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, వేణు, శారద, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

కుషాయిగూడ కోర్టులో

అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్కాజిగిరిలోని కుషాయిగూడ కోర్టు ప్రాంగణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి బీఆర్.మధుసూదన్‌రావు, ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి రఘునాథ్ రెడ్డి హాజరై అంబేద్కర్ సేవలను కొనియాడారు. అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి బీఆర్. మధుసూదన్ రావు, ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి రఘునాథ్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మురళీయార్, న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు హాజరై నివాళులర్పించారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ఘనంగా 133 వ జయంతి వేడుకలు
- నివాళ్లులర్పించిన ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు



మల్కాజిగిరిలో..

నవతెలంగాణ-మల్కాజిగిరి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, ఇందిరా నెహ్రూనగర్‌ల్లో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నంది కంటి శ్రీధర్, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు, దళిత సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్‌బాగ్ చౌరస్తాలో..



అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆనంద్‌బాగ్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, బీబ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, శ్రీనివాస్, ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు మైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్,సంతోష్ రాందాస్, ఫరీద్, ఫారూక్, వెంకు, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, కొండ గౌడ్, నరేందర్ గౌడ్, నాగేష్ గౌడ్, కొలుముల లక్ష్మణ్‌రావు, సనాది శంకర్, కన్నే మల్ల నాగరాజు, సుమలత యాదవ్, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లుఅర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, బ్రహ్మయ్య, కిషోర్, అశోక్ తదితరులున్నారు.

కాప్రాలో..



కాప్రాలో..

బీఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా కాప్రా డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లోని అంబేద్కర్ విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘాల నాయకులు, పూలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయమని తెలిపారు. దేశం ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వర్ధిల్లుతోందంటే ఆ మహనీయుడి కృషి ఫలితమేనన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించి దేశ అభివృద్ధిలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటు ద్వారానే అభివృద్ధి సాధ్యమని అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పండిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజెన్ శేఖర్, కాసం మహిపాల్‌రెడ్డి, మహేష్, బైరి నవీన్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య, మధు ముదిరాజ్, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, నవీన్ గౌడ్, కుమార్, శేఖర్ గౌడ్, పరమేష్, సందీప్, వాసు, నరేందర్, బాలరాజు, లింగం, ఎల్లయ్య, నిస్సార్ అహ్మద్‌ఘోరి, దండెం నరేందర్, జ్యోతి, తదితరులున్నారు.

మల్లాపూర్‌లో..



మల్లాపూర్‌లో..

అంబేద్కర్ జయంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి నివాళు లర్పించారు. నెహ్రూనగర్ కాలనీలో నాగరం బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దుర్గానగర్‌లో మూర్తి ఆధ్వర్యంలో, ఓల్డ్ మల్లాపూర్‌లో వెంకట్ ప్రసాద్, గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు హాజరై నివాళులర్పించారు.

ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో..



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు హక్కులు కల్పించిన గొప్ప మహానుభావుడని కొనియాడారు. దేశంలో కుల నిర్మూలన, కులంతర వివాహాలు జరగాలని చెప్పిన మొదటి వ్యక్తి అని పేర్కొన్నారు. దేశంలో పదేండ్లుగా బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తుందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు దేశంలో రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లపై దాడులకు, అత్యాచారాలకు పాల్పడుతున్నా బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ఎత్తివేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి పేరుతో లౌకిక రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని మండిపడ్డారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. ఇండియా కూటమికి విద్యార్థులు, యువకులు, మేధావులు మద్దతుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ కాప్రా మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్ రావు, టి. అరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు జశ్వంత్, రాహుల్, శ్రీకాంత్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

కీసరలో..



కీసరలో..

బాబా సాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని, ఆయన స్ఫూర్తితో మనకు రావాల్సిన హక్కుల సాధన కోసం పోరాడి రాజ్యాంగ ఫలాలను అందరికీ అందేలా చూడటమే ఆయనకిచ్చే నివాళి అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలో భాగంగా మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ,కీసర మండలంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు ఆయన రాజ్యాంగం ద్వారా కల్పించినవే అన్నారు. ఆకలి, అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ఆయన అహోరాత్రులు పోరాడి హక్కులను సాధించి పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సుదర్శన్ ,అంబేద్కర్ సంఘం నాయకులు, ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ, నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కీసరలో..

శామీర్‌పేటలో..



శామీర్‌పేటలో..

బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా తూంకుంట మున్సిపల్, శామీర్ పేట, మూడుచింతల పల్లి మండలాల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, యువకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ప్రపంచ మేధావుల్లో అంబేద్కర్ ప్రథముడని పేర్కొన్నారు. ఆయన భారత దేశంలో పుట్టడం మనందరికీ గర్వకారణమని కొనియాడారు. కాగా శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ మంత్రి ఈటల రాజేందర్, ఎంపీపీ ఎల్లూభాయి, జడ్పీటీసీ అనిత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, దళిత సంఘం నాయ కులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూంకుంట మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ వెంకటగోపాల్, సింగాయిపల్లిలో మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మూడుచింతల పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో జైభీమ్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చాక్ లెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ కమిటీ అధ్యక్షుడు డప్పు రతన్, ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, బండి జగన్నాథం, యువ నాయకులు క్యాతం మధుకృష్ణ, చినలచ్చ శ్రీనివాస్, జహంగీర్, రవీందర్ పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో..

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు సురేందర్, ప్రధాన కార్యదర్శి పరశురాం ఆధ్వర్యంలో బాలాజీ నగర్‌లో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర జంగయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్‌లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో సొంతం కాదని, ఆయన అందరివాడని పేర్కొన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకు డని కొనియాడారు. రిజర్వేషన్లు, హక్కులు కల్పించడమే కాదు, విధులను కూడా సూచించారని తెలిపారు. అన్ని వర్గాల కోసం పోరాటం చేసిన వ్యక్తి అందరికీ దిక్సూచిగా నిలిచాడని చెప్పారు. ఓటు హక్కు కల్పించిన మహనీయుడని, భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ, హక్కులను ఇచ్చి ప్రపంచానికే వెలుగునిచ్చాడని తెలిపారు. ఆ మహనీయుడు కలలుగన్న సమ సమాజ స్థాపనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు ఏకమై ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కారింగుల శంకర్ గౌడ్, దొంతగాని కోటేష్ గౌడ్, కళ్లెపెల్లి సదానంద్, కార్పొరేటర్లు నిహారిక, రోజా, లావణ్య సతీష్ గౌడ్, నాగరాణి వెంకటేష్, రాంచందర్, వేణు, సాయి కుమార్, రవి, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫారుఖ్, నాయకులు మనోదర్‌రెడ్డి, వెంకటేష్, రాజు యాదవ్, ఆనంద్, అనంతలక్ష్మి నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుబాహుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ మాధవ చారి, మేనేజర్ ప్రభాకర్, ఏఈ రాజ శేఖర్, టీపీఎస్ శ్రవంతి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పాండు, కృష్ణప్ప, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో..

శ్రీరామ్ నగర్ కాలనీలో...

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ చేయాలని మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్ అన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ పోచమ్మ గుడి మైదానంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్‌లు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోటేష్ గౌడ్, మంద ఆనంద్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో..

బాబు జగ్జీవన్ రామ్ కమిటీ ఆధ్వర్యంలో..

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన కలంతో భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత అని అంబేద్కర్ నగర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ నగర్‌లోని బాబు జగ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు న్యాలపల్లి నరేందర్, గడిపే సునీల్, కాసగళ్ల కరుణాకర్, ఎర్ర రాము, గుగ్గిల శివ, బొట్ల శ్రీను, పుట్టల వేణు, గుగ్గిళ్ల వినోద్, బొట్ల అరుణ్, మారపాక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో..

కలెక్టరేట్‌లో అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత రాజ్యాంగ సృష్టికర్త, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్ లో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా షెడ్యూల్ కులాల సహకార సంస్థ అధికారి బాలాజీ, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి బలరాం, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గుణం అలవర్చుకోవాలి



- కార్పొరేటర్ మహేందర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ వడ్డెర బస్తీలో, 133 అంబేద్కర్ జయంతి సందర్భంగా, బైండ్ల హనుమంతు, నర్సింగ్ రావు ఏర్పాట చేసిన, అంబేద్కర్ నూతన విగ్రహాన్ని మూసాపెట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ఆవిష్కరించారు. వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపించిన మార్గంలో సామాజిక సామరస్యత. ప్రశించే గుణాన్ని పెంచుకోవాలి అని అన్నారు.

అణగారిన వర్గాల గుండెచప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ అంబేద్కర్ భవన్‌లో జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల లో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, అన్నారు. భారతదేశంలోని సామాజిక విభజనపై అస్పృశ్యతా దుర్మార్గం పై జీవితాంతం పోరాడిన మహాయోధుడు బి.ఆర్. అంబేద్కర్ అని కోనియాడారు. రాజ్యాంగ నిర్మాత దేశంలోని అణగారిన వర్గాల గుండె చప్పుడు బాబాసాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడు. ఆ మహనీయుని జన్మదిన సందర్భంగా ఆయన మనకందించిన విలువలను, ఆశయాలను మననం చేసుకుని నేడు వాటికి ఎదురవుతున్న సవాళ్లను ఎలా అధిగమించాలో ఆలోచించాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ పూర్వం ఉన్న మనుధర్మ శాస్త్రాన్ని మనపై రుద్దడానికి సామాజిక మాధ్యమాల ద్వారా దేశంలో ఉన్న ప్రజల మధ్యన చీలికలు తెస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రకటిస్తున్న విషయాన్ని మనం గమనించాలని ఆయన అన్నారు. కులం మతం పేరిట ఈ దేశాన్ని మనువాదంలోకి తీసుకుపోవాలని ప్రయత్నం చేస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీలను నిలువరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు గట్టు అశోక్, సత్యనారాయణ, బుచ్చన్న, ఏసురత్నం, యాదగిరి, లక్ష్మీ అరుణ, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పి.అంజయ్య, సీఐటీయూ నాయకులు తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగన్నీ తొలగిస్తామంటున్న ద్రోహులను గద్దె దింపాలి

- సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట/దుండిగల్



ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబెద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి, సీపీఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట, సురారం, గండిమైసమ్మలలో ఆదివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంబేద్కర్ అనుభవించిన వివక్ష తరువాతి తరాలు అనుభవించకూడదని తరతరాల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, అన్ని వర్గాల ప్రజలు అన్ని హక్కులు కలిగి ఉండాలని రాజ్యాంగంలో రాయడం వల్లే నేడు అన్ని వర్గాల వారు రాజకీయంగా, ఆర్థికంగా నిలదొక్కుకున్నారని అన్నారు. దాన్ని సహించని ఆధిపత్య కులాల వారు నేడు మళ్లీ రాజ్యాంగం కల్పించిన హక్కులను తొలగించడానికి పూర్తి స్థాయిలో అధికారంలోకి రావాలని చూస్తున్నాయని తెలిపారు. దాన్ని వెనుకాల ఉన్న మర్మం తెలుసుకోకుండా యువత బీజేపీ, ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థల వెనుకాల తిరుగుతున్నారని కానీ, ఆర్ఎస్ఎస్ అసలు రంగు మనుధర్మాన్ని పాటించడమేనని పేర్కొన్నారు. ఒకవేళ మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే బ్రాహ్మణులు విద్య, క్షత్రియులు రాజ్యాధికారం, వెనుకబడిన, దళిత వర్గాలపై వర్గాల వారికి పనిచెయ్యడమేనని కావున రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడగొట్టడమే అంబేద్కర్‌కి మనమిచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం, సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, దళిత సంఘం అధ్యక్షుడు రాములు, అధ్యక్ష, కార్యదర్శి దుర్గయ్య, వెంకటేష్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్, ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్, సీపీఐ నాయకులు సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సూరారం కాలనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ పార్కులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి, మాదిగ దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు అవిజే జేమ్స్, దళిత సీనియర్ నాయకులు దేవయ్య మట్ట నరసింహులు, కల్మూరి కురుమయ్య, జానకి రామయ్య మీసాల ప్రసాద్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూహెచ్‌లో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పిస్తున్న యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి తదితరులు....
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో,రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ 133వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, శ్రీ కె.యం.ప్రతాప్ మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.పి.విశాల్ గౌడ్ విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సూరారం కాలనీ, రాజీవ్ గృహకల్ప, తెలుగు తల్లి నగర్, బాలాజీ కోటర్స్, 142 సూరారం కాలనీలలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు.. విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి...
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు...
నవతెలంగాణ-కూకట్‌పల్లి



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కూకట్‌పల్లిలోని దయార్ గూడలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద, బీఆర్ అంబేద్కర్ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు...
నవతెలంగాణ-కూకట్‌పల్లి

అంబేద్కర్ అడుగుజాడల్లో యువత నడవాలి



- మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో అంబెద్కర్ జయంతి

నవతెలంగాన-సిటీబ్యూరో

నేటి యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యూత్ యాంటీ కరప్షన్ సత్కరించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి పాల్గొన్నారు. అంబేద్కర్ ఒక మతానికి చెందిన వాడు కాదని, బడుగు, బలహీన వర్గాల అందరి కోసం పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. రాజ్యాంగ ఫలాలు దేశంలో అందరికి అందాలంటే అది అవినీతి రహిత సమాజంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ రాష్ట్ర కార్యదర్శి కొన్నె దేవేందర్, కుమార్, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్, ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఎస్.పి.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్‌తో పాటు స్కిల్స్ కమ్యూనికేషన్ విభాగాలలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఫౌండర్, చైర్మెన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధి చిత్తరమ్మ దేవినగర్‌లో గల ఎస్.పి.ఆర్.గ్లోబల్ పాఠశాలలో 15న సోమవారం సాయంత్రం 3గం॥ ప్రారంభిస్తున్నట్లు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పిల్లలతోపాటు, పెద్దలకు కూడా ఉచితంగా శిక్షణ పొందాలనుకునే ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్య, ఉపాధి రంగాలలో ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి విధేయుడనై పనిచేస్తా



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విధేయుడనై కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఇటీవలే బీజేపీ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన ఆధ్వర్యంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, పార్టీ కోఆర్డినేటర్ శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కందాడి జోష్న శివారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. కూన శ్రీశైలం గౌడ్‌కు శాలువాతో సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ తాను 27 ఏండ్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని, మళ్ళీ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బలపరచిన పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

గంజాయి చాక్లెట్లు, గంజాయి పౌడర్ విక్రయిస్తున్న నిందితుని అరెస్టు

- ఒకరు పరారీ
- 26 కేజీల గంజాయి స్వాధీనం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జనవాసాల ప్రాంతాల్లో గుట్టు చప్పుడు కాకుండా పెద్ద ఎత్తున గంజాయి వ్యాపారం చేస్తున్న వ్యక్తిని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్.ఓ.టి మాదాపూర్ టీం, జగద్గిరిగుట్ట పోలీసులు ఏకకాలంలో సంయుక్త దాడులు నిర్వహించి నిందితుడిని ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట ప్రధాన రహదారి సమీపంలోని రోడ్డు నెంబర్ 1 దుర్గామాత దేవాలయం, ప్రక్కనగల జయశ్రీ ట్రేడర్స్ కిరాణా షాపులో సోదాలు నిర్వహించారు. షాపులో విక్రయిస్తున్న 160 ప్యాకెట్ల గంజాయి చాక్లెట్‌లు,(26 కేజీలు)4 కేజీల గంజాయి పొడిని స్వాధీనం చేసుకుని దుకాణ యజమాని మనోజ్ కుమార్ అగర్వాల్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, కలకత్తా పట్టణం, అస్సాన్ సోల్ ప్రాంతానికి చెందిన ఇతను గత కొద్ది సంవత్సరాల క్రితం నగరంలోని జగద్గిరిగుట్టకు వచ్చి స్థిరపడ్డాడు. పూజా సామాగ్రి, కిరాణా షాప్ నిర్వహిస్తున్నాడు. దీంతో పాటు అడ్డదారిలో గంజాయిని సరఫరా చేస్తున్నట్లు నిఘా పెట్టిన సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో గంజాయి చాక్లెట్స్, గంజాయి పొడిని కొలకత్తాకు చెందిన మోహన్ అనే వ్యాపారి కొలకత్తా నుండి రెగ్యులర్‌గా సప్లయి చేస్తున్నట్లు వివరించారు. ఒక ప్యాకెట్లో 40 చాక్లెట్లు, ఒక్కో ప్యాకెట్ ధర రూ.1000 తోపాటు ఒక్కో చాక్లెట్ ధర రూ.40 160 ప్యాకెట్లలోని 6,400 చాక్లెట్లు ధర రూ. 2,56, 000.4 కేజీల గంజాయి పొడి ధర రూ.10,000 ఉంటుందని అంచనాకు వచ్చారు. నిందితుడి నుంచి సదరు గంజాయి చాక్లెట్లు, గంజాయి పొడిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారుగా రూ. 2 లక్షల 66 వేల వరకు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. మరో నిందితుడు మోహన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంబేద్కర్ ఆలోచన, స్ఫూర్తితో బీజేపీని ఓడించండి

- ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కమిటీల డిమాండ్
- బీజేపీ నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపు



నవతెలంగాన-సిటీబ్యూరో

అంబెడ్కర్ ఆలోచన, స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీలు పిలుపిచ్చాయి. ఆదివారం ఈసీఐఎల్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ, సీఐటీ యూ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలకు హక్కులు కల్పించిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. భారతదేశం లో కుల నిర్మూలన, కులంతర వివాహాలు జరగాలని చెప్పిన మొదటి వ్యక్తి అన్నారు. భారతదేశంలో దశాబ్ద కాలం నుంచి బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు. ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు దేశంలో రక్షణ కరువైందని, వీరిపై దాడులకు, అత్యాచారాలకు పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వము రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ఎత్తివేయాలని కుట్ర పన్నుతుందన్నారు. ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి ఉండాలని లౌకిక రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని, పార్లమెంటు ఎలక్షన్లో బీజేపీ నిరంకుశ ప్రభుత్వాన్ని కి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమికి విద్యార్థులు, యువకులు, మేధావులు మద్దతుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ కాప్రా మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్ రావు, టి.అరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు జశ్వంత్, రాహుల్, శ్రీకాంత్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు చోట్ల కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.అర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా, ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.



బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మెన్ గట్టు అశోక్ పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



గాంధీనగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్...
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివిజన్ పరిధిలో గల అంబేద్కర్ విగ్రహానికి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆశీ.యాదయ్య అధ్వర్యంలో నిజాంపేట్, రాజీవ్ గృహకల్ప వద్ద, అంబేద్కర్ కాలనీలో పలుచోట్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.
నవతెలంగాణ-దుండిగల్



ఆదర్శనగర్ కమిటీ హాల్ ఆవరణలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సొసైటీ సభ్యులు...
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్‌లో ఆదివారం డా.బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని నివాళి అర్పించారు...
నవతెలంగాణ-దుండిగల్



భగత్ సింగ్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ తంగా లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు...
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



శ్రీనివాస్ నగర్ చౌరస్తాలో గల అంబేద్కర్ భారీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ రావుల శేషగిరి... నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు శిరీష సత్తూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. నవతెలంగాణ-కూకట్‌పల్లి

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన శ్రీ దుర్గ భవాని రజక సంఘం సభ్యులు కన్నయ్య, శ్రీనివాస్‌లోవరాజు, గోవింద్, వెంకటేష్ వారి మిత్రబృందం 100 మంది తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమాన్ని చూసి కుత్బుల్లాపూర్ క్రిస్టియన్ మైనారిటీ నాయకులు కల్లోజి రవి కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రజక సంఘం వారు దోబీ ఘాట్, కమ్యూనిటీ హాల్ లేక ఇబ్బదులు పడుతున్నారని త్వరలోనే వారి సమస్యని పరిష్కరిస్తామని తెలిపారు. మే నెలలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోచం



మహాకాళి అమ్మవారి ఎంతో శక్తిగల మహిమగల క్షేత్రాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని శ్రీస్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి అన్నారు. ఆదివారం మహం కాళిదేవాలయంలో పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ.. యావత్ తెలంగాణలోనే ఎంతో వైభవంగా జరిగే బోనాలు ఈ దేవస్థాం ఎంతో స్వత్యేకత కలిగినది అని కొనియాడారు. స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివార్ల చేతుల మీదుగ దేవాలయంలో కొత్తగా శ్రీచక్ర కుంకు మార్చన, అమ్మవారి సుప్రబాతం అమ్మవారి భక్తుల సమక్షములో ప్రారంబించబడినది.అమ్మవారిని దర్శించుకొనుటకు అద్భుతంగా ఏర్పాటు చేసిన దేవాదాయ శాఖ కమిషనర్, ఈ.ఓ.జి. మనోహర్‌రెడ్డి, చైర్మెన్ రామే శ్వర్, ధర్మకర్తల మండలి సభ్యులకు, అమ్మవారి భక్తులకు ఆశీస్సులు అందజేసినట్లు తెలిపారు.

నవతెలంగాణ-బేగంపేట

సినీ డ్రైవర్, ప్రొడక్షన్ కార్మికుల ఎన్నికల హెూరు

నవతెలంగాణ-బంజారాహిల్స్



బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సినీ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రొడక్షన్ కార్మికులు మహిళల ఎన్నికలు ఆదివారం ఇందిరానగర్‌లోని ఆయా కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ ఎన్ని కల పోరులో డ్రైవర్ యూనియన్‌లో సుమారు 970 మంది ఓటర్లు ఉండగా అధ్యక్షులుగా సీతా రాం,సెక్రటరీగా మెహబూబ్ బెగ్, క్యాషియర్‌గా వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా మల్లికార్జునరెడ్డి, జా యింట్ సెక్రెటరీ లక్ష్మణ్ జాయింట్ క్యాషియర్‌గా జమాలుద్దీన్ గెలుపొందారు. ప్రొడక్షన్ కార్మికులు సుమారు 400పై చిలుకు ఉండగా అధ్యక్షులుగా కృష్ణ, సెక్రటరీగా ప్రసాద్ క్యాషియర్‌గా కోమాటి ప్రసాద్, గెలుపొందారు. మహిళా కార్మికుల్లో సైతం ఈ ఎన్నికలు నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



కూకటపల్లి నియో జకవర్గం పరిధిలో బేగంపేట డివిజన్‌కి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయ కులు కాంగ్రెస్ పార్టీలో చేరా రు. ఈ సందర్భంగా మల్కా జిగిరి పార్లమెంటు నియో జక వర్గం అభ్యర్థి సునీత మహేం దర్‌రెడ్డి, కుల హనుమంత రావు, కూకటపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీబండిరమేష్, సమక్షంలో శాంతి కుమార్, ఎండి, ఉస్మాన్, పెద్ద బాబు, శ్రీకాంత్, కృష్ణ, చిన్న , శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి దినేష్ కుమార్ , రమేష్, టోచర్, గాలి బాలాజీ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను విస్మరించిన పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్తాం : ఎంఎస్ఎఫ్(టీఎస్)

నవతెలంగాణ-ఓయూ



భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది ఆర్థికవేత్త రాజకీయ వేత్త, సామాజిక సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయా లను సాధించడమే తమ లక్ష్యమని, పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలను విస్మరించిన పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెబుతామని యంఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కోల్లూరు వెంకట్ మాదిగ అన్నారు. ఓయూ ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు పరిశోధక విద్యార్థి ఎల్ నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో లా కాలేజ్ వద్ద అంబేద్కర్ జన్మదిన సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకట్ పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా,సామాజిక సంస్కర్తగా, భారత రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయిన మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు వెంకటగల్ల వెంకటేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడేల్లి తిరుమలేశు,హైదరాబాద్ అధ్యక్షులు కానుగంటి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంపటి శ్రీకాంత్,ఓయూ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్,నాయకులు ప్రవీణ్,నవీన్,సతీష్ , పాల్గొన్నారు.

ఓయూలో జార్జ్‌స్మృతిలో మార్నింగ్ వాక్

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా విద్యార్థి నేత, న్యూక్లియర్ ఫిజిక్స్ గోల్డ్ మెడల్ విజేత అమ రుడు జార్జ్‌రెడ్డి 52వ వర్ధ ంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివారం జార్జ్ అమరత్వాన్ని స్మరిస్తూ జార్జ్ మిత్రులు, అభిమానులు, పీడీఎస్‌యూ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు ఓయూలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓయూలో జార్జ్ రెడ్డి సాగించిన పోరాట గుర్తులను స్మరించుకుంటూ ఉద్యమ గమనంలో ఆయన గడిపిన ప్రదేశాలు ఓయూ లైబ్రరీ, ఆర్ట్స్ కాలేజ్, బందా క్యాంటీన్, ఫిజిక్స్ డిపార్ట్మెంట్, డి.హాస్టల్,ఇంజనీరింగ్ కాలేజ్ గుండా ఇంజనీరింగ్ కాలేజ్ కిన్నెర హాస్టల్‌కు చేరుకుని నివాళులు అర్పించారు. మార్నింగ్ వాక్ కార్యక్రమానికి తరలివచ్చిన జార్జ్ అభిమానులు, పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థులు, పీడీఎస్‌యూ శ్రేణులు జార్జ్ ఫ్ల కార్డులు చేత పట్టుకొని జార్జ్‌రెడ్డి అమర్‌హై జార్జ్‌రెడ్డికి జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ వాక్‌లో పాల్గొన్నారు. ఈ మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ఓయూ ప్రొ. కొండానాగేశ్వర్‌రావు పీడీఎస్‌యూ శ్రేణులు సమన్వయం చేశారు. సం దర్భంగా ప్రొ. కొండానాగేశ్వర్‌రావు, ఓయూ విద్యార్థి నేతలు, ప్రజా సంఘాల నేతలు మాట్లాడారు. దేశంలో పెట్రెగిపోతున్న మత ఉన్మాద భావజలంకు వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థి నాయకులు ప్రొఫెసర్ వినయ్ బాబు,గురువారెడ్డి, ప్రసాద్, భారత్ విద్యా సంస్థల అధినేత వేణుగోపాల్ రెడ్డి, సిద్దార్థ విద్యా సంస్థల అధినేత గుర్రం నాగయ్య, ప్రజా సంఘాల నేతలు సాధినేని వెంకటేశ్వర్లు, గోవర్ధన్ , ఝాన్సి, ఎస్.ఎల్.పద్మ, విరసరం వరలక్ష్మి, జాతీయ నాయకులు ఎస్.నాగేశ్వర రావు, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, పరుశురాం, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర నాయకులు వరలక్ష్మి, పీడీఎస్‌యూ జిల్లా, రాష్ట్ర ,ఓయూ నాయకత్వం పాల్గొన్నారు , జార్జ్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

వంశపారంపర్య కంటి వ్యాధులపై అవగాహన అవసరం

ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

నవతెలంగాణ-బంజారాహిల్స్


Dr Manjushree Bhate

"వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డీజీసెస్ - హెచ్ ఈడి) రక్తసంబంధీకులలో వివాహాలు, అంటే దగ్గరి బంధువుల మధ్య దగ్గరి సంబంధాలున్న సమాజంలో వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాం తాలలో ఒక గణనీ యమైన ఆరోగ్య సమస్యగా ఉన్నదనీ అటువంటి కేసులలో (హెచ్‌ఈడి) సంబంధిత జన్యు మార్పులను సంక్రమిం పజేసే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చనీ డా"మంజుశ్రీ భాతే తెలిపారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ బంజారా హిల్స్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ రక్త సంబంధం సంబంధిత ప్రమాదాలగురించి మరింత అవగాహన అవసరాన్ని కాబోయే తల్లితండ్రులకు జన్యుపర సలహా సంప్ర దింపుల ప్రాధాన్యతను ఈ ఫలితాలు ఎత్తిచూపుతున్నాయనీ తెలియజేశారు. సమస్య జన్యుపర అంశాన్ని విస్మరిస్తూ, కుటుంబాలు చూపు పోవడాన్ని ఇతర కారకాలకు ఆపాది ంచవచ్చు. అదనంగా, ప్రత్యేక కంటి సంరక్షణ సౌకర్యాల అందుబాటు పరిమితమవడంవలన సమస్య ముదురుతుంది.ఇది రోగనిర్ధారణ చికిత్స ఆలస్యమవడానికి దారితీస్తుందన్నారు. వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డీజీసెస్ - హెచ్‌ఈడి) పేరు సూచిస్తున్నట్లుగా తల్లి దండ్రుల నుంచి వారి పిల్లలకు సంక్రమించే జన్యుపర సమస్యలు,ఈ వ్యాధులు రెటీనా,కార్నియా,లెన్స్,కంటి నరంతో సహా వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తాయన్నారు. హెచ్‌ఈడి బలహీనమైన దృష్టి, కంటిలో పెరిగిన ఒత్తిడి, లేదా పగలు లేదా రాత్రి సమయాలలో చూడటంలో ఇబ్బందికి దారితీయగల కంటి సమస్యలను ఆవరిస్తుంది. హెచ్ఐడి ఉదాహరణలలో పుట్టుకతో వచ్చే కార్నియా సంబంధిత పారదర్శ కతలు కూడా ఉంటాయి.ఇందులో పిల్లలు కార్నియల్ మచ్చలు, జన్మసిద్ధ శుక్లాలు,జన్మసిద్ధ గ్లకోమా, రెటినిటిస్ పిగ్మెంటోసాతో పుడతారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, ఈ సమస్యలు వ్యక్తి జీవన నాణ్యతను ప్రభావితం చేయగలవు, అంధత్వానికి కూడా దారితీయగలవని ఆమె తెలిపారు.తీవ్రతలో పురోగతిలో వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్‌ఈడి) మారుతూ ఉండవచ్చనీ ఈ సమ స్యలను నిర్వహించడంలో దృష్టిని పరిరక్షించడంలో త్వరిత గుర్తింపు, చికిత్స,మార్గనిర్దేశం చాలా కీలకమాని వారికి రాగల ప్రమాదాన్ని అంచనా వేయడానికీ వారి కంటి ఆరోగ్యంగురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవ డానికి కుటుంబ చరిత్రలో హెచ్‌ఈడి ఉన్న వ్యక్తులకు జన్యుపర సలహా సంప్ర దింపులు సూచించబడవచ్చనీ సూచిం చారు. అదనంగా, భవిష్యత్తులో గర్భధారణలద్వారా వ్యాధి వచ్చే ప్రమాదాన్నిగురించి తల్లితండ్రులకు ఉండే ఆందోళనలను పరిష్కరించడంలో జన్యుపర సలహా సంప్రదింపులు సహాయపడతాయని వివరించారు.



ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, నాజనీతిజ్ఞుడు, అంటరానితనం, 'వివక్షలపై అలుపెరగని పోరాటం,దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, కృషి చేసిన మహనీయుడు, నవభారత వైతాళికుడు విశ్వవిజ్ఞాన మూర్తి సామాజిక సమతా స్ఫూర్తి రాజ్యాంగ రూపశిల్పి సంఘ సంస్కర్త, పరిపాలనదక్షుడు ,భారతావనికి విశేష సేవలందించిన, భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఫిలింనగర్‌లోని మహనీయుల విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ స్థానికులు ఆయనదూర దర్శిత కలిగి బడుగు వర్గాల కోసం కృషి చేసిన మహనీయూడని తెలిపారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఘనంగా డా॥ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-ఓయూ

దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకు అంబే ద్కర్ చివరి వరకూ పోరాటం చేశారని ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ నేతలు అన్నారు. తెలిపింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన, దళిత,మైనార్టీ వర్గాలకు హక్కులు కల్పించిన మహనీయుడు బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారతదేశంలో కుల నిర్మూలన, కులంతర వివాహాలు జరగాలని చెప్పిన మొదటి వ్యక్తి ఆయనే అని అన్నారు. భారతదేశంలో దశాబ్ద కాలం నుంచి బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. దళిత, మైనార్టీ వర్గాలకు దేశంలో రక్షణ కరువైందని, వారిపైన దాడులకు, అత్యాచారాలకు పాల్పడుతుందన్నారు. పార్ల మెంటు ఎలక్షన్‌లో బీజేపీ నిరంకుశ ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. ఇండియా కూటమికి విద్యా ర్థులు,యువకులు, మేధావులు మద్దతుగా ఉండాలని తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఓయూ ఉపాధ్య క్షుడు ప్రశాంత్, అజయ్,మన్సూర్ నాయకులు పవన్ కళ్యాణ్,రాజకుమార్, శ్రీనాథ్,వినయ్, శ్రీను, తనుష్ రామకృష్ణ సాయి వెంకటేష్, దిలీప్, పాల్గొన్నారు.

అంసా ఆధ్వర్యంలో ఘనంగా 2కె రన్

అంబేద్కర్ స్ఫూర్తితో విద్యాలో రాణించాలి : ప్రొ.లింబాద్రి



భారతదేశంలో అణగారిన, తాడిత పీడిత ప్రజల జీవితాల్లో వెలు గులు నింపిన మహనీ యుడు, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తితో విద్యాలో రాణించాలని ప్రొ.లింబాద్రి అన్నారు. ఈ సందర్భంగాఆల్ మాల స్టూ డెంట్స్ అసోసి యేషన్ (అంసా) ఓయూ అధ్యక్షులు నామ సైదులు ఆధ్వ ర్యంలో శనివారం ఉదయం 2కె రన్ కార్యక్రమాన్ని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.ఆర్.లింబాద్రి జెండా ఊపి ప్రారంభించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల నుండి ఎన్.సి.సి గేట్ వరకు జరిగిన ఈ 2కె రన్ కార్యక్రమానికి ముఖ్య అతిధి ప్రొ.లింబాద్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, సెల్ఫ్ డైరెక్టర్ ప్రొఫెసర్ సౌడ సవీన్, ఎన్ఆర్ఐ రాయధాస్ మంతెన, టిఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ చైర్మెన్ మాందాల భాస్కర్ అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి, రాష్ట్ర కోఆర్డినేటర్ డా. గాజుల ప్రభాకర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిక్కుడు వెంకట్, రాష్ట్ర నాయకులు రాహుల్ మధ్నూరి, కోరే మహేష్,బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతిని లాలాపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని పురస్కరించుకొని లాలాపేటలో ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జోన్ కార్యదర్శి అజయ్ బాబు, సీపీఐ నాయకులు ఉమరాన్ కృష్ణమూర్తి, చేతివృత్తుల సమన్వయ కమిటీ, అధ్యక్షులు ఏం గోపాల్ నాయి బ్రాహ్మణసంఘంఅధ్యక్షులు కేశవకుమార్ రాము శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో



భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఓయూలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శులు పెద్దమ్మ రమేష్ కె.జంగయ్య, కొంపెల్లి నరేష్, ప్రశాంత్ , మిథునప్రసాద్, నాగేందర్, స్వరాజ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ కంటోన్మెంట్



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని బోయినపల్లి చౌరస్తాలో మధుకర్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో గజ్జల నాగేష్ మధుకర్ అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బోయినపల్లి, బాపూజీనగర్‌లో అంబేద్కర్ జయంతిని పలువురు నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూనియన్ ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో



డా॥బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను బోయినపల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ యూనియన్ ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి మల్లారెడ్డి మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ఉద్యమ కారుడు గజ్జల గజాల నాగేష్ దళిత నాయకులు, పాల్గొన్నారు.

దళిత చైతన్య సంఘు ఆధ్వర్యంలో

దళిత చైతన్య సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర



అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ బృందంపలు ప్రాంతాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జయరాజ్, సాయి, మధుకర్, సందీప్ అబ్దుల్ భాయ్, నవీన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ అంబేద్కర్ జయంతిని రాంగో పాలపేట్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్ ఆధ్వర్యంలో రాణిగంజ్‌లో ఘనంగా నిర్వహి ంచారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమా లవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మానికి స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, ఆనంద్‌వ్యాస్, దయా నంద్ సందీప్ శివ ప్రదీప్ నిర్మల అశ్విని తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట

డైరెక్టర్ ప్రొ.బీ.మంగు ఆధ్వర్యంలో



ఎస్సీ,ఎస్టీ సెల్ , డా. బి. ఆర్. అంబేద్కర్ రిసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే రిసెర్చ్ సెంటర్,మహాలక్క బాయి చంద సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ , బీసీ ,మెనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఓయూలో అంబేద్కర్ విగ్రహానికి ఓయూ వీసీ ప్రొ.దండబోయిన రవీందర్ యాదవ్, ఓఎస్డీ ప్రొ.రెడ్యా నాయక్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమం డైరెక్టర్ ప్రొ.బి.మంగు నాయక్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ.అర్జున్‌రావు కుతాడి, ప్రొ.శ్రీరాములు, ప్రొ.సాయిలు, ప్రొ.చంద్రశేఖర్, పలువురు ప్రొఫెసర్స్ విద్యార్థులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

హబ్సిగూడా కార్పొరేటర్ ఆధ్వర్యంలో



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను హబ్సిగూడ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ బీజేపీ ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేణి చేతన హరీష్ , విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి గీతా సెల్ కన్వీనర్ బొమ్మగోని రఘుపతి గౌడ్ ,హబ్సిగూడ దళిత మోర్చా అధ్య క్షుడు రవీందర్ ,ఉపాధ్యక్షుడు కట్ట భాస్కర్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, తదితరులు పాల్గొన్నారు.





జూబ్లీహిల్స్‌లోని రహమత్ నగర్, ఎర్రగడ్డ డివిజన్లలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు లవ కుమార్, జగదీష్, మహేష్‌యాదవ్, యువకులతో కలిసి అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమాజిగూడ డివిజన్ ప్రెసిడెంట్ నారికేళ నరేష్ కుమార్ సిఎం రేవంత్ రెడ్డికి అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం బహుమతిగా అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించి అన్నదాన కార్య క్రమాలు చేప ట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

రహమత్‌నగర్ డివిజన్ చౌరస్తాలో



రహమత్‌నగర్ డివిజన్ చౌరస్తా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్య క్షులు మాగంటి గోపినాథ్ పాల్గొని, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ అరుణ్ మాదిగ, నాగరాజ్, విశాల్, నజీర్, ఫయాజ్, తరుణ్, విజయ్ కిరణ్, రఘు, ఫ్రాంక్లిన్, సుజాత దేవి, దుర్గ దేవి, నాగమణి, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

యూసుఫ్ గూడ డివిజన్‌లో



యూసఫ్‌గూడా డివిజన్‌లోని అంబేద్కర్ సర్కిల్‌లో డాక్టర్ బిఆర్ అంబెద్కర్ 133వ జయంతి సందర్భంగా, జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, బీఆర్ఎస్



పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ పూల మాలలతో ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ రాజ్ కుమా ర్ పటేల్, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ నర్సింగ్ దాస్, వేణు గోపాల్, తలరి వెంకటేష్, డివిజన్ నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

బోరబండ డివిజన్‌లో

జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ వికర్ సెక్షన్‌లో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోరబండ కార్పొరేటర్ బాబా ఫసి యుద్దిన్ పాల్గొని మాట్లాడుతూ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే బాబసాహెబ్‌కి నిజమైన నివాళి

సీఐటీయూ సికింద్రబాద్ కార్యదర్శి.టి.మహేందర్



నవతెలంగాణ-బేగంపేట్/ఓయూ

సికింద్రాబాద్ ఆల్ఫా హెూటల్ దగ్గర బాబాసాహెబ్ అంబేద్కర్ 133 జయంతి వేడుకలను ఆటో యూనియన్(సీఐటీయూ)ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట రాములు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం అంటే క్రమశిక్షణతో ఉండాలన్నారు. ఆటోలను ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నడుపాలని ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇండ్లకు చేర్చాలని అన్నారు. సికింద్రబాద్ జోన్ కార్యదర్శి టీ.మహేందర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి రిపబ్లిక్ ఆఫ్ ఇండియా నిర్మాత, స్వాతంత్రోద్యమ నాయకుడు, సంఘసంస్కర్త, అట్టడుగు వర్గాల గొంతుక, మహిళా హక్కుల కోసం తన మంత్రి పదవి వదులుకున్న గొప్ప మానవతావాది, ఆర్థికవేత విద్యా వేత్త స్వేచ్ఛ ,సమానత్వం ,సోదరా భావంతో దేశ ప్రజలంతా జీవనం సాగించాలని కాంక్షించి భారత రాజ్యాంగాన్ని రాసినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయూ నాయకులు ఉత్తంకుమార్, రాబర్ట్, సతీష్, రమేష్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో



ప్రజా సంఘాలైన డీవైఎఫ్ఐ, కేవీపీఎస్‌సంఘాల ఆధ్వర్యంలో బోరబండ డివిజన్ సంతోష్ నగర్ చెన్నకేశవ స్వామి గుడి వద్ద బిఆర్ అంబేద్కర్ జయంతోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు సాయి శేషగిరిరావు మాట్లాడుతూ, ధనిక వర్గాలకు ప్రతినిధులైన గత ప్రస్తుత పాలక పార్టీలు ఏనాడూ రాజ్యాంగ పీఠిక లోని ప్రాథమిక అంశాలు, హక్కులను అమలు జరపలేదన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి పార్టీకి ఓటు వేస్తే రాజ్యాంగ హక్కుల్ని ,అంటే పేద దళిత హక్కుల్ని ఇంకా అదోగతి పాలు పట్టించే పరిస్థితి ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ -నాయకులు దాది మల్ల కృష్ణ ,చింతల శ్రీను, కెవిపిఎస్ నాయకులు -మారే డు విష్ణుమూర్తి ,డాక్టర్ రాజు,కెవిపిఎస్, డీవైఎఫ్ఐ ,సంఘాల ప్రతినిధులు ,రాములు, బాల స్వామి ,శివ ,సాయి బాబా, దత్తు, కేశవులు, నరసమ్మ ,బాలమ్మ ,రాజేశ్వరి, నర్సా, సంతోష్ నగర్ బస్తీ లీడర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం కోసం విద్యార్థులు కృషి చేయాలి ఐఎఎస్ ఆకునూరి మురళీ

నవతెలంగాణ-ఓయూ



ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎస్ ఆకునూరి మురళి హాజరై ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకు అంబేద్కర్ చివరి వరకూ పోరాటం చేశారని, రాజ్యాంగ పరిషత్తు సభ్య నిగా అంబేద్కర్ రాజ్యాంగ రచన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ జయంతి కార్యక్రమంలోసామాజిక నాయకులు గండమల్ల వినోద్ రావు, ఓయూ జేఏసి నాయకలు, సోమ శేఖర్, విజయ్,వెంకట్, భార త్ యూనివర్సిటీ పరిశోధన విద్యార్థులు మురళి,మహేష్ ,భూషణ్ సతీష్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా రహమత్‌నగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎస్‌పి ఆర్‌హిల్స్‌లో అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహాలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యార నాగరాజు రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ, యాదయ్య ,కేశవులు, రాంబాబు, జాఫర్ హుస్సేన్,వెంకటస్వామి, అరుణ్ గౌడ్, మేఘన పద్మఫర్హీద్ బేగం,సాబన్న తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు



నవతెలంగాణ-బంజారా హిల్స్

భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగిరి బీరప్ప నిమ్స్ ఆసుపత్రి ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి దళిత, గిరిజన ఉద్యోగ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు పి.సుశీల కుమారితో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత సుశీల కుమారి,వహించిగా కార్యదర్శి బిడుగూ శేఖర్,డాక్టర్ కృష్ణ రెడ్డి మెంబెర్స్ భరత్ భూషణ్ విద్యాసాగర్,వెంకటరత్నం,రవి, రమేష్, పవన్, రవి, కుమార్, సుధాకర్, సతీష్, సూపర్వైజర్ రవి,లెనిన్,రవీంద్ర,మురారి,శ్రీనివాసు,బ్లడ్ బ్యాంక్లో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. పనిచేసే ఉద్యోగులు సెక్రటేరియట్ ఉద్యోగులు రక్తదానం కార్యక్రమములో పాల్గొని విజయవంతం చేశారు.

20న సింగపూర్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సు

నవతెలంగాణ-కల్చరల్

యునైటెడ్ నేషన్స్, యునిసెఫ్, యునెస్కో సహకారంతో ఇంటిగ్రేటెడ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ (ఐఆర్డిఎ) సింగపూర్ లో అంతర్జాతీయ మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు పి. వినయ్ కుమార్ తెలిపారు. ఇండియా నుంచి పలువురు మహిళా ప్రముఖులు పాల్గొంటున్నారని వివరించారు. సుమారు 120.మంది సామాజిక వేత్తలు విద్యావేత్తలు వివిధ రంగాల ప్రముఖులు హైద్రాబాద్ నుంచి సింగపూర్ కు ఈ నెల 19, సదస్సు లలో పాల్గొనేందుకు వెళ్తున్నట్లు అయన చెప్పారు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణులు డా. వనజా ఉదయ్, డా. వి. వినీల రావు, ఫిల్మ్ మేకర్ రుబీనా పర్వీన్,, సరిత మన్నెం, సీనియర్ పాత్రికేయులు డా. మహ్మద్ రఫీ, డా. వినయ్ సరికొండ, మణిపూర్ నుంచి డా. రావొమి రాబిన్ హెమి, ఢిల్లీ నుంచి డా. గీతా బోరా, బెంగళూరు నుంచి డా. సయ్యద్ రఫీ, నెల్లూరు నుంచి సామాజికవేత్త కె. రత్నం తదితరులు యునైటెడ్ నేషన్స్ లక్ష్యాలపై పత్ర సమర్పణ చేయనున్నారని, కళ పత్రిక మీడియా పార్టనర్ గా వ్యవహరిస్తున్నదని పి. వినయ్ కుమార్ తెలిపారు.

నేటి నుంచి ఎస్‌ఏ-2 పరీక్షలు

- ఈనెల 22వరకు పరీక్షల నిర్వహణ
- పరీక్షలు రాయనున్న 7లక్షలపైగా విద్యార్థులు
- అవసరమైన ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఇప్పటికే పదోతరగతి వార్షిక పరీక్షలు, వాటి మూల్యాంకనం కూడా పూర్తైంది. ఇక త్వరలోనే విద్యాశాఖ ఫలితాలు ప్రకటించనుంది. ఇదిలావుంటే ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నేటి నుంచి సమ్మెటివ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)- 2 పరీక్షలు జరగనున్నాయి. ఈ నెల 15 నుంచి 22 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ నెల 23న తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రొగెస్ కార్డులు అందజేయనున్నారు. 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులుంటాయి. ప్రస్తుతం చదువుతున్న తరగతి నుంచి పైతరగతికి వెళ్లేందుకు విద్యార్థులకు ఎస్ఏ-1, ఎస్ఏ-2 పరీక్షలు దోహదం చేయనున్నాయి. జిల్లావ్యాప్తంగా 2వేలకుపైగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలల్లో 1-9 వరకు చదువుతున్న 7.80లక్షల మంది విద్యార్థులు ఎస్ఏ-2 పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ప్రగతిని పరిగణనలోకి తీసుకుంటారు. ఇప్పటికే అన్ని పాఠశాలలకు డీఈవో ఆధ్వర్యంలో డీసీఈబీ ద్వారా ప్రశ్నపత్రాలు సరఫరా చేశారు.

షెడ్యూల్ ఇలా..

ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో ఈనెల 8 నుంచి ప్రారంభం కావాల్సిన ఎస్ఏ-2 పరీక్షల షెడ్యూల్‌ను విద్యాశాఖ మార్పు చేసిన విషయం తెలిసిందే. అంతేగాక ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో తొలుత ప్రకటించిన పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చేసి ఉదయం పూట పరీక్షలను నిర్వహిస్తున్నారు. 1-7 తరగతుల విద్యార్థులకు ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. 8వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 నుంచి 11.45 గంటల వరకు, 9వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. 1-5 తరగతుల విద్యార్థులకు ఈనెల 15న తెలుగు, ఉర్దూ, 16న ఆంగ్లం, 18న గణితం, 19న పరిసరాల విజ్ఞానం పరీక్షలు నిర్వహిస్తారు. 6,7 తరగతుల విద్యార్థులకు ఈ నెల 15న తెలుగు, ఉర్దూ, 16న హిందీ, 18న ఆంగ్లం, 19న సాంఘిక శాస్త్రం, 20న జనరల్ సైన్స్, 22న గణితం పరీక్షలు నిర్వహిస్తారు. 8, 9 తరగతుల విద్యార్థులకు ఈ నెల 15న తెలుగు, ఉర్దూ, 16న హిందీ, 18న ఆంగ్లం, 19న గణితం, 20న ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు భౌతికశాస్త్రం, ఉదయం 10.45 నుంచి 12.15 గంటల వరకు జీవశాస్త్రం పరీక్షలు జరుగుతాయి. 22న 8, 9 తరగతుల విద్యార్థులకు సోషల్ స్టడీస్ పరీక్షలు నిర్వహించనున్నారు.

ప్రజలందరూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఈ నెల 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కరపత్రాలు, పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నివారణకు ముందు జాగ్రత్తలు పాటించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, గొడపత్రికను కలెక్టరేట్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు గోదాములలో, షాపింగ్ మాల్, ఆస్పత్రులు, బహుళ అంతస్తుల భవనాలు, పాఠశాలలు తదితర భవనాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు పాటించాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అగ్నిమాపక శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి టి.శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు నవ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ నిరంతరం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని, ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.కదిరవన్, డీఆర్వో వెంకటాచారి, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోసం జీవితాంతం పరితపించిన మేధావి అంబేద్కర్

- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలో మంచి మార్పు కోసం జీవితాంతం పరితపించిన మేధావి, సంస్కర్త, దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని(ముజీబ్) కొనియాడారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ముజీబ్ ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్, కోశాధికారి జె.బాలరాజ్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శస్త్ర, కేంద్ర సంఘం నాల్గవ తరగతి నాయకులు ఖాదర్ బిన్ హాసన్, యూనిట్ సభ్యులు ఐ.టీ.ఐ సత్యనారాయణ, ఎక్సైజ్ కృష్ణ, పీఆర్వో ముహమ్మద్ వహీద్ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల శ్రేయస్సును కాంక్షించి వారి జీవితాలు బాగుండాలని పరితపించిన ఆ మహనీయుడి ఆలోచన విధానం మార్గదర్శకమని కీర్తించారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం అని, తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం అని పేరు పెట్టిందని ఆయన గుర్తుచేశారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రపంచమంతా కీర్తించే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు కుట్ర చేస్తున్న బీజేపీని ఎన్నికల్లో ఓడించి దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పలువురు వక్తలు అన్నారు.లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోనట్లయితే దేశ ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారుతుందని, అవినీతి రహిత సమాజం కోసం పోరాడుతున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలులో పెట్టడమే ఇందుకు నిదర్శనమని వారు హెచ్చరించారు.ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కమిటీ పిలుపు మేరకు 'సేవ్ సెక్యులరిజం సేవ్ ఇండియా' అంశంపై సదస్సు ఆప్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ కోత్వాల్ ఓబేదుల్లా, ప్రముఖ ఆర్థిక రంగ విశ్లేషకులు డి.పాపారావు, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ తదితరులు ప్రసంగించారు.ప్రస్తుత లోక్ సభ ఎన్నికలు ఫాసిస్టు మోడీ ప్రభుత్వానికి, దేశ ప్రజలకు మధ్య జరుగుతున్నాయని, ప్రజలు వాస్తవాలను గ్రహించి దేశాన్ని కాపాడుకోవాలని వక్తలు కోరారు.ఈ సందర్భంగా కోత్వాల్ ఓబేదుల్లా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు గడిచినా ప్రస్తుతం ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని పరిరక్షించాలని నినదిస్తున్నామంటే దేశంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో లౌకిక వ్యవస్థను, పౌరహక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. దేశ వ్యవస్థలో మార్పు కోసం ప్రయత్నం చేస్తూ, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలను జాగృతం చేస్తున్న కేజ్రీవాల్ బీజేపీ ప్రభుత్వం జైలుకు పంపడం ద్వారా అలాంటి ప్రజా ఉద్యమాలను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నద న్నారు. అనంతరం ఆర్థిక రంగ విశ్లేషకులు డి.పాపారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దుష్టనీతిని అవలంభిస్తున్నదని, ఎన్నికల్లో రాజకీయ ప్రత్యర్థులను నిరాయుధులను చేసి వారిపై దాడి చేస్తున్నదన్నారు.అందులో భాగంగానే ఎన్నికల బాండ్లు తీసుకువచ్చారని, అయితే బీజేపీ కేవలం విరాళాల కోసం ఎన్నికల బాండ్లు తీసుకురాలేదని, బాండ్ల ద్వారా ఏ రాజకీయ పార్టీకి ఎవరు విరాళాలు ఇస్తున్నారో తెలుసుకుని, వారి ఆర్థిక మూలాలు దెబ్బ తీస్తున్నారన్నారు. టీజేఎస్ ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ మాట్లాడుతూ దేశంలో కోట్లాది మంది సామాన్యులు ఉపాధి అవకాశాలకు దూరమవుతుంటే బీజేపీ ప్రభుత్వం హిందుత్వం పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నదని, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తు తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షోపన్యాసం చేస్తూ ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో పొరపాటున కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే వచ్చే ఏడాది అంబేద్కర్ విగ్రహనికి దండ వేసి నివాళులు అర్పించే పరిస్థితి కూడా ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలకు వాటి అభిమానులు విరాళాలు ఇవ్వడం సహజమని, అయితే మోడీ ప్రభుత్వం ఐటీ, ఈడీలను ఉపయోగించి వ్యాపారస్తులను బెదిరించి బలవంతంగా వేల కోట్ల రూపాయల విరాళాలు వసూలు చేశారని విమర్శించారు.ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డాక్టర్ అన్సారీ, ఎం.ఎ.మజీద్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి యమున గౌడ్, అధికార ప్రతినిధులు ఫణిభూషణ్, జావేద్ షరీఫ్, దివ్యాంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, మైనార్టీ కమిటీ కన్వీనర్ అఫ్జల్, డాక్టర్స్ విభాగం కన్వీనర్ డాక్టర్ లాఖ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, సీనియర్ నాయకులు బబ్లు సింగ్, అంటో, రాజేష్, సునీల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కాచిగూడలో ..



కాచిగూడలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, సీనియర్ నాయకులు డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్, దాత్రిక్ నాగేందర్ బాబ్జి, సదానందు, తదితర నాయకులు పాల్గొన్నారు.

నగర నేతకు బీజాపూర్ పార్లమెంటు కాంగ్రెస్ బాధ్యతలు



నవతెలంగాణ-బంజారా హిల్స్

కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ మైనార్టీ డిపార్టుమెంట్ ఇన్‌చార్జిగా జూబ్లీహిల్స్ కు చెందిన ఆ పార్టీ సీనియర్ నేత సయ్యద్ బుర్హానుద్దీన్ ను నియమించారు. ఈ మేరకు ఏఐసీసీ మైనార్టీ డిపార్టుమెంట్ నేషనల్ కో ఆర్డినేటర్ జీనల్ ఎన్ గాల ఆయనకు ఉత్తర్వులు అందజేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్రం నుంచి కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్లమెంటరీ ఇన్‌చార్జిగా తన ఒక్కడికే ఈ అవకాశం దక్కిం దని, రాహుల్ గాంధీ ప్రత్యేక శ్రద్ధతో తనను నియమించారని వెల్లడించారు. బీజాపూర్‌లో ఐదు లక్షల మంది మైనారిటీ ఓటర్లు ఉన్నారని, వారందరినీ ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేహెచ్ ఆలూర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇస్తామన్నారు. తాను పది రోజులపాటు బీజాపూర్ లో ప్రచారం నిర్వహిస్తానని, రోజు 21 కిలోమీటర్లు పాదయాత్రతో పాటు 100 కిలోమీటర్లు కారు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. సోమవారం ప్రచారం ప్రారంభిస్తామని ముందుగా బీజాపూర్ గురుద్వార, రెండు దర్గాలు, చర్చి, రామ మందిరంలో పూజలు నిర్వహించి ఈ యాత్ర ప్రారంభిస్తామన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ బలంగా ఉందని అన్ని పార్లమెంటు స్థానాలను గెలుచుకుంటా మన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ బలంగా ఉందని ఇక్కడ కూడా మెజార్టీ లోకసభ స్థానాలను గెలు చుకుంటామని, రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా తమ ప్రచారం కొనసాగుతుందన్నారు. తనపై నమ్మకం ఉంచి అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహిస్తానని రాహుల్ గాంధీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S.No.144 OF 2024

BETWEEN:
Md Hyder Ali and others .... Plaintiffs
AND
The District Pension Payment officer and all Concerned ...Defendants

To
All concerned
The public at large are hereby informed that the plaintiffs have filed a suit for declaration to declare them as the legal heirs of Late Md. Azhar Ali. The persons having any objection for the same may appear **on Date 15-04-2024 at 10-30 AM** before this court, either in person or through advocate along with documents, failing which the matter will be decided according to law.

//BY COURT ORDER//
B.SHAKER
Advocate
Suchitra, Hyderabad

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM IX ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S.NO.207 OF 2024

Between:
Sagiya Bai & Anr ...Plaintiffs
And
The Tahsildhar Dundigal-Gandi maisamma & Another ...Defendants

To,
D2-All concerned
Sirs/Madam
Kindly take notice that Smt Sagiya Bai, W/o.Late Tarachand Chowdhary has filed the declaration suit in the above mention court to declare herself and her daughter as Legal heirs of Tarachand Chowdhary, S/o. Venaram Chowdhary, who died on **06/10/2023** and the said matter is posted **on 22/04/2024** for any objections, declaring them as legal heirs before the above referred Court. Hence, you are required to be present **on 22/04/2024 at 10.30 am** in the above referred matter, failing which the matter shall be decided exparte.

//By order of Court//
PRAVEEN DUBEY
Advocate
HIGH COURT ADVOCATE
Office: Shop No 6, Siri Towers, Behind Indian Oil Petrol Pump, IDPL Colony 'X' Roads, Balanagar, Hyd - 37. T.S. Mobile: 9849297139

IN THE COURT OF THE HON'BLE XITH JUNIOR CIVIL JUDGE CCC AT: SECUNDERABAD
O.S.NO.1142 OF 2022

BETWEEN:
Sri.M.G Sreeramloo S/o Late.M.B. Gangaiah, aged about 85 years, Occ. Retired employee, R/o.Flat No.406, Amaravathi Apartments, Malkajgiri, Hyderabad-47 ...PLAINTIFF
AND
Shri Shankerlal & Another ...DEFENDANTS

To.
Shri Shankerlal S/o Misrilal, Aged about 90 years, Occ:House Hold R/o.H.No.2-11-95, Weekly market Road, Kamareddy-503111
Please take notice that the Plaintiff above named have filed above OS for grant of vide in its OS No. 1141 of 2022 on the file of Hon'ble Xith Junior Civil Judge, City Civil Courts, at Secunderabad., and the Hon'ble court was pleased to order notice to you and posted the matter to **02.05.2024** for your appearance., please take notice and and make it convenient to appear before the above court on **02.05.2024. By 10:30 AM** orelse the matter will be decided as per Law.

(By the Order of Court)
M.UDAY KUMAR
M.RAMU
ADVOCATE
H.No.15-17/56/2, Venkatadri Nagar, Mirjalaguda Malkajgiri, R.R.Dist

---

IN THE COURT OF THE HON'BLE XXVI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
I.A. No.1164 OF 2021
IN
O.P. No. 2438 OF 2015

BETWEEN:
Kota Srinivas Reddy ...Petitioner/Petitioner
AND
Venkat Reddy Munagala & others ... Respondents/Respondents

To,
1. Venkat Reddy Munagala, S/o. Chandra Reddy, aged about: Not known, Occ.: Business, R/o. Plot No.32, Road No.5, Chandrapuri Colony, P. Nagar, Saroornagar-500 035, R.R. District ...Respondent No.1
2. P.Narsimha Reddy, S/o. Ramchandra Reddy, aged about: 27 years, Occ.: Driver, R/o. 2-29, Pallerla Village, Athmakur Man dal, Nalgonda District. ...Respondent No.4

Please take notice that the above named Petitioner filed the Petition to restore O.P. No.2438/2015 by setting aside the order dated27-11-2018and the same is stands posted to 16-05-2024 for your appearance at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//BY ORDER OF THE HON'BLE COURT//
P. DEVENDER
Advocate
H.No 4-119, Opp HPS, Ramanthapur, Hyderabad
Cell No. 93464 55593
Counsel for Petitioner

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt.Aldasu Yallamma, W/o.Guruvaiah,** approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. All that the house on Plot No.16, SRK Nagar, in Survey No.255, admeasuring 72 Sq.yards, Information Colony-11, Situated at Hayathnagar Amangal Village, Hayath nagar Mandal, Ranga Reddy Dist rict and Bounded as follows:-

NORTH : Road
SOUTH: Plot
EAST: Plot
WEST: Road

towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned **within 7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A.
Balaji Enc Extn, East Kalyanpur,
Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

IN THE COURT OF THE MACT CUM II ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD, TELANGANA
O.P.NO.78 OF 2024

Between:
K.Praveen Kumar ...Petitioner
AND
Jaya Prakash & Others ...Respondents

To,
1.Rahul Asati, S/O: NR Asati Age: Major, Occ: DCM Owner R/O: 18-8-244/D/2, Data Shah Nagar, Bandlaguda, Badhurpura, Hyderabad 500002 ....R2

Whereas the above named Petitioners have filed the above O.P.against you and another for grant of compensation under the M. V Act.
Please take notice that the above O.P. stands posted **to 22-04-2024** for your appearance, you are required to appear before Hon'ble Court **at 10: 30 am** on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte

//BY ORDER OF THE COURT//
C.SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No: 36/1#3-125/36
Shanthinagar Colony, Uppal,
Hyderabad-39 Cell: 9440039530

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.1362 OF 2024

Between:
Jonathan Sampath Kumar ...Plaintiff
AND
The Tahshildar cum Mandal Revenue Office, Himayath Nagar, Hyderabad and Others ...Defendants

NOTICE

To,
All Concerned
Please take notice that the above named plaintiff has filed the above suit for declaration of legal heirs of the Late.Jonathan Benjamin against the defendants before this Hon'ble Court and the same is posted **to 29-04-2024** for your appearance before the said Hon'ble Court **at 10: 30 a.m.,** any one of you have any objections come along with your objections, failing which the matter will be decided in your absence and decreed ex-parte.

(By order of the Hon'ble Court)
Sd/-
M.TRIVENI,
M. AJAY KUMAR,
G R K PRASAD, Advocates,
Hyderabad.

IN THE COURT OF HON'BLE II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
EP No.742/2023
IN
OS NO.138/2014

Between:
K.V.D. Kishore Kumar ...Petitioner/D.Hr
Vs
Basavaraju Shailaja ...Respondent/J.Dr

SUMMONS THROUGH PUBLICATION

To
Basavaraju Shailaja W/o Late Mohan Rao Occ: Housewife, age 57 yrs R/o.1-9-290/3, Vidya nagar Hyderabad–500 044
Telangana
WHEREAS, the above named petitioner/DHr has instituted execution proceedings in EPNo. 743/2023 in OS No.138/2014 on the file of the II Addl.Chief Judge, City Civil Courts at Hyderabad. Inspite of sending notice by registered as well as by Nazarat you have failed to appear before the court to answer or defend the petitioner's claim.
You are hereby directed to appear before the court **on 26-04-2024 at 10.30 a.m.** personally or through Advocate to answer or to defend the claim of petitioner failing which the case will be heard ex-parte and decided in your absence in accordance with law.

RAGHU GURRAM
Counsel for Petitioner
6-3-883/A/I, Flat No 302, 3rd Floor,
Imperial Plaza, Situated at
Panjagutta, Hyderabad–82
Mobile: 8096032018

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : మిర్యాలగూడ గారి సమక్షంలో
Creditor I.P.No.3 OF 2023

మధ్యన:
అమరవాది సత్యనారాయణ ...పిటిషనర్/Creditor
మరియు
1. కర్నాటి శ్రీకాంత్ ...రెస్పాండెంట్/Debtor
2. కర్నాటి సింధు ...రెస్పాండెంట్/Purchaser

To,
R1. కర్నాటి శ్రీకాంత్ తండ్రి: వెంకటేశ్వర్లు, వయస్సు:36 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం:ఇం.నెం.4-145,ప్లాట్ నెం.16,మీర్‌పేట్, హైదరాబాద్.సెల్:9966623887.
R2. కర్నాటి సింధు భర్త: సుంకర సుబ్బ గురు గణేష్ D/o. కె.వెంకటేశ్వర్లు, వయస్సు: 34 సం॥లు, Occ: House wife,నివాసం: జనప్రియనగర్,7202,7th Block,మీర్‌పేట్, హైదరాబాద్, ప్రస్తుత నివాసం: రోడ్ నెం.9,రాఘవేంద్ర కాలనీ, ప్లాట్ నెం.185, Back Side of TKR College, మీర్‌పేట్, హైదరాబాద్, సెల్:9966728754.

సదరు పై పిటిషనర్ మీలో ఒకటవ రెస్పాండెంట్‌ను దివాలా దారుడుగా ప్రకటించమని మరియు మీలో 2వ రెస్పాండెంట్ పేరు మీద రిజిస్ట్రీ అయిన ఆస్తి అమ్మి తనకు డబ్బులు ఇప్పించమని సదరు పై కోర్టులో క్రెడిటార్ I.P. దాఖల చేయడం జరిగినది. అట్టి I.P. లో ఎన్నిసార్లు మీకు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపినను ,మీరు ఇంటి వద్ద లేని కారణంగా అవి తామీలు కాక వాపసు వచ్చుచున్నవి. కావున ఈ నోటీసును కోర్టు నోటీసుగా భావించి తేది: 29.04. 2024 రోజున ఉదయం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా కాని లేదా మీ ఆర్డరు పొందిన న్యాయవాది ద్వారా కాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ యొక్క జవాబు దాఖలా చేసుకొనగలరు. లేనిచో పై కోర్టువారు పైన తెలిపిన I.P. ని మీ పరోక్షంలో తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
SK.MASTHAN ALI B.A.B.L.
Advocate,Miryalaguda.
పిటిషనర్ తరపు న్యాయవాది.
సెల్: 9949271294.

తేది:14.04.2024
మిర్యాలగూడ.

12

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

బడుగు బలహీన వర్గాలకు సూర్యుడై వెలుగునిచ్చిన అంబేద్కర్

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సమాజంలోని అధికార పోకడలు అస్తమించేలా చేసి బడుగు, బలహీన వర్గాలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సూర్యుడై వెలుగునిచ్చారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయ రెడ్డి కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా భారత్ కోసం ఎన్నో చేతులకు పుస్తకాలను అందించారని, సమగ్రత కోసం రాజ్యాంగాన్ని రూపొందించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గొప్ప జాతీయవాది

- ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బాబాసాహెబ్ డాక్టర్ భీంరావు అంబేద్కర్ గొప్ప జాతీయవాది, సామాజిక ఆలోచనాపరుడు, రాజకీయ సంస్కర్త, భారత రాజ్యాంగానికి ఆత్మ అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్, ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ దిడ్డి సుధాకర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దళితుల గొంతును పెంచడానికి ప్రోత్సహిస్తూ వారి సాధికారత కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, సోలొమన్ రాజ్, ఎం.ఏ.మజీద్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి యమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, దివ్యంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, యువజన విభాగం అధ్యక్షులు విజయ్ ముల్లంగి, నేతలు కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, మౌనిక, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి

- ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

జార్జిరెడ్డిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని, సమాజంలో జరుగుతున్న దోపిడీ, దౌర్జన్యాలు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపునిచ్చారు. పీడీఎస్‌యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జార్జ్‌రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా విద్యా నగర్‌లోని మార్క్స్ భవన్‌లో పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై మాట్లాడుతూ పాలకులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని భ్రమలు విడి పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులను కోరారు. లక్షలాది యువత ఉపాధి కోసం ఏండ్ల తరబడి పుస్తకాలతో కుస్తీ పట్టిన ఉద్యోగాలు రావడం లేదన్నారు. నేటికీ దేశంలో అసమానతలు, అన్యాయం, దుర్మార్గాలు కొనసాగుతున్నాయన్నారు. దోపిడీ, దౌర్జన్యాలు, పీడనకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి పోరాడారన్నారు. సంపద అతి కొద్ది మంది చేతుల్లో ఉంది, కనీసం సరైన బట్టలు వేసుకోలేని ప్రజలు కూడా ఉండడం దుర్మార్గమన్నారు. సమాజ నిర్మాణం కోసం ప్రజలు ఉద్యమాలు, పోరాటాలు చేయాలని, అట్టడుగు వర్గాల వారు ఆందోళన చేయకపోతే సమాజం మారదన్నారు. అంబేద్కర్, భగత్ సింగ్, జార్జ్ రెడ్డి మానవీయ విలువలతో కూడిన సమాజం కోసం పోరాడారన్నరు. చైతన్యవంతమైన తెలంగాణ నుండి మతోన్మాద భావజాలాన్ని పారద్రోల డానికి జార్జిరెడ్డి స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం గల మెత్తిన మేధావి జార్జిరెడ్డి అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా విద్యార్థి హక్కుల కోసం కొట్లాడిన జార్జిరెడ్డిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పీడీఎస్‌యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్ మాట్లాడుతూ జార్జిరెడ్డి అక్రమాలను ప్రశ్నించిన మేధావి అన్నారు. నేడు జార్జిని హతమార్చిన భావజాలం కలిగిన బీజేపీ మరోదాఫా అధికారంలోకి వచ్చి రిజర్వేషన్లు ఎత్తివేసి, లౌకికవాదం లేకుండా చేయాలనే కుట్రలకు పూనుకుంటున్నారన్నారు. గత పాలకులు అంటరానితనం, సతీ సహమనం లాంటి సాంఘిక దురాచారులు తొలగించారు. కాని నేడు బీజేపీ ప్రభుత్వం సనాతన ధర్మం, సంప్రదాయాల పేరిట తిరిగి తీసుకురాబోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జార్జిరెడ్డి స్ఫూర్తితో కుల, మత జాతి దూరక్రమణలకు అంతరాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ సదస్సులో జార్జిరెడ్డి మిత్రులు జావేద్ మిర్జా, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, యూనివర్శిటీ కో ఆర్డినేటర్ ఎస్.నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.పృథ్వీ, ఎస్.అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి కుమార్, రాష్ట్ర కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు సుమంత్, రాకేష్, తిరుపతి, కావ్య, దీపిక, అజయ్, అనిల్, అశుర్, అజయ్, సీతారాం, నరేందర్, సంతోష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.





ఆధునిక భారతదేశానికి నిజమైన నిర్మాత డా.అంబేద్కర్

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రజల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన బాబాసాహెబ్ డాక్టర్ భీంరావు అంబేద్కర్ ఆధునిక భారతదేశానికి నిజమైన నిర్మాత అని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆదర్శాలు ఆధునిక భారతదేశాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించాయని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్, ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఈ.టి.నరసింహ, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్.ఛాయాదేవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంఘ, రాజకీయ సంస్కర్తగా రాజ్యాంగం ద్వారా మానవ మనుగడకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలను ముందుకు తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, సిపిఐ నగర నేతలు సలీమ్ ఖాన్, మామిడిచెట్ల వెంకటయ్య, ఎన్.బాలకృష్ణ, చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పొలిటికల్ పవర్ సాధనతోనే అంబేద్కర్‌కు మనమిచ్చే ఘనమైన నివాళులు

- డీబీపీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

పొలిటికల్ పవర్ సాధనతోనే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు మనం ఇచ్చే ఘనమైన నివాళులని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఎంతో పోరాటం చేసి హక్కుగా కల్పించిన ఓటు హక్కును అమ్ముకోవద్దని, ప్రజల కోసం పని చేస్తున్న దళిత జాతుల పార్టీలకు ఓటు వేసి స్వతంత్ర రాజ్యాధికారం సాధించుకోవడం ద్వారా నే తమకు ఆత్మగౌరవం, రక్షణ, సోషల్ జస్టిస్, విముక్తి ఉంటుందని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దువ్వాడ దావీదు, బి.రాజేష్, దాసరి రామచంద్ర రావు, కాపారపు రాజు, సి.హెచ్.రాజు, బీరా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ డాక్టర్ వి.ఎల్.రాజు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.సుబ్బారావు, డీబీఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ తదితరులు కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.

జాతీయ స్థాయి గోల్డ్ మెడల్‌కు ఎంపికైన ఈఎన్‌టీ డాక్టర్ బి. రేష్మ

అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కోఠి ప్రభుత్వ ఈ ఎన్‌టీ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి.రేష్మా జాతీయస్థాయిలోనే షనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ ఇన్ మెడికల్ సైన్స్ (న్యూఢిల్లీ) వారు ప్రధానం చేసే ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఎస్. కామేశ్వరన్ గోల్డ్ మెడల్‌కు ఎంపిక చేసింది. మే 10న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో నిర్వహించే కార్యక్రమంలో డాక్టర్ రేష్మాకు గోల్డ్ మెడల్‌ను ప్రధానం చేయనున్నారు. ఈఎన్‌టీ వైద్యురాలైన డాక్టర్ రేష్మా అత్యంత ప్రతిష్టాత్మకమైన డాక్టర్ కామేశ్వరన్ జాతీయ స్థాయి గోల్డ్ మెడల్ కు ఎంపికైన సందర్భంగా ఈ ఎన్‌టీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి శంకర్ ఆమెను అభినందించారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్, ఎంఎస్ (ఈఎన్‌టీ) పూర్తి చేసిన డాక్టర్ రేష్మా ప్రస్తుతం ఈఎన్‌టీ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా వైద్యసేవలు అందిస్తున్నట్లు ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శంకర్ తెలిపారు. 2021లో కాళోజీ నారాయణరావు యూనివర్సిటీలో నిర్వహించిన పీజీ డిగ్రీ పరీక్షల్లో అన్ని స్పెషాల్టీస్ టా పర్గా నిలిచారని చెప్పారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందించి అభినందించారు.

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-ముషీరాబాద్

రోడ్ల పైన ఫుట్ పాత్ పైన దుర్భర జీవితాన్ని గడుపుతున్న అనాధలు అభాగ్యులు నిరుపేదలకుస్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 250వ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్, పావని, సభ్యులు కీర్తి, కృషి కోమల్, మానస, నేహా, హరీష్ కుమార్, అఖిల్ ,జతిన్, గౌతమ్ కృష్ణ, వంశీ ,తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక



- ఆలయ చైర్మెన్‌గా బొట్టు శ్రీనివాస్

నవతెలంగాణ-ముషీరాబాద్

అభయాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ఏర్పడింది. ఆలయ చైర్మెన్‌గా బీఆర్ఎస్ నాయకులు బొట్టు శ్రీనివాస్ ఎన్నికయ్యారు, వైస్‌చైర్మెన్ విజయ్ యాదవ్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ రవికుమార్, జాయింట్ సెక్రెటరీ పి రాహుల్, సురేష్ వినయ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్, బాబు, అడ్వైజర్స్ గా నరసింహ, సాయి ,గణేష్ ,శ్రీను నాయుడు, లక్ష్మీ నారాయణ, గంగాధర్ గుప్తా, పి శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ మెంబెర్స్ కిరణ్, రాకేష్, రాజేష్, నవీన్, తదితరులు ఎన్నికయ్యారు.

అంబేద్కర్ సేవలు మరువలేనివి







నవతెలంగాణ-అంబర్‌పేట

భారతదేశ రాజ్యాంగాన్ని రచించి, బి.ఆర్.అంబేద్కర్ భారతీయుల హృదయాలను గెల్చుకోవడం జరిగిందని అంబేద్కర్ సేవలు మరువలేనివని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాల యంలో నిర్వహించిన బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ తోలి న్యాయ శాఖ మంత్రిగా పనిచేసి గొప్ప పేరును సంపాదించుకున్నారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలకు గుర్తుగా ఆయనకు భారతరత్న అవార్డు రావడం జరిగిందని గౌతమ్ రావు అన్నారు. ఈ కార్యక్ర మంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్, అజయ్, రాహుల్ చంద్ర, రమేష్ యాదవ్, నాగభూషణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్ డివిజన్ కృష్ణానగర్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి బస్తీ మాజీ అధ్యక్షులు వై. శాంతి కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి రావు, బి.రమేష్, సుదర్శన్, రాజ్ కుమార్, లక్ష్మీనారాయణ, రాము, నవీన్, మల్లేష్, శ్రీనివాస్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి,

అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలుముల ఎల్లయ్య మాదిగ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, కృష్ణ పాల్గొన్నారు

నవతెలంగాణ-ముషీరాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా తెలంగాణ గౌడ కళ్ళు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగోని బాలరాజు గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ ఆయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యేలి కట్టే విజయ్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా గాంధీనగర్ డివిజన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్.

ఫలక్‌నుమాలో..

నవతెలంగాణ-ధూల్ పేట్

ఫలక్‌నుమా నాగులబండలోని అంబేద్కర్ నగర్‌లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిలో ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తున్నా కాలనీ సభ్యులు బోయిని విజయ్ కుమార్ (బీజేపీ సిటీ సెక్రటరీ), జి శివ కుమార్, సి బాబు రావు, జి ఈశ్వర్‌లు తదితరులు.

జంగమ్మెట్‌లో..

పాతబస్తీ జంగమ్మెట్ లో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్నా 6వ తరగతి చదివే విద్యార్థి బాయిని సచిన్..

సీపీఐఎం ఆధ్వర్యంలో..

నవతెలంగాణ మెహిదీపట్నం.

అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నాంపల్లి శివాజీ నగర్ లో సీపీఐఎం నాయకులు మల్లేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుడిమల్కాపూర్‌లోని పూల మార్కెట్‌లో

అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా గుడిమల్కాపూర్‌లోని పూల మార్కెట్‌లో హమాలి యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తన జీవితమంతా దళితుల జీవితాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త డా. బి.ఆర్.అంబేద్కర్ అని తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల రాజ్ కుమార్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబెద్కర్ 134 జయంతి సందర్భంగా ఆదివారం పురాణపుల్, శివ నగర్ మైదానం లో ఉన్న డా. బి.ఆర్.అంబెద్కర్ విగ్రహానికి ఆరుట్ల రాజ్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బి. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అరుంధతి సేవ మండలి ఆధ్వర్యంలో

చూడు బజార్ అరుంధతి సేవ మండలి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మేందర్, కృష్ణ,మాణిక్ రావు తదితరులు

గోషామహల్ నియోజకవర్గంలో

గోషామహల్ నియోజకవర్గంలో పలు బస్తీలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మమతా సంతోష్ గుప్తా దంపతులు

ఆర్టీసీ హైదరాబాద్ డిపో వన్‌లో

ఆర్టీసీ హైదరాబాద్ డిపో వన్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కృష్ణారెడ్డి, డిపో మెకానిక్ సూపర్వైజర్, ఈ డబ్ల్యు బి ఏ ఎంకన్న, ధనుంజయ, డి యం(టి) స్వాతి, నిఖిల్, అంబేద్కర్ కమిటీ సభ్యులు బి వెంకటేష్, కృష్ణయ్య బి రవీందర్, మనోహర్, మాణిక్యం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గులకుంటలో..

నవతెలంగాణ- ధూల్‌పేట్

బొగ్గులకుంటలో నిర్వహించిన అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీపీఐ(ఎం) గోషామహల్ జోన్ నాయకులు పి.నాగేశ్వర్, సీఐటీయూ నాయకులు కే.జంగయ్య సంతోష్, స్థానిక బస్తీ నాయకులు శ్రీనివాస్, నందు, జైస్వాల్ తదితరులు..

బేగం బజార్‌లో..

బేగం బజార్ లేబర్ అడ్డా వద్ద అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు నిర్వహించిన సీఐటీయు గోషామహల్ కన్వీనర్ జంగయ్య, తుపాకీ ఆంజనేయులు, కార్మికులు, నాయకులు..

జియగూడలో..

జియగూడలో మాదిగ సేవా సంఘం కార్యాలయం వద్ద నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఐటీయు హైదరబాద్ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్, ఎంఎస్ఎస్ నాయకులు పి.చెన్నయ్య, నరసింహ, రిక్షా సంఘం నాయకులు కే.చిన్న రాజు, మహేందర్, శేకర్ ఆటో ట్రాలీ నాయకులు బాలరాజు తదితరులు..

ఘనంగా జయంతి వేడుకలు..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జాంబాగ్ డివిలోని ఎంజె మార్కెట్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన హైదరాబాద్ బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాధవిలత, డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ,కె.రామకృష్ణ(కట్టప్ప) గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునందన్ యాదవ్ జీ, గొడుగు శ్రీనివాస్ యాదవ్, బంగారు సుధీర్ అమర్ సింగ్ , యమన్ సింగ్, కృష్ణ అన్న, గోపాల్ , కలేకర్, ఆనంద్ జైన్ అనిల్, రఘు, సాయి కిరణ్, నందు కుమార్, ప్రవీణ్, రేణుక , కాజల్, రచన, రాజశేఖర్ రెడ్డి, రాజ్ కుమార్, బాల్ రాజ్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, జగపతి బాబు, భరత్, రాగేష్, విక్కీ భాయ్, బాలాజీ, సందీప్, రాము బగాడే, నర్సింగరావు, అజ్జు భాయ్, వినోద్, హరినాథ్, రెడ్డి తదితరులు

'అంబేద్కర్ ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లవలసిన ఆవశ్యకత ఉంది'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను నేటి రోజుల్లో మరింత ముందుకు తీసుకెళ్లవలసిన ఆవశ్యకత ఉందని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం హిమాయత్ నగర్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు, అధికారం, కులం, మతం అన్ని రంగాల్లో పెత్తనం చెలాయిస్తున్న నేటి పరిస్థితుల్లో అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను మరింత నిబద్ధతతో అమలు చేయవలసిన అవసరం ఉందన్నారు.నేటి రోజుల్లో రాజకీయాలు పక్కా వ్యాపారంగా మారిపోయాయన్నారు. రాజకీయ పార్టీలు పేద బడుగు, బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా మాత్రమే గుర్తిస్తున్న నేపథ్యంలో రాజనీతి దార్శనికుడు, బడుగుల ఆశాజ్యోతి, బహుజనుల ఆరాధ్య దైవం బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని


















ద్రాక్షతో జర జాగ్రత్త..?



ద్రాక్ష పండ్లను అందరూ ఇష్టంగా తింటారు. నీటి శాతం ఎక్కువగా ఉండే ద్రాక్షని తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. కానీ, ద్రాక్షను మామూలు నీటితో కడిగిన తర్వాత తిన్నా ప్రమాదమేనని న్యూట్రిషియన్లు చెబుతున్నారు. సాధారణ నీటితో వీటిని కడిగితే వాటిపై ఉండే బ్యాక్టీరియా, కెమికల్స్ పోవని వైద్యులు చెబుతున్నారు. వెనిగర్, బేకింగ్ సోడా కలిపిన నీటిలో పావు గంట సేపు ద్రాక్షని నానబెట్టాలి. ఆ తర్వాత మళ్లీ నాలుగైదుసార్లు నీటితో కడగాలి. ఆపై వీటిని టిష్యూ పేపర్స్‌పై కానీ లేదా.. మెత్తటి వస్త్రంపై వేసి బాగా ఆరనివ్వాలి. అవసరాలకు తగ్గట్టుగా ఎయిర్‌టైట్ కంటైనర్‌లో పెట్టి ఫ్రిజ్‌లో అయినా పెట్టుకుంటే కొద్దిరోజులు తాజాగా ఉంటాయి. వీటి రుచిలో కూడా ఎటువంటి తేడా ఉండదు. ఇలా శుభ్రం చేసిన ద్రాక్షను తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

అమ్మలు ఉద్యోగాలకు అర్హులే..



అమ్మైన తర్వాత ఉద్యోగాలు చేయడం మహిళలకు ఓ సవాల్ లాంటిదే. ఒత్తిడితో కూడిన జీవితాన్ని సమతుల్యం చేసుకోలేక తమ కెరీర్‌కు దూరం కావడమో లేదా కొంత కాలం విరామమివ్వడమో చేస్తుంటారు. తిరిగి ఉద్యోగంలో చేరడం అంత సులభం కాదు. అలాంటి అర్హత కలిగిన గృహిణులకు ఉద్యోగాలు, ఆర్థిక స్వేచ్ఛను ఇస్తున్న మహిళా పారిశ్రామికవేత్త శంకరి సుధార్. చెన్నైకి చెందిన ఆమెకు 'స్టార్టప్ ఓవర్‌క్వాలిఫైడ్ హైజ్‌వైవ్స్' స్థాపించాలనే ఆలోచన ఎందుకు, ఎలా వచ్చిందో తెలుసుకుందాం...

సాఫ్ట్‌వేర్ ఇంజనీరైనా శంకరి సుధార్ ఐటి మేజర్‌తో కలిసి పనిచేస్తున్నప్పుడు ఆమె జీవితం మలుపు తిరిగింది. మహమ్మారి సమయంలో ఆమెకు బిడ్డ పుట్టింది. సంస్థ ఆమెకు మద్దతు ఇచ్చినప్పటికీ అప్పుడే తల్లి అయిన ఆమె పని ఒత్తిడి వల్ల చాలా నీరసించేది. ఆ అలసటను భరించలేక పోయింది. దీని వల్ల సిజేరియన్ బాధ నుండి కోలుకోలేకపోయింది. దానికి తోడు ప్రసవానంతర డిప్రెషన్ ఆమెను నిరుత్సాహపరిచింది.



దీంతో ఎనిమిదేండ్లు తన ఉద్యోగాన్ని వదిలేసి సొంతగడ్డపై దృష్టి పెట్టింది. అయితే పరిస్థితి మరింత దిగజారింది. 'నేను పని నుండి నిష్క్రమించాలని, విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు అంతా బాగానే ఉంటుందని అనుకున్నాను. అయితే నేను ఏమీ చేయకుండా నా సామర్థ్యాన్ని వృథా చేస్తున్నాననే భావన నన్ను ప్రతిరోజూ కుంగదీసేది. ఒక విచిత్రమైన శూన్యతను అనుభవించాను' అని మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టభద్రుడైన సుధార్ అంటుంది.

నేను ఒంటరిగా లేనని...

తనకు అనుకూలమైన పని వెతకడం ప్రారంభించింది. అయితే చాలా కంపెనీలు ఆమెను అంగీకరించలేదు. ఫ్రీలాన్సింగ్ వెబ్‌సైట్ల ద్వారా కూడా ప్రయత్నించింది. అయితే అక్కడ విపరీతమైన పోటీ ఉంది. 'నేను ఎప్పుడూ కోపంగా, భావోద్వేగంతో ఉండేదాన్ని. ఒక రోజు పత్రికలో ఒక వార్త చదివాను. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో గృహిణులు భారతదేశంలోనే ఉన్నారు. అప్పుడు నేను ఒంటరిగా లేనని అర్థం చేసుకున్నాను. స్త్రీలకు చాలా తక్కువ అవకాశాలు వస్తున్నాయి' ఆమె చెప్పింది. దీని గురించే తన తోటివారితో చర్చిస్తున్నప్పుడు, చాలా మంది స్త్రీలు ఇదే పరిస్థితిలో ఉన్నారని, వారి అర్హతలు ఎందుకు పనికిరావని బాధపడడం ఆమె గమనించింది.

తిరిగి ప్రవేశించడానికి

'చాలా మంది మహిళలు ఉద్యోగాలకు అర్హులు. కష్టపడి పనిచేయడానికి సిద్ధంగా ఉన్న మహిళలను యాజమాన్యం తీసుకోవాలనుకుంటుంది. అయితే వారు కొంత వెసులుబాటు కలిగి ఉంటే మాత్రమే. కంపెనీలు సమయం, ప్రదేశ సౌలభ్యాన్ని అందించగలిగితే, అవకాశాల కోసం సిద్ధంగా ఉన్న నైపుణ్యం కలిగిన మహిళలతో వాటిని కనెక్ట్ చేయవచ్చు' అని ఆమె ఓవర్ క్వాలిఫైడ్ హౌస్‌వైవ్స్ పుట్టుకను వివరిస్తుంది. ఆగస్ట్ 2022లో ప్రారంభించబడిన ఈ ఓవర్‌క్వాలిఫైడ్ హౌస్‌వైవ్స్ ఇప్పటి వరకు 600 మంది మహిళలకు అవకాశాలను అందించింది. 2,500 మంది మహిళలు వర్క్‌ఫోర్స్‌లో తిరిగి ప్రవేశించడానికి నైపుణ్యాన్ని ఇచ్చింది. 26,000 మంది మహిళలు తమ పేర్లను ఈ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేసుకున్నారు. ఇది వారిని 600 కంపెనీలతో కలుపుతుంది. ఇందులో ఎక్కువగా స్టార్టప్‌లు, SMEలు ఉన్నారు.

వేతనం తక్కువ ఇస్తామంటారు

సుధార్ తన వ్యక్తిగత పరిచయాలతో కొన్ని కంపెనీలను కలిసింది. అన్ని కంపెనీలు మహిళల పట్ల ఒకే విధమైన నిబద్ధతను ప్రదర్శించలేదు. 'ఇది మహిళలకు మాత్రమే వేదిక అయినందున చాలా తక్కువ జీతం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. నన్ను సంప్రదించిన ఒక వ్యక్తి తనకు కంటెంట్ రైటర్ కావాలని, నెలకు రూ. 5,000 చెల్లిస్తానన్నాడు. ఇలాంటి వారి చాలా మంది ఉన్నారు' ఆమె చెప్పింది. అయితే మొదటి నుంచీ ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. సుధార్ తన ప్లాట్‌ఫారమ్‌లో డేటా ప్రాసెసింగ్, రీసెల్లింగ్ లేదా ఇన్సూరెన్స్ కొనుగోలు వంటి ఉద్యోగాలను చూడదు. మహిళల అర్హత కంటే చాలా తక్కువ చెల్లించడానికి ముందుకు వచ్చిన క్లయింట్‌లను ఆమె అంగీకరించదు. కంటెంట్ రైటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్, సోషల్ మీడియా మేనేజ్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్, కస్టమర్ సర్వీస్ రోల్స్, అడ్మిన్ కార్యకలాపాల వంటి వాటితో ప్రారంభమైన ఈ ప్లాట్‌ఫారమ్ ఇప్పుడు వ్యాపార అభివృద్ధి, టెస్టింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ వంటి వాటిల్లో మహిళలకు ఉద్యోగాలు కల్పిస్తుంది.



నైపుణ్యం ముఖ్యం

స్త్రీలు 'పోషకులు, సంరక్షకులు, దాతలు' అనే నానుడి వల్ల ఆమె పిల్లలను చూసుకోవడం తన ప్రాథమిక కర్తవ్యంగా భావిస్తుంది. అధిక అర్హతలు ఉన్న తర్వాత కూడా మహిళలు తమకు తగ్గ పనిని పొందలేకపోతున్నారు. కంపెనీలు ప్రసూతి ప్రయోజనాలను అందజేసినా, పిల్లలు పుట్టిన తర్వాత మహిళల్లో పనికి సంబంధించిన నిబద్ధత తక్కువగా ఉంటుందని కొందరు నమ్ముతారు. కొన్ని కంపెనీలు పిల్లలున్న స్త్రీల ప్రొఫైల్‌లను తిరస్కరిస్తాయి. అలాంటి వారికి ఓవర్ క్వాలిఫైడ్ హైజ్‌వైఫ్స్ సహకరిస్తుంది. వివిధ రంగాలకు చెందిన నిపుణులతో రెగ్యులర్ సెషన్‌లను నిర్వహిస్తారు. మహిళలు విరామం తర్వాత కొత్త జ్ఞానం, నైపుణ్యాలను పొందడంలో సహాయపడతారు.

ఉద్యోగాలు, ఆర్థిక స్వేచ్ఛ

ఓవర్‌క్వాలిఫైడ్ హైజ్‌వైవ్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు మహిళలకు ఉద్యోగాలను కనుగొనడమే కాకుండా వారి ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందడంలో సహాయపడతాయి. కాలేజీ తర్వాత ఐటీ మేజర్‌లో చేరిన భాగ్యశ్రీ పెండ్లి చేసుకోవాలని కుటుంబ ఒత్తిడి కారణంగా నిష్క్రమించాల్సి వచ్చింది. ఏడేండ్ల తర్వాత ఆమె ఉద్యోగం పొందేందుకు కష్టపడుతోంది. 'ఓవర్ క్వాలిఫైడ్ గృహిణుల గురించి తెలుసుకుని పేరు నమోదు చేసుకున్నాను. నేను దేని కోసం వెతుకుతున్నానో నాకు కచ్చితంగా తెలియదు. కానీ నా అర్హతలు, అంచనాలకు సరిపోయే ఉద్యోగాన్ని కనుగొనడంలో నాకు సహాయం చేస్తున్నారు. వారు ఒక క్లయింట్‌తో ఇంటర్వ్యూని ఏర్పాటు చేశారు. నా కెరీర్‌ను మొదటి నుండి ప్రారంభించే అవకాశం నాకు లభించింది' ఆమె చెప్పింది.

ఆమె ఆసక్తిపై ఆధారపడి

'మేము ఫ్రీలాన్సింగ్‌తో పాటు ఫుల్‌టైం ఉద్యోగాలు కల్పిస్తాం. అయితే ఇది ఉద్యోగం చేసే స్త్రీ ఆసక్తిపై ఆధారపడి ఉంటుంది. ఆమె తన సమయాన్ని 8-9 గంటలు ఇవ్వగలిగితే ఆమె దరఖాస్తు వేరే విధంగా ప్రాసెస్ చేయబడుతుంది. మా వద్ద ప్రక్రియ కూడా సులభం. ఆసక్తి ఉన్న మహిళలు తమ రెజ్యూమ్‌తో పాటు మా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చు, వారి అనుభవాలు, ఇతర వివరాలు, కెరీర్ బ్రేక్‌కు గల కారణాలను జాబితా చేయవచ్చు. డేటా ఆధారంగా, అవసరమైనప్పుడు మేము వారిని పిలుస్తాము' అని ఆమె వివరిస్తుంది. ప్లాట్‌ఫారమ్‌లో ఉద్యోగాల కోసం పీహెచ్‌డీలు చేసిన మహిళలు కూడా ఉన్నారని ఆమె అంటుంది. ఇది ఆమె హృదయం ద్రవించేలా చేసింది.

మహిళలను ఆహ్వానిస్తున్నాం

చెన్నైకి చెందిన మార్టెక్ కంపెనీ 7 ఈగిల్స్ వ్యవస్థాపకులు అస్కర్ గోమెజ్ ప్లాట్‌ఫారమ్‌లోని ముగ్గురు మహిళలను నియమించుకున్నారు. 'మహిళలు ఎల్లప్పుడూ కష్టపడి, నేర్చుకోవాలనే ఆసక్తిని కలిగి ఉంటారు. అలాంటి వారికి ఒక నెలపాటు వివిధ విధులపై శిక్షణ ఇచ్చారు. వర్క్‌ఫోర్స్‌లో మళ్లీ చేరేందుకు మక్కువ చూపుతున్న మహిళల కోసం మేము వెతుకుతున్నాం. ఇప్పటికే సోషల్ మీడియాలో వారి నైపుణ్యాలు, ఉద్దేశాలు, సామర్థ్యాల గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్లాట్‌ఫారమ్ నుండి ఎక్కువ మంది మహిళలను నియమించుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము' అని ఆయన చెప్పారు. సుధార్ ప్లాట్‌ఫారమ్‌లోకి మరింత మంది మహిళలను ఆహ్వానించాలనుకుంటుంది. నైపుణ్యం, రీస్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లపై దృష్టి సారించింది. అలాగే మహిళలు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించేలా మార్గనిర్దేశం చేయాలనుకుంటున్నారు. 'ఇది మరింత మంది మహిళలకు ఆర్థిక స్వేచ్ఛను అందించేందుకు సహాయపడుతుంది' అంటూ ఆమె ముగించారు. ■

తగ్గిన అప్పులు.. పెరిగిన రీపేమెంట్లు..



(మొదటిపేజీ తరువాయి)

అప్పులు (రూ.17,618 కోట్లు) గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలు చెల్లించేందుకు కూడా సరిపోకపోవటం గమనార్హం. కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన అప్పులకు వడ్డీలు కలిపి తిరిగి చెల్లించేందుకు గత 125 రోజుల్లో కాంగ్రెస్ సర్కార్ సగటున రోజుకు రూ.207 కోట్లు ఖర్చు పెట్టింది. దీన్నిబట్టే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ రకంగా గత ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా చేసిన అప్పులకు సంబంధించిన వడ్డీలు, కిస్తీలను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చిందని ఆర్థికశాఖ అధికారులు తెలిపారు. తద్వారా పదేండ్లలో రాష్ట్ర ఖజానాపై మోయలేనంతగా పెరిగిన రుణభారాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. వీటికి తోడుగా ప్రభుత్వం ప్రజోపయోగమైన నిర్మాణాలకు, పనులకు మరో రూ.5,816 కోట్లను మూలధన వ్యయంగా ఖర్చు చేసింది. గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చేసినట్టుగా ఇప్పుడు అప్పుల జోలికి వెళ్లకుండా నియంత్రణ పాటిస్తున్నామని ఓ అధికారి వ్యాఖ్యానించారు. బడ్జెట్ పరిమితులకు లోబడి మార్కెట్ రుణాలు తీసుకోవటం ద్వారా ప్రణాళిక, ప్రణాళికేతర ఖర్చులకు సరిపడేలా సర్దుబాటు విధానాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. మరోవైపు 2023 డిసెంబరు నుంచి ఇప్పటిదాకా నాలుగు నెలల వ్యవధిలో రేవంత్ సర్కార్ రూ.15,968 కోట్ల మేర అప్పులను తీసుకుంటే, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి (డిసెంబరు నుంచి ఏప్రిల్ నాటికి) బీఆర్‌ఎస్ సర్కార్ 19,569 కోట్లను, 2021-22లో రూ.26,995 కోట్ల మేర అప్పులను తీసుకోవటం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ (2024-25)లో రుణాలకు సంబంధించి రూ.59,625 కోట్లను అంచనా వేసుకోగా, ఇప్పటి వరకూ రూ.2,500 కోట్ల వరకూ రుణాలను తీసుకున్నామని ఆర్థిక శాఖ వర్గాలు వివరించాయి.

పెరిగిన రాష్ట్ర స్థూల ఉత్పత్తి...

గతంతో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ) పెరిగినందున ప్రభుత్వం రుణాలు తీసుకునే పరిధి పెరిగింది. జీఎస్డీపీ ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసుకుంటూ పరిమితంగానే అప్పులు చేస్తోంది. సాధారణంగా ప్రభుత్వాలు తాము చేసే రీపేమెంట్ల కంటే ఎక్కువ రుణాలు తీసుకుంటూ ఉంటాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం... తీసుకున్న రుణం కంటే ఎక్కువ కిస్తీలు చెల్లించిందని గణాంకాలు చెబుతున్నాయి. తెచ్చిన అప్పుల కంటే తిరిగి చేసిన చెల్లింపులు ఎక్కువగా ఉండటం ఆర్థిక క్రమశిక్షణకు అద్దం పడుతోందని నిపుణులు పేర్కొంటున్నారు.

కేరళలో అత్యధికం.. గుజరాత్‌లో అత్యల్పం

(మొదటిపేజీ తరువాయి)

బాహాటంగా కాలరాస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం గుజరాత్‌లో 68.39 లక్షల మంది భూమి లేని వ్యవసాయ కార్మికులున్నారు. ఈ దశాబ్దన్నర కాలంలో వీరి సంఖ్య మరింత పెరిగింది. వీరు కాక అయిదు లక్షల మంది వలసకార్మికులు, 15 లక్షల మంది నిర్మాణ కార్మికులు, వ్యవసాయేతర పనులు చేసే కూలీలు ఉన్నారు. వీరిలో చాలా మందికి కనీస వేతనం కూడా లభించడం లేదు. గుజరాత్ మోడల్‌ను దేశమంతటికీ విస్తరిస్తామని చెబుతున్న బీజేపీ నేతలు కార్మికులు, వ్యవసాయకూలీలు ఎదుర్కొంటున్న ఈ దయనీయ స్థితి గురించి ఎందుకు మాట్లాడరని ఏఐకేఎస్ నాయకుడు ప్రశ్నించారు.

జాడలేని రైతు 'మద్దతు'

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

రైతులకు బీజేపీ గతంలో వాగ్దానం చేసిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ను మ్యానిఫెస్టో నుంచి తొలగించింది. అలాగే నిరుద్యోగ యువత ఆకాంక్షలను సైతం మ్యానిఫెస్టోలో పొందుపరచలేదు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 'సంకల్ప్ పత్ర్' పేరుతో 14 అంశాలతో కూడిన మ్యానిఫెస్టోను ఆదివారం నాడిక్కడ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నిర్మలా సీతారామన్, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో కలిసి ప్రధాని మోడీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ బీజేపీ ఆలోచన ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమేనని అన్నారు. బీజేపీ పాలనలో అభివృద్ధి, సంస్కృతి రెండింటికీ ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. మానవ కల్యాణం, ప్రపంచ హితం కోసం ఎప్పుడూ ముందుంటామన్నారు. దేశాభివృద్ధికి అవినీతి ఆటంకంగా మారిందన్నారు. నాలుగు స్తంభాలతో 'సంకల్ప్ పత్ర'కు పునాదులు వేశామని తెలిపారు. యువశక్తి, నారీశక్తి, గరీబ్, కిసాన్‌ను దృష్టిలో ఉంచుకుని దీనిని తయారు చేశామని వెల్లడించారు. దేశ యువత ఆకాంక్షలను తమ సంకల్ప్ పత్ర్ ప్రతిబింబిస్తున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.



సంకల్ప్ పత్రలోని 14 అంశాలు..

1. విశ్వబంధు
2. సురక్షిత భారత్
3. సమృద్ధ భారత్
4. గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్
5. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు
6. ఈజ్ ఆఫ్ లివింగ్
7. సాంస్కృతిక వికాసం
8. గుడ్ గవర్నెన్స్
9. స్వస్థ భారత్
10. అత్యుత్తమ శిక్షణ
11. క్రీడా వికాసం
12. సంతులిత అభివృద్ధి
13. సాంకేతిక వికాసం
14. సుస్థిర భారత్

మ్యానిఫెస్టోలో ప్రధాన అంశాలు

వన్ నేషన్ వన్ ఎలక్షన్, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తామని పేర్కొంది. పెట్రోల్ ధరలు తగ్గిస్తామని, పెట్రోలు వినియోగాన్ని అవకాశం ఉన్నంత మేరకు తగ్గిస్తామంది. 2036లో ఒలింపిక్స్ దేశంలో నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామంది. ఉచిత రేషన్‌ను వచ్చే ఐదేండ్లు కూడా అందిస్తామంది. 70 ఏండ్లు పైబడిన వృద్ధులను ఆయుష్మాన్ భారత్‌లో చేరుస్తామని తెలిపింది. రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని, పేదలకు మూడు కోట్ల ఇండ్లు కట్టించి ఇస్తామని, వికలాంగుల ప్రత్యేక అవసరాలకనుగుణంగా ఇండ్ల నిర్మాణం చేపడతామని, సీనియర్ సిటిజన్లతో పాటు ట్రాన్స్‌జెండర్లకూ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపజేస్తామని, భవిష్యత్తులో పైపులైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తామంది. సూర్య ఘర్ పథకం ద్వారా లబ్దిదారులు తమ ఇంట్లో తయారైన కరెంటును అమ్ముకోవచ్చని, ముద్ర పథకం కింద ఇచ్చే రుణాన్ని రూ.20 లక్షలు చేస్తామని, చిరు వ్యాపారులకు వడ్డీల బాధ తొలగిస్తామని పేర్కొన్నారు.

వచ్చే ఐదేండ్లలో 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేస్తాం. పెద్ద సంఖ్యలో డెయిరీ సహకార సంఘాల సంఖ్య పెంపు, కూరగాయల సాగు, వాటి నిల్వ కోసం కొత్త క్లస్టర్లు, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగం, భారత్‌ను గ్లోబల్ న్యూట్రిషన్ హబ్‌గా మారుస్తామని ప్రకటించారు. "శ్రీ అన్న రకం పండించడం ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుంది. సముద్ర నాచు, ముత్యాల సాగు దిశగా మత్స్యకారులను ప్రోత్సహిస్తాం. భారత్‌ను ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ వల్ల గ్రామాల ఆదాయం పెరుగుతుంది. నానో యూరియా వినియోగం మరింత పెంచుతాం" అని అన్నారు.

"భారత్‌ను ప్రపంచ పర్యాటక కేంద్రంగా మారుస్తాం. ఏజెన్సీల్లో పర్యాటకం ప్రోత్సహించి గిరిజనులకు మేలు చేస్తాం. 'సోషల్, డిజిటల్, ఫిజికల్ రంగాల్లో మౌలిక వసతులు పెంచుతాం. దేశంలో అనేక చోట్ల శాటిలైట్ పట్టణాలు నిర్మిస్తున్నాం. విమానయాన రంగాన్ని ప్రోత్సహించి లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాం. త్వరలో వందే భారత్ స్లీపర్, వందే భారత్ మెట్రో రైళ్లు అందుబాటులోకి వస్తాయి. దేశం నలుమూలల బుల్లెట్ రైళ్లు తెస్తాం. దక్షిణ, ఉత్తర, తూర్పు వైపు కూడా బుల్లెట్ రైలు మార్గాలు వేస్తాం. భారత్‌ను గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్, సెమీ కండక్టర్ హబ్‌గా మారుస్తాం" అని పేర్కొన్నారు.

లౌకిక శక్తుల గెలుపే దేశానికి రక్ష

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు చేయించి అక్రమంగా కేసులు బనాయించి జైళ్లోకి నెట్టేస్తుందన్నారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలుగా ఉండాల్సిన లౌకికతత్వం, ఫెడరలిజంపై విపరీతంగా దాడులు చేస్తుందన్నారు. ఈసారి మళ్లీ అధికారం ఇస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. విద్య, వైద్యం, రైల్వేలు, నౌకాశ్రయాలు, విమానయానాలు, బ్యాంకింగ్ రంగం ఒక్కటేమిటి అన్ని రంగాలు.. ప్రయివేటుపరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్షాల పోరాటాల వల్ల రూపొందిన జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా మోడీ ప్రభుత్వం బడ్జెట్‌లో కోతలు విధిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి బీజేపీకి బుద్ధి చెప్పాలని, ప్రజలందరూ వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ.. కుల, మతాల పేరిట రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనువాదాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నటువంటి బీజేపీని ఓడించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, అనంతగిరి రవి, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకష్ణ, కందికొండ రాజు, ఎండీ ఫరిదా, రుద్రారపు లక్ష్మి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యాంటీ ట్యాంక్ మిస్సైల్ సిస్టమ్ ప్రయోగం సక్సెస్

డీఆర్‌డీఓ దేశీయంగా అభివృద్ధి చేసిన మిస్సైల్

న్యూఢిల్లీ : దేశీయంగా అభివృద్ధి చేసిన 'మ్యాన్ పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్' (ఎంపీఏటీజీఎం)ను భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. దీంతో సైన్యంలోకి యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థను చేర్చడానికి మార్గం సుగమమైంది. ఈ క్షిపణిని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజే షన్ (డీఆర్‌డీఓ) డిజైన్ చేసి, అభివృద్ధి చేసినట్టుర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో ఎంపీఏటీజీఎం లాంచర్, టార్గెట్ అక్విజిషన్ ఎక్విప్మెంట్, ఫైర్ కంట్రోల్ యూనిట్ ఉన్నాయని, ఈ క్షిపణి వ్యవస్థను తేలికగా తీసుకువెళ్లే అవకాశం ఉందని వెల్లడించింది. ఎంపీఏటీజీఎం ఆయుధ వ్యవస్థను క్షేత్రస్థాయిలో మదింపు చేసినట్టు రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ ఆయుధ వ్యవస్థను శనివారం పోఖ్రాన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించినట్టు పేర్కొంది. మిస్సైల్ సిస్టమ్ అద్భుతమైన పనితీరును కనబరిచిందని, ఈ యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థను పగలు, రాత్రి సమయాల్లోనూ వినియోగించవచ్చని తెలిపింది. యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థను విజయవంతంగా పరీక్షించినందుకు డీఆర్‌డీఓ, భారత సైన్యాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ప్రశంసించారు. ఆధునిక సాంకేతిక ఆధారిత రక్షణ వ్యవస్థల అభివృద్ధిలో స్వావలంబన సాధించే దిశగా ఇది ఓ కీలకమైన ముందడుగు అని ఆయన పేర్కొన్నారు.

కులగణన అంశం కీలకమే

(మొదటిపేజీ తరువాయి)

ఇంకా చాలా కృషి జరగాలన్నారు.

భారత్‌లో విపక్షాలు బలహీనపడడానికి కారణాలు, ఎన్డీయే సర్కార్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమర్త్య సేన్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ ఆర్థిక విధానాలపై అమర్త్య సేన్ విమర్శలు గుప్పించారు. భారత్ అభివద్ధికి నిరక్షరాస్యత, లింగ అసమానత్వం అడ్డంకులుగా మారాయని తెలిపారు. భారత పాలకవర్గం పూర్తిగా ధనవంతుల పక్షానే నిలుస్తోందని ఆరోపించారు. రాజ్యాంగంలో మార్పులపై ప్రస్తావించగా.. దాని వల్ల సామాన్య ప్రజలకు ఒరిగేదేమీ ఉండదన్నారు. ఐకమత్యం లేకపోవడం వల్లే భారత్‌లో విపక్షాలు బలహీనపడ్డాయని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి అనేక సంస్థాగత సమస్యలు ఉన్నాయని.. వాటిని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉంటే బీజేపీని ఓడించడానికి కావాల్సిన బలం లభించి ఉండేదన్నారు. వ్యవస్థాగత సమస్యలతో సతమతమవుతున్న కాంగ్రెస్.. తన ఘనమైన గతం నుంచి స్ఫూర్తి పొందాలని హితవు పలికారు.

గొంతులో గరగర

(మొదటిపేజీ తరువాయి)

నేరుర్కర్ చెప్పారు. 'సంవత్సరం పొడవునా రాజకీయ నాయకులు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇది దురదృష్టకరం. లక్షణాలు కన్పించిన మూడు నుండి ఆరు నెలల తర్వాతే చాలా మంది నాయకులు నా వద్దకు వచ్చి సంప్రదిస్తుంటారు' అని ఆయన తెలిపారు. రాజకీయ నేతలే కాదు... గాయకులు, ఉపాధ్యాయులు, ఆర్‌జేలు, నటీనటులు, బిల్డర్లు, గృహిణులు, కాల్ సెంటర్ ఉద్యోగులు ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించా రు. రాజకీయ నాయకులు బిగ్గరగా, నిరంతరం మాట్లాడడమే కాదు...వారి ప్రసంగాలు తరచూ భావోద్వేగాలతో కూడి ఉంటాయి. ఒక్కోసారి వారు మైక్రోఫోన్ లేకుండానే చిన్న చిన్న సమూహాలను, పార్టీ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించాల్సి వస్తుంది. దీనివల్ల వారి గొంతు మరింత ఒత్తిడికి లోనవుతోంది.

ఎలా ఉన్నావమ్మా..

(మొదటిపేజీ తరువాయి)

న్యాయవాది మోహిత్ రావులతో కలిసి కేటీఆర్ కవితను సాయంత్రం ఆరు గంటలకు కలిశారు. దాదాపు 40 నిమిషాలకు పైగా కవితో మాట్లాడారు. తమ విచారణలో సీబీఐ అడుగుతోన్న ప్రశ్నలపై ఆరా తీశారు. అలాగే ఎంటి పరిస్థితుల్లో మనోధైర్యం వీడొద్దని, తాము తోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు. సోమవారం ట్రయల్ కోర్టు ముందు హాజరుపరిచే సందర్భంలో కోర్టు దృష్టికి తెచ్చే అంశాలపై చర్చించారు. అనంతరం భర్త అనిల్ తో కవిత కాసేపు మాట్లాడారు.

సుదీర్ఘంగా విచారణ..

కవితను ఆదివారం సీబీఐ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ఉదయం, మధ్యాహ్నం రెండు దఫాలుగా ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. లిక్కర్ స్కాంలో సంబంధమే లేకపోతే... అరబిందో కంపెనీ డైరెక్టర్ శరత్ చంద్రా రెడ్డితో జరిగిన లావా దేవీల సంగతి ఏంటనీ ప్రశ్నించారు. మహబూబ్ నగర్ లోని రూ.14 కోట్ల వ్యవసాయ భూమిని శరత్ చంద్రారెడ్డి కొనుగోలు చేసేలా ఎందుకు ఒత్తిడి చేశారని ఆరా తీశారు. అది కూడా నిజం కాకపోతే.. శరత్ చంద్రా రెడ్డికి చెందిన అరబిందో గ్రూప్స్ ఆఫ్ కంపెనీ మహిర వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ నుంచి ఈ కొనుగోలు జరిగింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఈ అంశాలను పక్కన పెడితే... తెలంగా ణ జాగృతి కి సీఎస్‌ఆర్ రూంలో శరత్ చంద్రా రెడ్డి ఇచ్చిన రూ. 80 లక్షలపై పలు ప్రశ్నలు సంధించారు. 2021 మార్చిలోనే అరబిందో రియాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా జరిగిన బ్యాంక్ ట్రాంజక్షన్స్ ను కవిత ముందు పెట్టారు. మరోవైపు రౌస్ ఎవెన్యూ కోర్టు ఇచ్చిన కస్టడీ సమయం ఆదివారంతో ముగియడంతో... కవితను సోమవారం ఉదయం 10 గంటలకు సీబీఐ అధికారులు కోర్టులో హాజరుపరుచనున్నారు.

బీజేపీ ఓటమి ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడే తమ కష్టాలు తీరుతాయం టూ, అంబేద్కర్ కలలు నిజమవుతాయంటూ.. దేశ ప్రజలు ఎంతో ఆశగా చూస్తున్నారని తెలిపారు. ఈసారి బీజేపీ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని హామీలన్ని చెల్లని బ్యాంకు చెక్కులా ఉన్నాయని ఎద్దేవా చేశారు.

ప్రజా సమస్యలు పట్టని ప్రధాని

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నవారు నిజం చెప్పడానికి భయపడుతున్నారని అన్నారు. "దేశ అతిపెద్ద సమస్య ద్రవ్యోల్బణం. మోడీజీ దాన్ని కూడా అర్థం చేసుకోలేకపోతున్నారని నేను నమ్ముతున్నాను" అని ప్రియాంక గాంధీ రాజస్థాన్‌లోని జలోర్‌లో జరిగిన బహిరంగ సభలో వ్యాఖ్యానించారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గెహ్లాట్ కాంగ్రెస్ అభ్యర్థిగా జలోర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ సంద ర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆమె మాట్లాడుతూ "భారతదేశం లో జీ 20 సమ్మిట్ వంటి సంఘటనలు జరిగినప్పుడు మేము కూడా గర్వపడుతున్నాము. అయితే మరొక వాస్తవం ఏమిటంటే పేద ప్రజలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం కారణంగా యువకులు బాధపడుతు న్నారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికార బీజేపీ అవినీతికి వ్యతిరేకంగా పోరాడడం లేదని విమర్శించారు. "ఆ పార్టీ వాదనలు బూటకమైనవి. కేవలం ప్రతిపక్షాలను మాత్రం బద్నాం చేయాలనుకుంటోం ది" అని ప్రియాంక దుయ్యబట్టారు. ఏప్రిల్ 19 నుంచి ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జాలోర్‌కు ఏప్రిల్ 26న ఎన్నికలు జరగనున్నాయి.

ఐపీఎల్‌లో నేడు
బెంగళూర్ X హైదరాబాద్
వేదిక : బెంగళూర్ , రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..



సాల్ట్ చితక్కొట్టాడు


- కోల్‌కత చేతిలో లక్నో చిత్తు
- ఫిల్ సాల్ట్ అజేయ అర్థ సెంచరీ
- రాణించిన మిచెల్ స్టార్క్, నరైన్
- లక్నో 161/7, కోల్‌కత 162/2

ఈడెన్‌గార్డెన్స్‌లో నైట్‌రైడర్స్ ఈల వేసింది. లక్నో సూపర్‌జెయింట్స్‌ను చిత్తు చేసి ఐపీఎల్ 17వ సీజన్లో నాల్గో విజయం నమోదు చేసింది. ఫిల్ సాల్ట్ (89 నాటౌట్) అజేయ అర్థ సెంచరీతో 162 పరుగుల ఊరించే లక్ష్యాన్ని కోల్‌కత ఊదేసింది. 15.4 ఓవర్లలోనే లాంఛనం ముగించింది. మిచెల్ స్టార్క్ (3/28), సునీల్ నరైన్ (1/17) మ్యాజిక్‌తో తొలుత లక్నో సూపర్‌జెయింట్స్ 161 పరుగులకే పరిమితమైంది. బ్యాట్‌తో, బంతితో లక్నో సూపర్‌జెయింట్స్‌పై ఎదురులేని ప్రదర్శన చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ 8 వికెట్ల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. ఫిల్ సాల్ట్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

నవతెలంగాణ-కోల్‌కత

ఫిల్ సాల్ట్ (89 నాటౌట్, 47 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ అర్థ సెంచరీతో చెలరేగాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (38 నాటౌట్, 38 బంతుల్లో 6 ఫోర్లు) సమయోచిత ఇన్నింగ్స్‌తో రాణించగా.. 162 పరుగుల లక్ష్యాన్ని కోల్‌కత నైట్‌రైడర్స్ మరో 26 బంతులు మిగిలి ఉండగానే ముగించింది. ఐపీఎల్ 17వ సీజన్‌లో ఐదు మ్యాచుల్లో కోల్‌కత నైట్‌రైడర్స్‌కు ఇది నాల్గో విజయం కావటం విశేషం. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 161 పరుగులే చేసింది. పేసర్ మిచెల్ స్టార్క్ (3/28), స్పిన్నర్ సునీల్ నరైన్ (1/17) సూపర్‌జెయింట్స్ బ్యాటర్లను కట్టడి చేశారు. నికోలస్ పూరన్ (45, 32 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) సూపర్‌జెయింట్స్‌కు గౌరవప్రద స్కోరు అందించాడు. లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఆరు మ్యాచుల్లో ఇది మూడో పరాజయం కావటం గమనార్హం.

చెలరేగిన సాల్ట్ : ఈ సీజన్‌లో భీకర ఫామ్‌లో ఉన్న జట్లలో కోల్‌కత నైట్‌రైడర్స్ ఒకటి. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో నైట్‌రైడర్స్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నారు. 200 పైచిలుకు లక్ష్యాలు సైతం కోల్‌కత ముందు నిలువటం లేదు!. ఆదివారం ఈడెన్‌గార్డెన్స్‌లో కోల్‌కత ముందు లక్నో 162 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉంచింది. నైట్‌రైడర్స్ సహజంగానే 15.4 ఓవర్లలోనే లాంఛనం ముగించింది. పించ్ హిట్టింగ్



టాప్ ఆర్డర్ బ్యాటర్లు సునీల్ నరైన్ (6), రఘువంశీ (7) నిరాశపరిచారు. ఫిల్ సాల్ట్‌తో కలిసి నరైన్ తొలి వికెట్‌కు 22 పరుగులు జోడించగా.. రఘువంశీ రెండో వికెట్‌కు 20 పరుగులు జత చేశాడు. లక్నో పేసర్ మోషిన్ ఖాన్ వరుస ఓవర్లలో రెండు వికెట్లతో మెరిసినా.. ఫిల్ సాల్ట్ ముందు లక్నో వ్యూహం ఫలించలేదు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (38 నాటౌట్)తో జతకలిసిన సాల్ట్ మూడో వికెట్‌కు అజేయంగా 76 బంతుల్లోనే 120 పరుగులు జోడించాడు. ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్లతో 26 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన సాల్ట్ ఆ తర్వాత వేగం మరింత పెంచాడు. ఓ ఎండ్‌లో శ్రేయస్ అయ్యర్ ఇబ్బంది పడ్డాడు. భారీ షాట్లు ఆడలేకపోయాడు. కానీ సాధించాల్సిన రన్‌రేట్ తక్కువగా ఉండటంతో పెద్దగా రిస్క్ సైతం తీసుకోలేదు. జోరుమీదున్న సాల్ట్‌కు సహకారం అందిస్తూ స్ట్రయిక్ రొటేషన్ చేశాడు. పవర్‌ప్లేలో విశ్వరూపం చూపించిన సాల్ట్.. ఆ తర్వాత సైతం క్రమం తప్పకుండా బౌండరీలు బాదాడు. 160 పైచిలుకు లక్ష్యాలను కాపాడుకోవటంలో లక్నో సూపర్‌జెయింట్స్‌కు ప్రత్యేక రికార్డు ఉంది. గత రెండు మ్యాచుల్లో ఆ జట్టు ఆ రికార్డును కాపాడుకోలేదు. గతి తప్పిన బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించారు. ఎక్స్‌ట్రాల రూపంలోనే లక్నో ఏకంగా 22 పరుగులు కోల్పోయింది. మోషిన్ ఖాన్ (2/29) మినహా సూపర్‌జెయింట్స్ బౌలర్లలో ఎవరూ రాణించలేదు.

ఆదుకున్న పూరన్ : టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఓపెనర్లు ఆశించిన ఆరంభం ఇవ్వలేదు. క్వింటన్ డికాక్ (10), దీపక్ హుడా (8) పవర్‌ప్లేలోనే నిష్క్రమించారు. కెప్టెన్ కెఎల్ రాహుల్ (39, 27 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆయుశ్ బదాని (29, 27 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) లక్నో ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారు. కానీ పేసర్ మిచెల్ స్టార్క్, స్పిన్నర్ సునీల్ నరైన్ మ్యాజిక్ ముందు తేలిపోయారు. పరుగుల వేటలో వెనుకంజ వేసిన సూపర్‌జెయింట్స్ ఏ దశలోనూ ప్రమాదకరంగా కనిపించలేదు. మార్కస్ స్టోయినిస్ (10) సైతం నిరాశపరచగా.. డెత్ ఓవర్లలో నికోలస్ పూరన్ (45) ఆదుకున్నాడు. నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లతో మెరిసిన పూరన్ లక్నో సూపర్‌జెయింట్స్‌కు గౌరవప్రద స్కోరు అందించాడు. క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టిన నైట్‌రైడర్స్.. లక్నో సూపర్‌జెయింట్స్‌ను 161 పరుగులకే పరిమితం చేసింది.

స్కోరు వివరాలు :

లక్నో సూపర్‌జెయింట్స్ ఇన్నింగ్స్ : డికాక్ (సి) నరైన్ (బి) అరోర 10, రాహుల్ (సి) రమన్‌దీప్ (బి) రసెల్ 39, దీపక్ హుడా (సి) రమన్‌దీప్ (బి) స్టార్క్ 8, ఆయుశ్ బదాని (సి) రఘువంశీ (బి) నరైన్ 29, స్టోయినిస్ (సి) సాల్ట్ (బి) స్టార్క్ 10, నికోలస్ పూరన్ (సి) సాల్ట్ (బి) స్టార్క్ 45, కృనాల్ పాండ్య నాటౌట్ 7, అర్షద్ ఖాన్ (బి) స్టార్క్ 5, ఎక్స్‌ట్రాలు : 8, **మొత్తం :(20 ఓవర్లలో 7 వికెట్లకు) 161.**

వికెట్ల పతనం : 1-19, 2-39, 3-78, 4-95, 5-111, 6-155, 7-161.

బౌలింగ్ : మిచెల్ స్టార్క్ 4-0-28-3, వైభవ్ అరోర 3-0-34-1, హర్షిత్ రానా 4-0-35-0, సునీల్ నరైన్ 4-0-17-1, వరుణ్ చక్రవర్తి 4-0-30-1, ఆండ్రీ రసెల్ 1-0-16-1.

కోల్‌కత నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్ : ఫిల్ సాల్ట్ నాటౌట్ 89, సునీల్ నరైన్ (సి) స్టోయినిస్ (బి) మోషిన్ ఖాన్ 6, రఘువంశీ (సి) రాహుల్ (బి) మోషిన్ ఖాన్ 7, శ్రేయస్ అయ్యర్ నాటౌట్ 38, ఎక్స్‌ట్రాలు : 22, **మొత్తం :(15.4 ఓవర్లలో 2 వికెట్లకు) 162.**

వికెట్ల పతనం : 1-22, 2-42.

బౌలింగ్ : షమర్ జోసెఫ్ 4-0-47-0, మోషిన్ ఖాన్ 4-0-29-2, కృనాల్ పాండ్య 1-0-14-0, యశ్ ఠాకూర్ 2-0-25-0, అర్షద్ ఖాన్ 2-0-24-0, రవి బిష్ణోయ్ 2.4-0-17-0.

ముంబయికి చెన్నై స్ట్రోక్

- సూపర్‌కింగ్స్ సూపర్ విక్టరీ
- ఛేదనలో రోహిత్ శతకం వృథా
- చెన్నై 206/4, ముంబయి 186/6



నవతెలంగాణ-ముంబయి

వాంఖడెలో ముంబయి ఇండియన్స్ వరుస విజయాల జోరుకు చెన్నై సూపర్‌కింగ్స్ చెక్ పెట్టింది. 207 పరుగుల ఛేదనలో ముంబయి ఇండియన్స్‌ను 186 పరుగులకే కట్టడి చేసిన సూపర్‌కింగ్స్ 20 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. రోహిత్ శర్మ (105 నాటౌట్, 63 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లు) ఛేదనలో అజేయ సెంచరీతో చెలరేగినా.. ముంబయిని ఓటమి నుంచి తప్పించలేకపోయాడు. ఇషాన్ కిషన్ (23), తిలక్ వర్మ (31) రాణించినా.. సూర్యకుమార్ యాదవ్ (0), హార్దిక్ పాండ్య (2), టిమ్ డెవిడ్ (13) విఫలమయ్యారు. 20 ఓవర్లలో 6 వికెట్లకు ముంబయి 186 పరుగులే చేసింది. చెన్నై పేసర్ మతీశ పతిరణ (4/28) నాలుగు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 206 పరుగుల భారీ స్కోరు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ (69, 40 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), శివం దూబె (66 నాటౌట్, 38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో చెలరేగగా.. ఎం.ఎస్ ధోని (20 నాటౌట్, 4 బంతుల్లో 3 సిక్స్‌లు) ధనాధన్‌తో కదంతొక్కాడు. అజింక్య రహానె (5) ఓపెనర్‌గా నిరాశపరచగా.. రచిన్ రవీంద్ర (21, 16 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఎక్కువసేపు క్రీజులో నిలువలేదు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, శివం దూబె మూడో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నమోదు చేశారు. 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 33 బంతుల్లో రుతురాజ్ అర్థ సెంచరీ సాధించగా.. శివం దూబె ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 28 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు. డార్లీ మిచెల్ (17) ఫర్వాలేదనిపించాడు. ఆఖరు ఓవర్లో క్రీజులోకి వచ్చిన ఎం.ఎస్ ధోని (20 నాటౌట్) హార్దిక్ పాండ్యపై హ్యాట్రిక్ సిక్సర్లు కొట్టి వాంఖడేను ఉర్రూతలూగించాడు. ధోని మెరుపు హిట్టింగ్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ 206 పరుగులు చేసింది.

ఐపీఎల్ 2024 పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	వి	ఓ	పా
1 రాజస్థాన్	06	05	01	10
2 కోల్‌కత	05	04	01	08
3 చెన్నై	06	04	02	08
4 హైదరాబాద్	05	03	02	06
5 లక్నో	06	03	03	06
6 గుజరాత్	06	03	03	06
7 పంజాబ్	06	02	04	04
8 ముంబయి	06	02	04	04
9 ఢిల్లీ	06	02	04	04
10 బెంగళూర్	06	01	05	02

మ్యా : మ్యాచులు, వి : విజయాలు, ఓ : ఓటములు, పా : పాయింట్లు

సమరానికి సై

నేడు హైదరాబాద్‌తో బెంగళూర్ ఢీ



బెంగళూర్ : చిన్నస్వామి స్టేడియం ఊరించే సమరానికి సిద్ధమైంది. భీకర ఫామ్‌లో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ తో పేలవ ప్రదర్శనతో డీలా పడిన ఆతిథ్య రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ నేడు తలపడనుంది.చిన్న బౌండరీల చిన్నస్వామి స్టేడియంలో నేడు సన్‌రైజర్స్ బ్యాటర్లు వర్సెస్ రాయల్ చాలెంజర్స్‌బౌలర్లుగా పోరు జరుగనుంది. వరుస విజయాల జోరుకొనసాగించాలని ఆరెంజ్ ఆర్మీ ఎదురు చూస్తుండగా.. వరుస ఓటముల నుంచి ఉపశమనం పొందేందుకు ఆర్సీబీ ప్రయత్నించనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ మ్యాచ్ నేడు రాత్రి 7.30 గంటలకు ఆరంభం.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆత్మవిశ్వాసంతో కనిపిస్తుంది. విదేశీ, స్వదేశీ ఆటగాళ్లు సమిష్టిగా రాణిస్తున్నారు. బ్యాటింగ్,బౌలింగ్ విభాగాల్లో ఎవరిపైనా ఒత్తిడికనిపించటం లేదు. కెప్టెన్ పాట్ కమిన్స్ ఆరెంజ్ ఆర్మీని సరికొత్తగా నడిపిస్తున్నాడు. బ్యాట్‌తో, బంతితో సన్‌రైజర్స్ ప్రమాద కరంగా కనిపిస్తుంది. అభిషేక్ శర్మ, ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, మార్‌క్రామ్ లకు ఇప్పుడు ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి జతకలిశాడు. పాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్,నటరాజన్‌లు గొప్పగా రాణిస్తున్నారు. నేడు చిన్న స్వామిలో హైదరాబాద్‌ను ఎదుర్కోవటం బెంగళూర్‌కు శక్తికి మించిన పనే అవుతుంది!. మరోవైపు ఆర్సీబీ శిబిరంలో కల్లోలం కొనసాగుతుంది. విరాట్ కోహ్లి మినహా ఎవరూ రాణించటం లేదు. ప్రధానంగా విదేశీ క్రికెటర్ల వైఫల్యం బెంగళూర్‌ను మరింత కుంగదీస్తోంది. ఆరు మ్యాచుల్లో ఐదు ఓటములు చవిచూసిన ఆర్సీబీ నేడు ఆరో పరాజయం నుంచి తప్పించుకోవటం కష్టమే.

టీ20 విజేత సీఎఫ్‌సీ



హైదరాబాద్: నెక్ట్స్ జెన్ ఉమెన్స్ టీ20 ట్రోఫీని సెంటర్ ఫర్ క్రికెట్ (సీఎఫ్‌సీ) ఎక్స్‌లెన్స్ అకాడమీ కైవసం చేసుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్లో కోచింగ్ బియాండ్‌పై సీఎఫ్‌సీ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత కోచింగ్ బియాండ్ (సీబీ) 20 ఓవర్లలో 121కు ఆలౌటైంది. ఛేదనలో సీఎఫ్‌సీ టీమ్ 15.5 ఓవర్లలో 122/1 పరుగులు చేసింది. ఓపెనర్ రమ్య (72), ఆల్‌రౌండర్ జి.త్రిషా రెడ్డి (3/18, (44) రాణించారు. 310 పరుగులు, 11 వికెట్లు తీసిన త్రిష టోర్నీ అత్యంత విలువైన ప్లేయర్‌గా నిలిచింది. సీఎఫ్‌సీ జట్టును కోచ్‌లు జగదీశ్ రెడ్డి, షానవాజ్ అభినందించారు.



మంచి కంటెంట్‌తో సోలో బాయ్

బిగ్ బాస్ 7 కంటెస్టెంట్ గౌతమ్ కృష్ణ హీరోగా వస్తున్న చిత్రం 'సోలో బాయ్'. సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ పై సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ నిర్మాతగా పి. నవీన్ కుమార్ దర్శకత్వంలో వస్తున్న సినిమా ఇది. గౌతమ్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా మూవీ టీం పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అనిత చౌదరి మాట్లాడుతూ, 'ఈ సినిమాలో గౌతమ్‌కి తల్లి పాత్రలో చేస్తున్నాను. సెవెన్ హిల్స్ సతీష్ ఈ సినిమాని ఎంతో ప్యాషన్‌తో నిర్మించారు. డిఓపి త్రిలోక్ పనితీరు చాలా బాగుంది. ప్రతి సినిమాకి ఒక ఫీల్ ఉంటుంది అదేవిధంగా ఈ సినిమాలో కూడా ఒక మంచి ఫీల్ ఉంది' అని అన్నారు.

'నాకు ఈ అవకాశాన్నిచ్చిన సెవెన్ హిల్స్ సతీష్‌కి రుణపడి ఉంటాను. చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదు మంచి సినిమానే ఉంటుంది. ఇది కూడా ఒక మంచి సినిమా. ఈ సినిమాలో నటించిన పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, భద్రం, సూర్య చాలా బాగా నటించారు. మా హీరో గౌతమ్ కృష్ణ చాలా బాగా నటించాడు. సాంగ్స్, ఫైట్స్, ఎమోషనల్ సీన్స్ అన్నింటిలోనూ తనదైన శైలితో నటించాడు. ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని డైరెక్టర్ పి.నవీన్ కుమార్ చెప్పారు.

ప్రొడ్యూసర్ సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, 'ఈ సినిమా మంచి సినిమా. ఈ సినిమా కోసం మాకు సపోర్ట్ చేసి, కష్టపడి పనిచేసిన ప్రతి ఆర్టిస్ట్‌కి, టెక్నీషియన్‌కి కృతజ్ఞతలు. గౌతమ్ కృష్ణ ఈ సినిమాతో నాకు సొంత తమ్ముడిలాగా సపోర్ట్ ఇచ్చాడు. గౌతమ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు. డైరెక్టర్ నవీన్ చెప్పిన కథ చాలా బాగా అనిపించింది. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, 'సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ బడ్జెట్ విషయంలో కూడా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా మంచి కంటెంట్‌ని తీసుకొస్తున్నారు. నా ఫస్ట్ సినిమా నుంచి బిగ్ బాస్ జర్నీ అలాగే ఇప్పటివరకు నన్ను సపోర్ట్ చేస్తున్న అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అతి త్వరలో టీజర్, ట్రైలర్, సాంగ్స్‌తో మీ ముందుకు వస్తాం. ప్రేక్షకులు అందరూ ఈ సినిమాని ఆదరించి, మంచి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

నవచిత్రం

ప్రతినిధి 2 రిలీజ్‌కి రెడీ



నారా రోహిత్

హీరో నారా రోహిత్ నటించిన 'ప్రతినిధి 2' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వానరా ఎంటర్‌టైన్‌మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్‌లపై కుమార్ రజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. నారా రోహిత్ తన ఇంటెన్స్ నటనతో ఆశ్చర్యపరిచారు. మూర్తి రచన, దర్శకత్వంకు మంచి ప్రశంసలు వచ్చాయి.

తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ రైట్స్‌ను డిస్ట్రిబ్యూషన్, ప్రొడక్షన్ సంస్థ అమోఘా ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకుంది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఈ చిత్రం ఈనెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. 10 సంవత్సరాల క్రితం 2014లో ఇదే తేదీన 'ప్రతినిధి' విడుదలై సంచలన విజయం సాధించింది.

'ప్రతినిధి 2' ... ప్రతినిధి సిరీస్ నుండి వస్తున్న రెండవ ఫ్రాంచైజీ. ఈ సినిమాలో నారా రోహిత్ నిజాయితీ గల న్యూస్ రిపోర్టర్ పాత్రలో కనిపించనున్నారు. సిరీ లెల్లా కథానాయికగా నటిస్తుండగా, దినేష్ తేజ్, సప్తగిరి, జిషు సేన్‌గుప్తా, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: మహతి స్వర సాగర్, ఎడిటర్: రవితేజ గిరిజాల, డీవోపీ: నాని చమిడిశెట్టి, ఆర్ట్: కిరణ్ కుమార్ మన్నె, స్టంట్స్: శివరాజు, పృథ్వి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కార్తీక్ పుప్పాల.

సరికొత్త గ్రామీణ నేపథ్య కథ

యువ చంద్ర కృష్ణ హీరోగా సాహిత్ మోత్కూరి దర్శకత్వం వహించిన చిత్రం 'పొట్టేల్'. గ్రామీణ నేపథ్యంలో కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న చిత్రమిది. ఈ సినిమా ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌కి మంచి స్పందన లభించగా, పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి. తాజాగా మేకర్స్ టీజర్ అప్డేట్‌తో వచ్చారు. ఈ చిత్రానికి సంబంధించి పవర్‌ఫుల్ టీజర్ ఈనెల 18న విడుదల చేస్తున్నారు.

నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞా సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ చిత్రంలో అనన్య నాగళ్ల కథానాయిక.

అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాతలు - నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగె, సంగీతం- శేఖర్ చంద్ర, సినిమాటోగ్రాఫర్ - మోనిష్ భూపతి రాజు, ఎడిటర్ - కార్తీక శ్రీనివాస్, లిరిక్స్ - కాసర్ల శ్యామ్, ఆర్ట్ డైరెక్టర్ - నార్ని శ్రీనివాస్, ఫైట్స్ - పృథ్వీ, రబిన్ సుబ్బు.



అనన్య నాగళ్ల, యువ చంద్ర కృష్ణ



- 2000 నుంచి కోల్పోయిన మొత్తం 2.33 మిలియన్ హెక్టార్లు
- గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ డేటా
- పర్యావరణవేత్తల ఆందోళన

అసోం గరిష్టంగా 324,000 హెక్టార్ల నష్టాన్ని నమోదు చేసింది. తర్వాతి స్థానాల్లో ఉన్న మిజోరం (312,000 హెక్టార్లు), అరుణాచల్ ప్రదేశ్ (262,000 హెక్టార్లు), నాగాలాండ్ (259,000 హెక్టార్లు), మణిపూర్ (240,000 హెక్టార్లు)లు లక్షలాది హెక్టార్ల అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయాయి.

తగ్గిన అటవీ భూమి

న్యూఢిల్లీ : భారత్‌లో అడవుల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతున్నది. లాభార్జనే ధ్యేయంగా కార్పొరేట్లు, బడా పారిశ్రామికవేత్తలు అటవీ భూముల విషయంలో వారి ఇష్టారాజ్యంగా వ్యవహరించటం, నియంత్రించాల్సిన ప్రభుత్వాలే వారికి అనుకూలంగా చట్టాలు తీసుకొస్తుండటంతో ఆందోళనకర పరస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పారిశ్రామికవేత్తలు అటవీ భూములను చెరబట్టంతో అక్కడి ఆదివాసీలు తమ జీవనోపాధితో పాటు హక్కులను కూడా కోల్పోతున్నారు. ఇది క్రమంగా దేశంలో అటవీ భూమి తగ్గుదలకు కారణమవుతున్నది. భారత్‌లో అటవీ విస్తీర్ణం తగ్గిందని గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ మానిటరింగ్ ప్రాజెక్ట్ తన నివేదికలో వెల్లడించింది.

ఈ నివేదిక సమాచారం ప్రకారం.. 2000 నుంచి 2.33 మిలియన్ హెక్టార్ల అటవీ విస్తీర్ణాన్ని భారత్ కోల్పోయింది. ఈ తగ్గుదల ఆరు శాతానికి సమానం. 2002 నుంచి 2023 వరకు భారత్ 4,14,000 హెక్టార్ల తేమతో కూడిన ప్రాథమిక అడవులను (4.1 శాతం) కోల్పోయింది. 2001 నుంచి 2022 మధ్య భారత్‌లోని అడవులు సంవత్సరానికి 51 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేశాయనీ, ఏడాదికి 141 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించటం గమనార్హం.

భారతదేశంలో చెట్లను కవర్ చేసే (అటవీ విస్తీర్ణ) నష్టం ఫలితంగా సగటున సంవత్సరానికి 51.0 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ సమానమైన వాతావరణంలోకి విడుదలైంది. మొత్తంగా, ఈ కాలంలో 1.12 గిగా టన్నులకు సమానమైన కార్బన్ డయాక్సైడ్ ఉత్పన్నమైంది. భారత్‌లో 2013 నుంచి 2023 వరకు 95 శాతం చెట్ల కవర్ నష్టం సహజ అడవుల్లోనే సంభవించింది. 2017లో గరిష్టంగా 189,000 హెక్టార్ల అటవీ విస్తీర్ణ నష్టం జరిగింది. 2016లో 175,000 హెక్టార్లు, 2023లో 144,000 హెక్టార్ల చెట్లను కోల్పోయింది. ఇది గత ఆరేండ్లలో అత్యధికం. 2001 నుంచి 2023 మధ్య మొత్తం చెట్ల కవర్ నష్టంలో 60 శాతం.. ఐదు రాష్ట్రాల నుంచే ఉన్నాయి.

అయితే, భారత్‌లో అటవీ విస్తీర్ణం తగ్గిన



పరిస్థితులపై పర్యావరణవేత్తలు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలకు ముందు చూపు లోపించటం, పర్యవేక్షణ లేకపోవటం కారణంగానే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని వారు అంటున్నారు. అటవీ సంరక్షణ విషయంలో

ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా...

ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రకారం.. భారత్‌లో అటవీ నిర్మూలన రేటు 2015 నుంచి 2020 మధ్య సంవత్సరానికి 668,000 హెక్టార్లుగా ఉన్నది. ఇది ప్రపంచవ్యాప్తంగా రెండో అత్యధిక నిర్మూలన రేటు కావటం గమనార్హం. 2002 నుంచి 2022 వరకు అగ్నిప్రమాదాల కారణంగా భారత్ 35,900 హెక్టార్ల చెట్లను కోల్పోయిందనీ, 2008లో అగ్నిప్రమాదాల (3,000 హెక్టార్లు) కారణంగా అత్యధికంగా నష్టం నమోదైందని డేటా వివరించింది. 2001 నుంచి 2022 వరకు, ఒడిశాలో అగ్నిప్రమాదాల కారణంగా అత్యధికంగా చెట్లు క్షీణించాయి. సగటున సంవత్సరానికి 238 హెక్టార్ల నష్టం వాటిల్లింది. అరుణాచల్ ప్రదేశ్ 198 హెక్టార్లు, నాగాలాండ్ 195 హెక్టార్లు, అసోం 116 హెక్టార్లు, మేఘాలయ 97 హెక్టార్లు నష్టపోయాయి.

ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలనీ, చట్టాలను తప్పకుండా అమలు చేయాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.